ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ fb.com/vaartha
PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-1-2023 శనివారం సంపుటి : 28 సంచిక : 345, పేజీలు : 10+4 వెల : 6.50



త్వరలో టెన్నిస్‌కు సానియా మీర్జా గుడ్‌బై
-'ఆట'లో

# 31 నుంచి బడ్జెట్ పార్లమెంటు
## మొత్తం 66 రోజులు సమావేశాలు

**న్యూఢిల్లీ, జనవరి 13:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ బడ్జెట్ ముందస్తు సమావేశాలను ముమ్మరంచేసారు. నీతి ఆయోగ్ ఆర్థిక వేత్తలతో దేశ ఆర్థికవ్యవస్థ, ఎదురుకాబోతున్న సవాళ్లు వంటివాటిపై చర్చలుజరిపారు. అంతేకాకుండా ఆర్థికవేత్తలనుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు కూడాకోరారు. ఆర్థికవ్యవస్థ ఏడుశాతానికి దిగజారడం, ఆపై అభివృద్ధికి ఉన్న సాధ్యాసాధ్యాలు, వెసులు బాట్లు వంటివాటిపైకూడా నీతి ఆయోగ్‌ప్రతినిధులతో చర్చలు జరిపారు. మొట్టమొదటి ముందస్తు అంచనాలనుచూస్తే కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన భారత వాస్తవ జిడిపి ఏడు శాతం పెరుగుతుందని అంచనా. గత ఏడాది 8.7 ≫2





ప్రపంచంలోనే అతిపెద్ద నదీపర్యాటక నౌక 'ఎంవి గంగా విలాస్'ను శుక్రవారం వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ -2లో

# దారులన్నీ పండుగ కార్లు

## కిక్కిరిసిన వాహనాలతో జాతీయ రహదారులు
## టోల్‌గేట్ల వద్ద వాహనదారులకు తప్పని వెతలు
## బస్‌స్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిట



**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** ప్రభుత్వ వ్యవస్థలు ప్రజల బాగోగుల కోసమేనని అందరికి తెలిసిందే. ఈ వ్యవస్థలు ప్రజలకు అక్కరకు రానపుడు అవి వున్నా...ఒకటే, ఊడినా ఒకటే... అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. సరిగ్గా ఈ కోవలోకి వచ్చేదే...టోల్ గేట్లు. హైదరాబాద్ నుంచి బెంగళూరు, విజయవాడ జాతీయ రహదారులపై పలుచోట్ల వున్న టోల్‌గేట్లు పండగలు, ఇతర ముఖ్యమైన సందర్భాలలో వాహనదారులకు నరకం చూపుతుండడంతో పాటు వారి సహనాన్ని పరీక్షిస్తున్నా ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దు నిద్రను వీడడం లేదు. ప్రతీ ఏడాది పండగలు, ముఖ్యమైన ≫2



ఒడిశా మాజీ సిఎం గిరిధర్ గమాంగ్ శుక్రవారం ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్‌ను కలుసుకున్న దృశ్యం

## డల్లాస్ వెంచర్ కేపిటల్‌తో
# టి హాబ్ ఒప్పందం
## హైదరాబాద్‌లో ఆరువేల స్టార్టప్‌లున్నాయి: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి13:** ప్రారంభించిన ఏడాదిలోనే అద్భుత పని తీరుతో టీ-హాబ్ దేశానికి ఆదర్శంగా మారిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. కొత్త అంకుర సంస్థలకు టి-హాబ్ చిరునామాగా మారిందని వివరించారు. హైదరాబాద్‌లో సుమారు 6వేల స్టార్టప్‌లు ఉన్నాయని చెప్పారు. శుక్రవారం డల్లాస్ వెంచర్ క్యాపిటల్‌తో టి-హాబ్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇండియా ఫండ్ పేరుతో టి-హాబ్‌కి డల్లాస్ వెంచర్ క్యాపిటల్ డబ్బులు ఇవ్వనుంది. టి-హాబ్‌లో జరిగిన ఈకార్యక్రమానికి మంత్రి ≫2

# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా ఫలితాలు విడుదల
## మెయిన్ పరీక్ష కోసం 25,050 మంది ఎంపిక, జూన్‌లో పరీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జనవరి13:** గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షల ఫలితాలు వెల్లడి అయ్యాయి. శుక్రవారం రాత్రి పొద్దుపోయాక తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిఎస్‌పిఎస్సీ) ఈ ఫలితాలను వెల్లడించింది. 503 గ్రూప్-1 సర్వీస్ పోస్టులకుగానూ అక్టోబర్ 16న రాష్ట్ర వ్యాప్తంగా ప్రిలిమనరీ పరీక్షలను టిఎస్‌పిఎస్సీ నిర్వహించింది. గ్రూప్-1 ప్రిలిమనరీపరీక్షలో ఉత్తర్ణీత పొంది 25,050 మంది అభ్యర్థులు మెయిన్ పరీక్షలు రాసేందుకు అర్హత పొందారు. మెయిన్ పరీక్ష కోసం 1:50 చొప్పున అభ్యర్థులను ఎంపిక చేశారు. కాగా, గ్రూప్-1 మెయిన్ ఎగ్జామ్ ఈ ఏడాది జూన్‌లో నిర్వహించనున్నారు. మెయిన్ పరీక్ష విధానాన్ని ఈనెల 18న వెల్లడించనున్నారు. గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష కోసం లక్షల సంఖ్యలో అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. అందులో గ్రూప్-1 పోస్టులు 503 మాత్రమే ఉన్నాయి. మెయిన్ పరీక్ష విధానాన్ని సిద్ధం చేయాల్సి ఉంటుంది.

**మలక్‌పేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం కోసం వచ్చిన ఇద్దరు మహిళలు మృతి** 6లో
వైద్యుల నిర్లక్ష్యమంటూ కుటుంబ సభ్యుల ఆందోళన





శుక్రవారం ప్రగతిభవన్‌లో జరిగిన గోదా కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న సిఎం కెసిఆర్

# ప్రగతి భవన్‌లో ఘనంగా గోదా కల్యాణం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి13:** పవిత్ర హృదయంతో శ్రీరంగనాథుని నిత్య పూలమాలతో సేవించి, ఆ శ్రీవారికే తన జీవితాన్ని అర్పించిన మహా భక్తురాలు గోదాదేవి కళ్యాణ మహోత్సవం శుక్రవారం ప్రగతి భవన్‌లో ఘనంగా జరిగింది. వేద పండితుల వేద మంత్రో చ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా సాగిన కళ్యాణ మహోత్సవం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, శోభమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఆనందో త్సాహాల నడుమ కన్నుల పండుగ కొనసాగింది. హిందూ సంప్రదాయం ప్రకారం ప్రతి ఏడాది ధనుర్మాసంలో ముప్పై రోజుల పాటు సాగే శ్రీఆండాళ్ అమ్మవారి తిరుప్పావై పాశురాల పఠనం అనంతరం, గోదాదేవి కళ్యాణంతో ధనుర్మాస వ్రతం ముగుస్తుంది. ఈ కార్యక్రమంలో సిఎం సోదరి మణులు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# టి హబ్ ఒప్పందం

≫ హాజరయ్యారు. ఈ సందర్భంగా దల్లాస్ వెంచర్ సంస్థకు కెటిఆర్ అభినందనలు తెలిపారు. అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ.... దల్లాస్ వెంచర్ సంస్థ భారత్‌లో అనేక స్టార్టప్స్ నెల కొల్పిందని చెప్పారు. భారత్‌లో 25వేల ఉద్యోగాలు ఇవ్వాలన్న ఆలోచన గొప్పదని కెటిఆర్ కొనియా డారు. భారత్‌లో పెట్టుబడులు రాబట్టడం కష్టం కాదని, భారత్ ఆర్థికంగా వృద్ధి చెందుతుందన్నారు. భారత్‌కు పెట్టుబడులు రాబట్టడం కష్టం కాద న్నారు. మంచి ఆలోచన ఉన్న స్టార్టప్స్‌కు నిధులు ఇబ్బంది కాదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎవరైనా ఎక్కడైనా పెట్టుబడి పెట్టవచ్చని పేర్కొన్నారు. ఆయుతే ఆలోచనసంస్థని ఎలా నిర్వహి స్తారు... డబ్బు వృథా కాకుండా వ్యాపారాన్ని ఎలా వృద్ధి చేస్తారు అనేది ముఖ్యమని వివరించారు. అనేక రంగాల్లో చాలా స్టార్టప్ ఇంక్యూబెటర్లు ఉన్నాయని తెలిపారు. అనేక రంగాల్లో స్టార్టప్‌లు వస్తున్నాయని, భారత్‌లో మొదటి ప్రవేట రాకెట్ టీ-హబ్ నుంచే వచ్చిందని కెటిఆర్ గుర్తు చేశారు. ధృవ స్పేస్ సైతం హైదరాబాద్ నుంచి వచ్చి మొదటి ప్రయోగంలోనే నానో రాకెట్స్‌ని విజయవంతంగా నింగిలోకి పంపించిందన్నారు.

## చనాకా–కొరాటా ఆనకట్టకు పర్యావరణ అనుమతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి13:** పెన్‌గంగ నదిపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చనాకా–కొరాటా ఆనకట్టకు పర్యావరణ అనుమతులులభించాయి. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ ఈ మేరకు శుక్రవారం అనుమతులు మంజూరుచేసింది. 2016లో జరిగిన ఒప్పందం ప్రకారం తెలంగాణ, మహారాష్ట్ర సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. తెలం గాణలో 5463 హెక్టార్లకు, మహారాష్ట్రలోని 1214 హెక్టార్లకు ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందనుంది. ఇందుకోసం పెన్‌గంగ నదిపై లోయర్‌పెన్‌గంగ దిగువన 23 గేట్లతో 0.8 టిఎంసీల సామర్థ్యంతో ఆనకట్ట నిర్మించనున్నారు. చనాకా–కొరాటా ఆనకట్ట ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 13వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఆనకట్ట నుంచి లోయర్ పెన్‌గంగ కాల్వలకు... మరో 47వేల ఎకరాలకు సాగునీరు అందిస్తారు. మొత్తంగా ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, తాంసీ, బేలా మండలాల్లోని 50వేల ఎకరాలకు పైగా సాగునీరు అందనుంది. తెలంగాణ రాష్ట్రం వైపు ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన పనులకు.... కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ అనుమతులు మంజూరు చేసింది. ఈమేరకు రాష్ట్ర నీటి పారుదల శాఖకు అధికారికంగా సమాచారం అందించింది.

# 'గంగా విలాస్'ను ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 13:** ప్రపంచంలోనే అతిపెద్ద నదీ పర్యాటక నౌక 'ఎంవి గంగా విలాస్'ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. వారణాసిలో మొదలైన ఈ గంగా విలాస్ ప్రయాణాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ, భారత్‌లో క్రూయిజ్ పర్యాటకానికి ఇది నాంది పలుకుతుందన్నారు. అంతేకాకుండా ఇది కొత్తగా ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. దేశంలో మరికొన్ని ప్రాంతాల్లో జలమార్గ నదీ పర్యాటక నౌకలు రానున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా విదేశీ పర్యాటకులకు ఆహ్వానం పలికిన మోడీ, తద్వారా భారత్ గొప్పతనాన్ని స్వయంగా ఆస్వాదించవచ్చని పిలుపునిచ్చారు. భారత్‌లో తయారైన ఈ తొలి నౌకలో స్విట్జర్లాండ్‌కు చెందిన 32 మంది పర్యాటకులు మొదటి ప్రయాణాన్ని చేయనున్నారు. వారణాసి నుంచి మొదలై అసోంలోని డిబ్రూగఢ్ వరకు వీరి ప్రయాణం సాగుతుంది. మధ్యలో బంగ్లాదేశ్ జలాల్లోనూ ఈ నౌక పయనిస్తుంది. రెండు దేశాల్లో 27 నదుల గుండా సాగే గంగా విలాస్ ప్రయాణ మార్గంలో 50 ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలను వీక్షించే అవకాశం ఉంటుంది. 18 సూట్లు ఉండే ఈ నౌకలో 36 మంది పర్యాటకులు ప్రయాణించవచ్చు. మూడు సన్‌డెక్‌లు, జిమ్ సెంటర్‌తో పాటు స్పా వంటి లగ్జరీ సదుపాయాలు ఉన్నాయి. 51 రోజుల పాటు 3200 కిలోమీటర్ల దూరంలో సాగే ఈ ప్రయాణంలో ఒక్కొక్కరికి ప్రతి రోజు రూ.25వేల నుంచి రూ.50వేల వరకు ఖర్చవుతుంది. మొత్తంగా 51 రోజుల ప్రయాణానికి ఒక్కొక్కరికి సుమారు రూ.20 లక్షల ఖర్చు అవుతున్నట్లు క్రూయిజ్ నిర్వాహకులు వెల్లడించారు.

## ఫాం హౌస్ కుట్ర కేసు నిందితుడు నందకుమార్ విడుదల

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసు పాటు నలుగురిని మోసం చేసిన కేసులో నిందితుడుగా వున్న నంద కుమార్ ఎట్టకేలకు బెయిలుపై విడుదల య్యాడు. హైదరాబాద్‌కు చెందిన దక్కన్ కిచెన్ అనే హోటల్ యజమాని అయిన నందకుమార్‌ను గత అక్టోబర్ నెల 26వ తేదీన ఫాం హౌస్ కుట్ర కేసులో మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే. ఈ కేసులో ఇతనితో పాటు ఢిల్లీకి చెందిన రామచంద్రభారతి అలియాస్ సతీష్ శర్మ, ఏపికి చెందిన సింహా యాజులు కూడా అరెస్టవడం విదితమే. ఈ కేసులో డిసెంబర్ నెలలో ముగ్గురికి బెయిలు రాగా చంచల్‌గూడ జైలు నుంచి వీరు విడుదలయ్యారు. అయితే ఇందులో రామచంద్ర భారతిపై నకిలీ పాస్‌పోర్టు, నకిలీ ఆధార్ కార్డు కేసులు వుండడంతో బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించ గా, ఇదే సమయంలో నలుగురిని మోసం చేసిన కేసులో నందకుమార్‌ను కూడా అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇందులో రామచంద్ర భారతి జైలేలోనే విడుదలయ్యారు. కాగా నందకుమార్‌కు గురువారం నాంపల్లి కోర్టులో బెయిలు లభించగా దీనికి సంబంధించిన వ్యవహారాలు పూర్తి చేయడం ఆలస్యమవడంతో శుక్రవారం ఉదయం ఏడు గంటల సమయంలో అతను చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. కాగా జైలునుంచి విడుదలైనతరువాత నందకుమార్ తన సంబంధీకులతో వెళ్లిపోయారు.

## పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి కెటిఆర్ స్విట్జర్లాండ్ టూర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి13:** రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్విట్జర్లాండ్ వెళ్లనున్నారు. ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమ్మిట్–2023లో కెటిఆర్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కెటిఆర్‌కు ఘనంగా స్వాగతం పలికేందుకు ప్రవాస భారతీయులు సిద్ధంగా ఉన్నట్లు బిఆర్ఎస్ స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గందె శ్రీధర్ తెలిపారు. ఈనెల 15వ తేదీన జురిక్ నగరంలో జరిగే మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలోనూ కెటిఆర్ పాల్గొంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రవాస భారతీయ ప్రతినిధులు కిషోర్ తాటికొండ,అనిల్ ఎర్ర,క్రష్ణారెడ్డి అల్లం తెలిపారు. 2018 సంవత్సరంలో మొదటిసారి ఐటీ మంత్రి హోదాలో కెటిఆర్ దావోస్ పర్యటనకు వచ్చినట్లు వారు తెలిపారు. ప్రపంచంలోనే టాప్ కంపెనీల సీఈవోలు పాల్గొనే ఈ సమ్మిట్‌లో తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచే విధంగా కెటిఆర్ పర్యటన దోహదపడింది. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రతి ఏటా పెట్టుబడుల ఆకర్షణ జరుగుతుందన్నారు. ఈ ఏడాది దావోస్ ఎకనామిక్ ఫోరమ్ సమ్మిట్‌లో కూడా తెలంగాణ జైత్రయాత్ర కొనసాగాలని పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి తరలి రావాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## తమిళనాడు బిజెపి చీఫ్‌కు జడ్ కేటగిరీ రక్షణ

**చెన్నై, జనవరి 13:** తమిళనాడు బిజెపి చీఫ్ అన్నా మలైకు జడ్‌కేటగిరీ బందోస్తును ఏర్పాటుచేసారు. మొత్తం 33 మంది సిఆర్‌పిఎఫ్ కమాండోలు ఆయనకు రక్షణవలయంగా పనిచేస్తారు. నిఘా అధికారుల నివేదికలను అనుసరించి మావోయి స్టులు, కొందరు మతఛాందసవాదులనుంచి ఆయనకు ప్రాణహాని ఉందని నివేదికల ఆధారంగా ఆయనకు సెక్యూరిటీని పెంచారు. ప్రస్తుతం 33 మంది సిఆర్‌పిఎఫ్ కమాండోలను ఆయనకు రక్షణగా నియమించారు. కేంద్ర హోంశాఖ ఈమేరకు ఆదేశాలు జారీచేసింది. అన్నామలై ప్రస్తుతం తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. సాధారణంగా జడ్‌కేటగిరీ సెక్యూరిటీని హోంమంత్రిత్వ శాఖ మాత్రమే ఏర్పాటుచేస్తుంది.



శుక్రవారం న్యూఢిల్లీలో శరద్ యాదవ్ భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న అమిత్‌షా

# సిఎం కెసిఆర్‌తో ఒడిశా మాజీ సిఎం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి13:** భారత్ రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ పార్లమెంటేరియన్, జాతీయ నేత గిరిధర్ గమాంగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ప్రగతి భవన్‌లో సిఎంతో కాసేపు భేటీ అయ్యారు. రాష్ట్ర, జాతీయ రాజకీయాల గురించి ఇరువురూ చర్చించు కున్నారు. ఈ భేటీలో గిరిధర్ కుమారుడు శిశిర్ గమాంగ్, ఇతర నేతలు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీని ప్రకటించిన తర్వాత దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ముఖ్యనేతలు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలుస్తున్నారు. దేశంలో నెలకొన్న సమ స్యలు, ఇతర అంశాలపై చర్చిస్తున్నారు. ఇప్పటికే సిఎం కెసిఆర్.... బిఆర్ఎస్ పార్టీ ఏపీ అధ్యక్షుడిని ప్రకటించిన విషయం తెలిసిందే. మరో వైపు ఈనెల 18న ఖమ్మంజిల్లాలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభ నిర్వహించనున్నారు. ఈసభకు దేశ నలుమూ లల నుంచి పలువురు రాజకీయ నేతలు, రైతు సంఘాల నాయకులు హాజరుకాబోతున్నారు.

## పతంగులు ఎగురవేసేటప్పుడు
# విద్యుత్ లైన్లతో జాగ్రత్త
## సిఎండి రఘుమారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి13:** సంక్రాంతి సందర్భంగా పతంగులు ఎగురవేసటప్పుడు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని టిఎస్ఎస్‌డీసీఎల్ సిఎండి రఘుమారెడ్డి సూచిం చారు. ముఖ్యంగా విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చాలా అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చ రించారు. విద్యుత్ లైన్లకు,ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండి ఎగురవేయాలని లేని పక్షంలో పతంగులకు వినియోగించే మాంజాదారం వాటిపై విద్యుత్ అంతరాయాలు సంభవించడమే కాకుండా ప్రమాదాలుకూడా జరిగే అవకాశం ఉందని తెలి పారు. కాటన్,నైలాన్,లినెట్‌తో చేసిన మాంజాలను వినియోగించాలని, మెటాలిక్ మాంజాలు వినియో గిస్తే విద్యుత్ వాహకాలుగా మారి ప్రమాదాలు సంభవిస్తాయని ఆయన హెచ్చరించారు. పతం గులు కాని మాంజాలు కాని విద్యుత్ లైన్లపై పడితే వాటిని తొలగించే ప్రయత్నం చేయవద్దని వాటిని వదిలేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ విద్యుత్ వైర్లు, విద్యుత్ పరికరాలపై వైర్లు తెగిపడిఉంటే వాటిని తాకకుండా వెంటనే సమీప విద్యుత్ కార్యాలయానికి గాని లేదా సంస్థ మొబైల్ ఆప్ ద్వారా గాని లేదా సంస్థ వెబ్‌సైట్ ద్వారా లేదా విద్యుత్ శాఖ వారి 1912 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

## 16న కరీంనగర్‌కు సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి 13:** ఈనెల 16న సిఎం కెసిఆర్ కరీంనగర్‌కు వెళ్లనున్నారు. రాష్ట్ర పౌరసరఫరాలు,బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తండ్రి మల్లయ్య పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం సిఎం కెసిఆర్ కరీంనగర్‌కు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు బైపాస్ రోడ్డులోని కొండ సత్యలక్ష్మీ గార్డెన్ సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు.

### వారం – వర్జ్యం

**14-1-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తె ఉత్తరాషాఢ
సప్తమి మ.02-19; హస్త మ.02-03
వర్జ్యం రా.10-14 ల 11-52
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** వృత్తి కళాకారులకు ఆశాజనకంగా ఉంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఖర్చులు అధికం. స్త్రీలకు శుభ యోగం.

**మిథునం:** చిన్ననాటి మిత్రులను కలుసు కుంటారు. ప్రయాణం లాభిస్తుంది.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుపుతారు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కన్య:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. స్త్రీలకు ఉత్సాహంగా గడుస్తుంది.

**తుల:** అనూహ్యంగా మొండిబకాయిలు వసూలు. సాహితీ సమావేశాలకు హాజరు.

**వృశ్చికం:** ఖర్చులధికం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. ప్రముఖులతో పరిచయం.

**మకరం:** ఆదాయానికి మించిన ఖర్చులు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కుంభం:** కళాకారులకు ప్రోత్సాహం. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**మీనం:** స్త్రీలకు శుభ యోగం. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# దారులన్నీ పండుగ కార్లు

≫ ఉత్సవాలు, వేడుకల సందర్భాలలో అన్ని టోల్‌గేట్ల వద్ద నెలకొంటున్న పరిస్థితుల నుంచి సర్కారీ విభాగాలు పాఠాలు నేర్చుకోక పోవడంతో తాజాగా సంక్రాంతి పండగ నేపథ్యంలో మరోసారి టోల్‌గేట్ల వద్ద భారీగా ట్రాఫిక్ జాంలు ఏర్పడ్డాయి. నిబంధనల ప్రకారం 20 వాహనాలు వరుసగా బారులు తీరినా, 15 నిమిషాలకు మించి వాహనాలు నిలిచిపోయినా టోల్‌గేట్ల వద్ద ఎలాంటి వసూళ్లు చేయకూడదు. ఇదే సమయంలో ముఖ్యమైన పండగలు, ఇతర పర్వదినాలు, వేడుకల సమయంలో కూడా వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు అన్ని గేట్లు ఎత్తివేయాల్సి వుంది. కానీ టోల్‌గేట్ల నిర్వాహకులు ఇదంతా జాన్తానై...అంటూ టోల్ కోసం వాహనదారుల ముక్కు పిండి మరీ టోల్ వసూలు చేస్తుండడంతో తెలం గాణ, ఎపిల మధ్య వున్న పలు టోల్ గేట్ల వద్ద రెండు రోజులుగా కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోయిన వైనం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాఫిక్‌గా మారింది.

రాష్ట్రంలో టోల్ గేట్ల నిర్వాహకుల అడ్డగోలు వ్యవహారం వాహనదారులను బెంబేలెత్తిస్తోంది. జాతీయ రహదారులపై పలుచోట్ల వున్న టోల్ గేట్ల వద్ద ప్రతీ వాహ నానికి ఇంత రుసుము చొప్పునా వసూలు చేస్తుండడం తెలిసిందే. ఇది వాహనం కేటగిరి, ప్రయాణించే దూరానికి సంబంధించి వుంటుంది. ఇది అన్నిచోట్ల జరిగేదే అ యినా తెలుగు రాష్ట్రాల్లో టోల్ గేట్ల నిర్వాహకులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వ వ్యవస్థలను అపహాస్యం చేయసాగాయి. టోల్ గేట్ల వద్ద మామూలుగానే ఎక్కువగా రద్దీగా వుండడం అందరికి తెలిసిందే. వాహనాల సంఖ్య ఏయేటికాయేడు పెరిగిపోవడంతో టోల్ గేట్ల వద్ద తాకిడి పెరిగిపోవవడం ఇందుకు ప్రధాన కారణం గా చెప్పాలి. అవుటర్ రింగు రోడ్డుపై వున్న టోల్ గేట్ల వద్దే ఒక్కోసారి పావుగంట నుంచి అరగంట పాటు ఆగాల్సి న పరిస్థితులు నెలకొంటున్నాయంటే పరిస్థితిని ఊహి ంచుకోవచ్చు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లాలంటే చౌటుప్పల్ పంతంగి వద్ద గల టోల్ గేట్ మీదుగా వెళ్లాల్సి ందే. ఇదే సమయంలో యాదగిరి గుట్ట వెళ్లే ప్రయాణీకులు బీబీనగర్ సమీపంలోని టోల్ గేట్ మీదుగా వెళ్లాల్సి ందే. కర్నూలు మార్గం వైపు వెళ్లాల్సి న వాహనదారులు బాలానగర్ వద్ద గల టోల్ గేట్‌ను దాటాల్సి వుంది. ఈ మూడు ప్రధాన టోల్ గేట్ల వద్ద వాహనాల రద్దీ సాధారణ సమయాలతో పోలిస్తే పండగలు, పర్వదినాల సమ మంలో పది నుంచి 20 రెట్లు అధికంగా వుంటోంది. ఈ సమయంలోనే ఈ టోల్ గేట్ల వద్ద వాహనాలు కిలోమీటర్ల దూరం వరకు నిలిచి పోతున్నాయి. ఇదే సమయంలో గంటల తరబడి ట్రాఫిక్ జాంలు ఏర్పడుతుంటాయి. ఇది ప్రతీసారి జరుగుతున్నా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు టోల్ గేట్ల నిర్వాహకులు కానీ సర్కారీ విభాగాలు కానీ ఇంత వరకు ఎలాంటి ప్రయ త్నాలు చేయక పోవడంతో ఈ మార్గాలలో వెళుతున్న వాహనదారులు కీలక సమయాలలో నరకాన్ని చూడాల్సి వస్తోంది. వాహనదారులు తమ అసలు ప్రయాణ సమ యం కన్నా టోల్ గేట్ల వద్ద మరింత ఎక్కువ సమయం గడపాల్సి వస్తోంది.

**వాహనదారుల టోల్ చెల్లిస్తామని సర్కారు హామీ ఆచరణలో అమలుకాని వైనం**

ఇదిలావుండగా పండగలు, ఇతర ముఖ్యమైన సమయాలలో టోల్ గేట్ల వద్ద వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని మూడు నాలుగు రోజులకు సంబంధించిన మొత్తం టోల్‌ను తాము చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో పలు సందర్భాలలో పేర్కొన్నా ఇది ఆచరణలో ఇంత వరకు అమలుకాలేదు. ఈ విషయమై తమకు జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ నుంచి లిఖిత పూర్వకమైన ఆదేశాలు రావాలని, అప్పటి వరకు ఏమీ చేయలేమని నిర్వాహకులు చెబుతున్నారు. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాల మధ్య ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు సమన్వయం కుదరలేదు. 2018లో సంక్రాంతి పండగ సమయంలో రాష్ట్రంలోని అన్ని టోల్ గేట్ల వద్ద వాహనదారులు పడ్డ ఇక్కట్లు మీడియాలో రావడం గమనించిన తెలంగాణ ప్రభుత్వం వాహనాల నుంచి ఎలాంటి రుసుము తీసుకోరాదని, మొత్తం డబ్బులను తాము చెల్లిస్తామని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను వెంటనే అమలు చేయాల్సి న నిర్వాహకులు 12 గంటలు ఆలస్యంగా అమలు చేశారు.

# 31 నుంచి బడ్జెట్ పార్లమెంటు

≫ శాతం నుంచి మరింత తగ్గుతుందని చెపుతున్నారు. ఈ అంచనాలు ప్రభుత్వం అంతకుముందు వేసిన అంచనాలకంటే తక్కువగా ఉన్నాయి. ప్రభుత్వం ముందుగా 8 నుంచి 8.5శాతం వృద్ధి ఉంటుందని చెపుతూ రిజర్వుబ్యాంకు అంచనాలు 6.8శాతంకంటే ఎక్కువ ఉంటుందని స్పష్టంచేసింది. ఈనెల 31వ తేదీనుంచే పార్లమెంటు బడ్జెట్‌సమావేశాలుప్రారంబం కానున్నాయి. ఏప్రిల్ ఆరవ తేదీతోముగుస్తాయి. ఈ సమావేశాల్లో 27 సార్లు సమావేశాలు జరుగుతాయి. 66 రోజులపాటు జరుగుతుందని అంచనా. ఈమధ్యలో ఫిబ్రవరి 14నుంచి మార్చి 12 వరకూ విరామం ఉంటుంది. కేంద్రపార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి ఈమేరకు ట్వీట్‌చేసారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చల అనంతరం సమావేశాలు కొనసాగుతాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తారు. పదవీబాధ్యతలు స్వీకరించిన తర్వాత ముర్ము తొలిసారి పార్లమెంటులో ప్రసంగంచేస్తున్నారు.

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 67.05 కోట్లు
మరణాలు-67.24 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 174
మరణాలు -1

**తెలంగాణలో**
తాజా కేసులు- 3
మృతులు -0

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:13/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 132628
2nd Prize Rs.7000/- 36169
3rd Prize Rs.3500/-
01608 16195 32364 32476 33115
66871 71832 80826 84791 92548
4th Prize Rs.200/-
0151 0202 0336 2918 3322 3545 6722
7044 9012 9292
5th Prize Rs.100/-
1636 1945 2087 2878 3496 4194 5635
5892 6312 9758
6th Prize Rs.50/-
0221 1676 3292 4915 6155 7216 8814
0224 1868 3524 5139 6183 7340 9090
0261 1919 3593 5143 6221 7644 9187
0268 1931 3631 5168 6284 7750 9373
0333 1953 3659 5195 6292 7892 9465
0348 1969 3875 5204 6371 7929 9496
0605 2048 4048 5281 6429 7937 9616
0690 2060 4065 5302 6581 8059 9681
0840 2549 4197 5475 6589 8114 9799
0874 2583 4547 5484 6591 8185 9928
0976 2784 4590 5562 6635 8321
1152 3031 4624 5604 6675 8450
1452 3087 4641 5633 6683 8522
1474 3099 4654 5663 6818 8776
1610 3112 4861 5771 7063 8790

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 241361
2nd Prize Rs.7000/- 39005
3rd Prize Rs.3500/-
01025 08175 19231 27030 27993
47505 59840 72005 92924 98861
4th Prize Rs.200/-
0374 1685 1773 2252 2316 3506 3817
3997 8029 9165
5th Prize Rs.100/-
0185 1847 2852 3265 4197 4856 5448
7575 9376 9591
6th Prize Rs.50/-
0066 1712 2975 4342 6217 7511 8898
0257 1788 3038 4477 6567 7766 8994
0481 1833 3245 4484 6689 7834 9251
0555 1855 3255 4521 6692 8070 9318
0788 2135 3336 4738 6713 8073 9435
0789 2261 3349 4830 6822 8082 9517
0933 2300 3448 4872 6872 8130 9531
1059 2350 3721 5152 6913 8171 9682
1088 2516 3790 5163 6956 8225 9684
1141 2530 3819 5332 7005 8360 9792
1254 2577 3874 5528 7188 8498
1374 2623 3900 5570 7256 8515
1463 2700 3930 5597 7257 8603
1471 2751 3960 5623 7343 8652
1589 2839 4288 6193 7503 8794

### ROSA DEER GOLD FRIDAY
DrawDate on:13/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 549472
2nd Prize Rs.7000/- 12604
3rd Prize Rs.3500/-
15585 51749 60652 61340 75423
86697 90399 94401 97026 97945
4th Prize Rs.200/-
0087 0100 0564 0672 4775 4945 5768
6048 7051 8245
5th Prize Rs.100/-
1553 1850 2187 2188 2632 3633 4352
4804 4936 8132
6th Prize Rs.50/-
0015 1433 2992 4238 5633 7120 8607
0024 1536 3012 4324 5709 7125 8770
0104 1852 3026 4441 5740 7158 8801
0255 1883 3110 4608 5747 7232 8882
0306 2195 3174 4635 5796 7493 8940
0328 2305 3183 4637 5908 7646 9038
0473 2325 3350 4777 5951 7841 9293
0593 2410 3392 4912 6091 7914 9320
0719 2422 3520 4937 6266 7995 9333
0720 2496 3636 4982 6466 8054 9914
1082 2509 3638 5229 6503 8072
1223 2596 3795 5299 6578 8125
1320 2670 3802 5309 6645 8381
1394 2698 3888 5344 6834 8430
1410 2986 4099 5583 6891 8584

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 148235
2nd Prize Rs.7000/- 40144
3rd Prize Rs.3500/-
17011 18347 33056 36612 38392
44495 49073 60179 73053 90330
4th Prize Rs.200/-
1420 4449 4751 5830 5902 6189 7438
7463 7661 8782
5th Prize Rs.100/-
2575 4535 5186 7169 7308 7410 7568
8050 8345 8586
6th Prize Rs.50/-
0160 1582 2683 3880 5620 7368 9107
0236 1633 2770 3933 5678 7536 9131
0342 1689 2797 4562 5731 7625 9135
0360 1711 2841 4631 5778 7700 9256
0428 1828 2909 4668 5877 7720 9312
0444 1871 3117 4743 5915 7728 9333
0490 1934 3130 4805 6157 7734 9540
0593 1976 3135 4923 6190 7806 9715
0690 1997 3206 4975 6467 8096 9889
0832 2057 3213 5072 6487 8293 9992
0900 2208 3304 5225 6698 8489
0903 2557 3314 5320 6813 8699
1041 2567 3637 5347 6838 8875
1059 2627 3658 5437 6990 9014
1201 2634 3768 5500 7016 9037

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:13/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 397249
2nd Prize Rs.7000/- 63749
3rd Prize Rs.3500/-
10939 14461 14960 27031 35849
44568 54415 71484 86413 98715
4th Prize Rs.200/-
3957 4213 5233 5840 7110 7353 8996
9243 9843 9998
5th Prize Rs.100/-
1380 2125 2687 2991 4379 4528 6431
6552 7984 9711
6th Prize Rs.50/-
0227 1827 3484 4606 6605 8383 9512
0309 1865 3643 4676 6704 8399 9520
0317 1881 3666 4717 6720 8462 9555
0456 2031 3692 4825 6736 8481 9621
0573 2094 3754 4845 6849 8543 9656
0638 2160 3801 4965 7287 8548 9713
0812 2222 3884 5159 7414 8561 9796
0828 2576 3891 5514 7491 8632 9817
0947 2580 4040 5712 7575 8662 9836
1025 2979 4128 6029 7621 8766 9943
1231 3110 4216 6114 7732 9046
1290 3331 4350 6237 7847 9124
1436 3350 4352 6278 8082 9157
1441 3404 4441 6311 8122 9345
1497 3435 4506 6387 8211 9412

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 724684
2nd Prize Rs.7000/- 92286
3rd Prize Rs.3500/-
13181 37806 53235 57847 63885
73464 75980 78521 84399 89189
4th Prize Rs.200/-
1006 1485 1956 2235 3048 4129 5195
7813 8594 9280
5th Prize Rs.100/-
0005 3205 4351 4683 5448 6946 7178
7550 9260 9896
6th Prize Rs.50/-
0086 1464 2831 4457 5880 6973 9178
0163 1497 2919 4524 5939 7254 9240
0233 1628 2929 4714 5957 7304 9356
0285 1667 2940 4921 6180 7547 9370
0313 1945 2963 4946 6241 7779 9507
0403 1982 3061 5099 6408 7976 9624
0582 2087 3125 5285 6412 8068 9648
0616 2394 3439 5376 6447 8078 9693
0705 2396 3547 5381 6598 8213 9716
0825 2421 3638 5407 6661 8401 9752
0834 2498 3692 5540 6713 8542
1159 2695 3750 5588 6815 8559
1169 2729 3877 5640 6861 8560
1207 2800 3926 5788 6952 8788
1254 2804 4392 5822 6971 8796

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:13/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 175223
2nd Prize Rs.7000/- 42588
3rd Prize Rs.3500/-
08236 10556 17282 26090 42285
45128 59315 74230 74359 89736
4th Prize Rs.200/-
0020 0402 2379 4837 6024 7161 7193
8078 9227 9797
5th Prize Rs.100/-
1866 3325 4779 5912 6035 8275 8373
8419 9087 9961
6th Prize Rs.50/-
0049 1037 2784 4109 5425 7233 8810
0063 1105 3027 4119 5502 7279 8916
0107 1178 3184 4205 5535 7458 8985
0138 1339 3211 4219 5618 7502 9224
0339 1617 3270 4252 5661 7650 9591
0511 1716 3361 4258 5677 8154 9613
0602 1722 3377 4408 5708 8243 9655
0666 1734 3417 4472 5863 8349 9699
0713 1759 3483 4500 5962 8542 9818
0754 1851 3590 4552 6030 8552 9919
0809 2076 3645 4635 6121 8613
0830 2163 3715 4823 6171 8683
0838 2194 3792 4886 6685 8754
0842 2222 3932 4916 7047 8776
0973 2659 4075 5304 7075 8795

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 447385
2nd Prize Rs.7000/- 24512
3rd Prize Rs.3500/-
04879 12064 14064 14774 20352
36726 37124 45106 69559 76771
4th Prize Rs.200/-
0628 2277 4499 4605 4697 5810 8666
9117 9576 9914
5th Prize Rs.100/-
0499 1971 3456 4170 7214 7301 8125
9154 9197 9507
6th Prize Rs.50/-
0319 1694 3727 4745 6656 8086 8937
0512 2006 3967 4816 6676 8090 9098
0539 2028 3992 4932 6785 8126 9244
0715 2313 4012 5099 6958 8230 9624
0863 2385 4148 5101 7073 8255 9632
0930 2448 4192 5160 7118 8310 9777
1024 2598 4212 5172 7159 8321 9809
1026 2657 4227 5237 7244 8393 9821
1048 2707 4256 5316 7671 8500 9902
1057 2865 4287 5387 7774 8541 9921
1100 2956 4367 5507 7826 8589
1105 3052 4416 5642 7897 8638
1159 3136 4492 5664 7956 8740
1172 3193 4630 6137 7962 8890
1648 3574 4667 6181 8030 8909

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:13/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 825138
2nd Prize Rs.7000/- 52928
3rd Prize Rs.3500/-
11658 18130 25562 46993 52951
53964 64113 87966 90186 95545
4th Prize Rs.200/-
0000 1470 3819 4079 4083 4990 5919
6218 7172 7611
5th Prize Rs.100/-
2068 2134 2697 2707 5463 5658 6354
6923 8098 8677
6th Prize Rs.50/-
0098 1253 2895 4610 6602 7904 9116
0114 1467 2978 4731 6769 7908 9183
0209 1737 3056 4775 6866 7958 9265
0219 1807 3105 5014 6902 7973 9329
0432 1808 3169 5202 7071 8056 9338
0540 1814 3289 5372 7374 8400 9351
0788 2019 3649 5443 7589 8488 9474
0796 2099 3742 5601 7649 8549 9615
0880 2165 3841 5747 7749 8616 9644
0967 2381 3894 5761 7793 8620 9961
1007 2556 3955 5886 7822 8646
1053 2601 4154 6025 7831 8777
1121 2734 4357 6143 7832 8925
1170 2804 4430 6269 7838 8950
1221 2806 4446 6355 7885 9027

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 173342
2nd Prize Rs.7000/- 85190
3rd Prize Rs.3500/-
03234 13821 49416 50692 57924
58143 66199 74843 76742 79312
4th Prize Rs.200/-
0301 0656 0686 0766 2821 5730 6294
6468 7787 9640
5th Prize Rs.100/-
0836 3709 5010 5255 5355 5461 8000
8179 8513 8700
6th Prize Rs.50/-
0452 1437 2479 4403 5965 7097 8651
0501 1491 2507 4487 5973 7155 8990
0512 1558 2861 4653 6061 7247 9003
0517 1597 3076 4704 6086 7277 9010
0571 1789 3079 4774 6284 7304 9048
0605 1809 3156 4791 6386 7386 9089
0858 1844 3249 4798 6420 7423 9259
0960 1883 3259 5126 6461 7529 9622
0973 1959 3408 5161 6578 7531 9763
0974 2027 3717 5173 6617 7563 9889
1095 2071 3889 5209 6620 7908
1103 2091 3965 5327 6624 8140
1139 2140 4039 5330 6646 8304
1300 2156 4044 5605 6699 8349
1342 2248 4177 5629 7088 8508

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:13/01/23

SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 863735
2nd Prize Rs.7000/- 85203
3rd Prize Rs.3500/-
17597 28301 39215 39737 41805
52411 63221 74308 85822 96707
4th Prize Rs.200/-
0768 0991 2012 2695 2881 5195 5407
6814 8893 9192
5th Prize Rs.100/-
0229 0412 3308 5857 7773 7966 8548
8854 9136 9928
6th Prize Rs.50/-
0033 1704 3434 5138 6263 7283 8663
0126 1776 3527 5157 6292 7286 8667
0129 1789 3672 5198 6494 7474 8750
0149 1913 3754 5243 6509 7566 9528
0174 1951 3926 5297 6603 7621 9850
0256 2187 3992 5358 6657 7904 9888
0556 2417 4472 5408 6763 7988 9895
0776 2521 4522 5412 6868 8040 9912
0907 2523 4568 5561 6895 8058 9962
1203 2705 4571 5563 6941 8167 9964
1458 2760 4601 5604 7081 8176
1486 3077 4775 5655 7089 8222
1606 3322 4831 5754 7091 8226
1610 3340 4920 5832 7136 8449
1622 3359 5123 6072 7263 8586

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 351649
2nd Prize Rs.7000/- 95932
3rd Prize Rs.3500/-
16256 27313 38412 49235 49863
51860 62889 73867 84430 95448
4th Prize Rs.200/-
1574 2219 2668 3315 3423 4172 5010
9070 9671 9973
5th Prize Rs.100/-
0976 3058 3337 4011 4228 5312 5762
5970 6782 7034
6th Prize Rs.50/-
0123 1847 3378 4654 6348 8320 9271
0403 1964 3424 4766 6483 8362 9314
0475 1983 3646 4876 6546 8378 9349
0542 2023 3672 4985 6552 8413 9570
0707 2025 3704 5041 6616 8434 9681
0746 2326 3788 5369 6693 8531 9686
0793 2342 3868 5455 6833 8532 9758
0809 2581 4002 5457 6891 8573 9765
1015 2611 4278 5575 6985 8784 9780
1021 2718 4329 5637 7150 8935 9994
1382 2781 4386 5851 7219 8949
1392 2880 4407 5947 7782 9071
1608 2986 4480 5976 7921 9091
1672 3203 4540 5984 8059 9203
1718 3227 4558 6060 8122 9223

# గాంధీభవన్‌లో మాజీ ముఖ్యమంత్రి డా.మర్రి చెన్నారెడ్డికి ఘన నివాళి

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి డా.మర్రి చెన్నారెడ్డి 103వ జయంతిని గాంధీభవన్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీభవన్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్, సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్, కుమార్ రావులు పాలొన్లన్నారు.

ఈ సంద ర్భంగా మర్రి చెన్నారెడ్డి రాష్ట్రానికి, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. రెండుసార్లు కాం గ్రెస్ పార్టీని అధికారంలోకి తీసు కుని వచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. మర్రి చెన్నారెడ్డి మనువడు మర్రి ఆదిత్యా రెడ్డి తాత జ్ఞాపకార్థం వస్త్రదానం చేసి స్వీట్లు పంచారు. ఈ కార్య క్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి మనవతరాయ్,అల్లం భాస్కర్, కృ ష్ణ కుమార్, బాబురావు, మాజీ కా ర్పొరేటర్ ఆయూబ్ పాల్గొన్నారు.

# ఎన్నికల్లో మితిమీరుతున్న డబ్బు వినియోగం తీవ్ర ఆందోళనకరం

## సుప్రీంకోర్టుకు ఎన్నికల సంఘం నివేదన

న్యూఢిల్లీ, జనవరి 13: ఎన్నికల్లో నానాటికి డబ్బు వినియోగం పెరిగిపోతుండడం తీవ్ర ఆందోళనకరమైన అంశమని ఎన్నికల సంఘం సుప్రీం కోర్టుకు తెలియజేసింది. 2010లో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించినప్పటి నుంచి ఎన్నికల వ్యయ పర్యవేక్షణ యంత్రాంగాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని తెలిపింది. చట్ట పరిధికి లోబడే ఎన్నికల ఖర్చు ఉండేలా వ్యయ పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎన్నికల సంఘం ఓ అఫిడవిట్‌లో సుప్రీంకోర్టుకు తెలియజేసింది.

ఎన్నికల్లో ఎక్కువ మొత్తంలో ఖర్చు పెట్ట డాన్ని, లెక్కాపత్రం లేకుండా వ్యయం చేయడాన్ని అరికట్టేందుకు ఎన్నికలు జరిగేప్పుడు ఎన్నికల్లో పెట్టే ఖర్చును పర్యవేక్షించడానికి ఎన్నికల సంఘం ఓ పటిష్టమైన యంత్రాంగాన్ని ప్రవేశపెట్టిందని అందులో పేర్కొన్నది. అందులో భాగంగా ఎన్నికల వ్యయంపై నిఘా ఉంచడానికి వివిధ చర్యలను ఇసి చేపట్టింది. విడియో నిఘా బృందాలు, ఎన్నికల సరళిపై విడియో చిత్రీకరించే బృందాలు, జమాఖర్చుల బృందాలు, వ్యవపరిశీలకులు, సహాయ వ్యవపరిశీలకులు, ఫిర్యాదు పర్యవేక్షణ కేంద్రాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను నియోగించదన్నారు. అలాగే ఎన్నికల సందర్భంగా అవినీతి జరిగేందుకు అవకాశం ఉన్న, హద్దు పద్దు లేకుండా ఖర్చు అయ్యే సున్నిత నియోజకవర్గాలపై ప్రత్యేకంగా నిఘా బృందాలను ఏర్పాటు చేశామని ఎన్నికల సంఘం పేర్కొన్నది.

# ఉద్యోగుల సమష్టి కృషి వల్లే 24 గంటల విద్యుత్

## సిఎం కెసిఆర్‌తో మాట్లాడి పిఆర్‌సి, జిపిఎఫ్ సమస్య పరిష్కరిస్తాం

## 'పవర్ ఇంజనీర్స్ డైరీ' ఆవిష్కరణలో ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త : విద్యుత్ ఉద్యోగుల సమిష్టి కృషి వల్లే 24గంటల నిరంతర విద్యుత్ అందించగలుగుతున్నామని సిఎం కెసిఆర్‌తో మాట్లాడి పిఆర్‌సి పాటు ఈపిఎఫ్ టు జిపిఎఫ్ సమస్యలను పరిష్కరిస్తామని ట్రాన్స్‌కో,జెన్‌కో సిఎండీ ప్రభాకర్‌రావు అన్నారు. ఈమేరకు శుక్రవారం ంతెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ " ఆధ్వర్యంలో రూపొందించిన టిఎస్‌పిఈఏ -2023 డైరీని టిఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండీ రఘుమారెడ్డి, జెఎండీ శ్రీనివాస్‌రావులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ రంగానికి మొదటిప్రాధాన్యత ఇస్తున్నారని దాంతోనే రాష్ట్రం పెట్టుబడులకు నిలయంగా మారిందన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక స్థాపిత సామర్థ్యం 7778 ఎంయూల నుంచి 18000ఎంయూలకు పెరిగిందన్నారు.



డైరీ ఆవిష్కరిస్తున్న ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డి, శ్రీనిస్‌రావు, రత్నాకర్‌రావు, సదానందం తదితరులు

అలాగే డిస్కంలో నష్టాలు పదిశాతం తగ్గాయని 1999 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు జిపిఎఫ్ తోపాటు రివర్షన్ వచ్చిన వారికి కూడా తగిన న్యాయం చేస్తామన్నారు. టిఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండీ రఘుమారెడ్డి మాట్లాడుతూ మీటర్స్ సేల్స్ పెంచి విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలన్నారు. అలాగే సాసా బిల్లింగ్ ద్వారా 12కోట్ల ఆదాయం పెరిగిందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రత్నాకర్‌రావు మాట్లాడుతూ దేశంలో విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణను అడ్డుకుని తీరుతామన్నారు. రివర్షన్ అయిన ఉద్యోగులకు ప్రమోషన్లు ఇప్పించాలన్నారు. ఈకార్యక్రమంలో అన్నికంపెనీల డైరెక్టర్లతోపాటు అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకట నారాయణ, అడిషనల్ సెక్రటరీ జనరల్ అంజయ్య, సెక్రటరీ జనరల్ సదానందం, జనప్రియ, సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్, శ్యాంనాయక్, వేణుమాదవ్, వెంకట్, కిశోర్, గోపాలకృష్ణ తదితరుల పాల్గొన్నారు.

# తుదిదశకు కొత్త సచివాలయ నిర్మాణ పనులు

## పరిశీలించిన మంత్రి ప్రశాంత్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 13: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన సెక్రటేరియట్ నిర్మాణ తుది దశ పనులను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణమం అంతా సుమారు నాలుగు గంటల పాటు కలియ తిరిగారు. మెయిన్ ఎంట్రెన్స్, ల్యాండ్ స్కేప్ ఏరియా, పోర్టికో,అంతర్గత రోడ్లు,ఫౌంటైన్ల నిర్మాణం,గ్రానైట్ ఫ్లోరింగ్,మార్బుల్ ఫ్లోరింగ్, ఫాల్స్ సీలింగ్, జీఆర్సీ పనులు,కోర్ట్ యార్డ్ ల్యాండ్ స్కేప్ పనులు, రెడ్ సాండ్ స్టోన్,ఫైర్ వర్క్స్,ఎలక్ట్రికల్ వర్క్ ఫ్లోర్ వైస్ పనులను పరిశీలించారు. వర్క్ ఏజెన్సీకి మంత్రి సూచనలు చేశారు.నిర్మాణ తుది దశ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పనుల్లో ఇంకా వేగం పెంచాలన్న నిర్మాణ సంస్థ ప్రతినిధులను, అధికారును ప్రశాంత్‌రెడ్డి ఆదేశించారు. సిఎం విధించిన నిర్ణీత గడువులోగా నిర్మాణం పూర్తి కావాలని మంత్రి వారికి స్పష్టం చేశారు. చారిత్రాత్మక కట్టడమైన ఈ పరిపాలన భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ పేరును సిఎం కెసిఆర్ పెట్టారని గుర్తు చేశారు. కెసిఆర్ ఆలోచనల ప్రకారం, తెలంగాణ వైభవం ఉట్టిపడేలా సెక్రటేరియట్ తుది దశ పనుల్లో మనసు పెట్టి పనిచేయాలని అధికారులకు, వర్క్ ఏజెన్సీకి మంత్రి సూచించారు.

# 15 లక్షలకుపైగా కళ్లద్దాలు వైద్య కేంద్రాలకు పంపిణీ

## కంటి వెలుగుపై కలెక్టర్లతో సిఎస్ శాంతికుమారి సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 13: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు కంటి వెలుగు కార్యక్రమంపై శుక్రవారం సాయంత్రం కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వి,ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ శ్వేతా మహంతి,మున్సిపల్ పరిపాలన డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఈనెల 18న సిఎం కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. 2018లో నిర్వహించిన తొలివిడత కంటి వెలుగు కన్నా ఎక్కువ మందికి కంటి పరీక్షలు నిర్వహించడం ద్వారా మన రికార్డు మనమే బద్దలు కొట్టి.... సరికొత్త రికార్డు సృష్టించాలని కలెక్టర్లను ప్రోత్సహించారు. ఇప్పటికే 15లక్షలకు పైగా కళ్లద్దాలను రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక వైద్య కేంద్రాలకు, అర్బన్ వైద్య కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా 1500 బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కంటి వెలుగుపై ప్రతి ఇంటికి,ప్రతి ఒక్కరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని,అత్యంత ఉన్నత ప్రమాణాలతో సేవలను అందించాలని సిఎస్ ఆదేశించారు.



# కందిపప్పు అక్రమాలపై విచారణకు ఆదేశించిన ఎపి మంత్రి

సచివాలయం, జనవరి 13, ప్రభాత వార్త: కందిపప్పు అక్రమాలపై రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు విచారణకు ఆదేశించారు. రేషన్‌షాపుల ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న కందిపప్పులో నాణ్యత లోపించడం, అక్రమాలపై మంత్రి సీరియస్ అయ్యారు. కిలో 67రూపాయిల వంతున ఆఫ్రికానుంచి కొనుగోలు చేసి 120 రూపాయిలకు సరఫరా చేయడంపై మంత్రి ఆరా తీశారు. శుక్రవారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ అరుణ్‌కుమార్, సంస్థ ఎండీ వీరపాండ్యన్‌తో సమావేశమైన మంత్రి కారుమూరి కందిపప్పు గోల ఎంటని అధికా రులను ప్రశ్నించారు. కందిపప్పును కాంట్రాక్టర్లు ఎక్కడ నుంచి సేకరిస్తున్నారు. ఎంతకు కొనుగోలు చేస్తున్నారనే వివరాలన్నీ రెండు రోజుల్లో తన ముందు ఉంచాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా,మండల స్థాయిల్లోని స్టాక్ పాయిం ట్లలో ఏమైనా గోల్‌మాల్ జరుగుతుందా అనేది పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక పంపించాలని అధికారులకు స్పష్టం చేశారు. రేషన్ షాపుల ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న కందిపప్పులో నాణ్యత లోపించడం, అక్రమాలు జరిగాయని తెలి తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని, అక్రమార్కులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు హెచ్చరించారు.

# భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పాటించాలి

## పండుగల గురించి యువతకు తెలియజేయాలి: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



సంక్రాంతి సంబరాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న దృశ్యం

వెంకటాచలం(నెల్లూరు) జనవరి 13 ప్రభాతవార్త: మన సంస్కృతి సాంప్ర దాయాలను ఆచార వ్యవహారాలను మన పూర్వీకులు చూపించిన మార్గంలో నడుస్తూ ఇంటిల్లపాలిది సంతోషంగా పండుగలు జరుపుకోని పెద్దలు చూపిన మార్గంలో నడవాలన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సూచించారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, జస్టిస్ లావు నాగేశ్వరరావు, బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్, కలిసి వెంకయ్యనాయడు సంక్రాంతి సంబరాల్లో పాల్గొ న్నారు. వెంకయ్యనాయడు మాట్లాడుతూ పండగలు అంటే కొత్త దుస్తులు,పిండి వంటలేకాదని, మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయడంతోపాటు మన పెద్దలు చూపిన మార్గంలో ముందకు సాగాలన్న స్ఫూర్తిని అంది స్తాయ న్నారు. సంక్రాంతి అంటే రైతుల పండుగని, తెలుగు లోగిళ్ళకు సంక్రాంతి తొలి కాంతులను తీసుకువస్తుందని తెలిపారు. మన ఆనందాన్ని నలుగురితో పంచు కోవాలన్న షేర్ అండ్ కేర్ అనే భారతీయ ధర్మంలోని మూలసూత్రాన్ని పండుగ తెలియజేస్తుందన్నారు. పాతను వదిలి కొత్త మార్గంలో సాగాలని సందేశాన్ని భోగి, పెద్దలను గౌరవించాలన్న సందేశాన్ని సంక్రాంతి, ప్రకృతిని పశుసంపదను కాపాడుకోవాలన్న స్ఫూర్తిని కనుమ పండుగలు అందజేస్తాయన్నారు. మన సం స్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలన్న స్ఫూర్తి భారత రాజ్యాంగంలోనూ కనబడుతుందన్నారు. ఎక్కడ సేవా చేసిన సేవా కార్యక్రమాలకు సహకారం అందించాలన్నారు. మన భవిష్యత యువతను శిక్షణ ఇచ్చి రుణాలు మంజూరు చేసి సొంత కాళ్లమీద నిలబడే విధంగా తయారు చేయాలన్నారు. సేవలోనే నిజమైన ఐశ్వర్యం దాగి ఉందని, ఐశ్వర్యం అంటే సంపద కాదని ఇంటి లోగిళ్ళలో వినపడే తల్లి ప్రేమ, కమ్మని భోజనం, ప్రాణ స్నేహితుడుతోడు, ఐశ్వర్యంతో సమానమన్నారు. పండుగకు వచ్చిన సొంత గ్రామాభివృద్ధికి అందరి స్నేహితులతో మాట్లాడి చేయూతనందించాలన్నారు. కన్నతల్లి, జన్మభూమి, చదువు చెప్పిన గురువును మాతృభాషను మరిచి పోరాదన్నారు. పశు సంప దను దేశ సంపదను కాపాడుకోవాలన్నారు. మన రాష్ట్రం దాటి బయటకు వెళ్లిన గౌరవంగా తెలుగువాళ్లమని చెప్పాలన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భార తదేశవృద్ధిలో అందరూ భాగస్వాములవ్వాలని ఆకాంక్షించారు. స్వర్ణభారత ట్రస్ట్‌లో ముగ్గులుపోటీలు నిర్వహించి గెలుపొందిన మహిళలకు మెదటి బహుమతి 20వేలు, రెండోబహుమతి 15000,మూడో బహుమతి 5 వేలు వంతున వెంకయ్యనాయడు అందజేశారు.ఈ కార్యక్రములో వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కామినేని శ్రీనివాస రావు, వెంకయ్యనాయడు సతీమణి ఉషమ్మ, జిల్లా కలెక్టర్ చక్రదర్‌బాబు, రక్షణశాఖ కార్యదర్శి గుండ్రా సతీష్‌రెడ్డి, ట్రస్టీ దీప వెంకట్ పాల్గొన్నారు.

# పొత్తులకు వెళ్లేందుకు బిజెపి సిద్ధంగా లేదు

## టిడిపితో బిజెపి పొత్తు అవాస్తవం: సీనియర్ నేత నల్లు ఇంద్రసేనారెడ్డి

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంలో పొత్తుపెట్టుకునే విషయంలోపై బిజెపి సీనియర్ నేత ఇంద్రసేనారెడ్డి క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో కనీసం బలం లేని పార్టీలతో పొత్తు పెట్టుకోవాలని కొంతమంది కల్పిత వార్తలు రాస్తున్నారన్నారు. టిడిపితో బిజెపి పొత్తుకోసం ఆలోచిస్తుందని రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ మాట్లాడినట్లు వచ్చిన వార్తలలో ఏ మాత్రం వాస్తవం కాదన్నారు. దీని కంటే పచ్చి అబద్ధం ఏదీ లేదన్నారు. టిడిపితో పొత్తుకు సంబంధించి తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని తరుణ్‌చుగ్ ఇప్పటికే వివరణ ఇచ్చారన్నారు. టిడిపితో బిజెపి పొత్తు వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గతంలో పొత్తులతోనే తాము నష్టపోయామనే అభిప్రాయం పార్టీలో చర్చ జరుగుతుందన్నారు. సామాన్య కార్యకర్తలు కూడా ఇలాంటి ఆలోచన చేయడం లేదన్నారు. తప్పుడు వార్తలు రాసే సంస్థల విశ్వసనీయత పోతుదంటూ చరకలు అంటించారు. పొత్తులకు వెళ్లేదుకు బిజెపి సిద్ధంగా లేదన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి గెలుపు ఖాయమన్నారు.

# ఎస్ఎస్‌సి 100 శాతం ఫలితాలపై హామీ అడగడం దారుణం

## ఉపాధ్యాయులను మనశ్శాంతిగా బతకనివ్వరా?

## హామీ పత్రాల చర్యలను మానుకోవాలి: ఎస్‌టియుటిఎస్

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: ఏప్రిల్‌లో జరగబోయే 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 100 శాతం ఫలితాలు, 10/10 జీపీఏ ఖచ్చితంగా సాధించాలని.. అటువంటి హామీ పత్రాలను ఉపాధ్యాయులను ఇవ్వాలని కోరడం దారుణమైన చర్య అని ఎస్‌టీయూ టీఎస్ మండిపడింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏప్రిల్‌లో జరగబోయే ఎస్ఎస్‌సీ పరీక్షల్లో 100 శాతం ఫలితాలు.. 10/10 జీపీఏలు ఖచ్చితంగా సాధించా ల్సిందేనని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను కొందరు కలెక్టర్లు సమావేశాల్లో బెదిరించడంతో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి సదానందంగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం పర్వతరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి భుజంగ రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి తలతిక్క పనులతో ఉపాధ్యా యులను మనశ్శాంతితో బతకనివ్వరా? అని ప్రశ్నించారు. వెంటనే ఇలాంటి చర్యలు మానుకోకపోతే తాము ఉద్యమించాల్సి ఉంటుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముందస్తు హామీ పత్రాలు తమ ఉపాధ్యాయుల నుంచి తీసుకోవడం ఏ విధానమో చెప్పాలన్నారు.

ఉపాధ్యా యుల నుంచి హామీ పత్రాలు తీసుకుంటున్న అధికారులంతా తమ శాఖాపరమైన పనుల్లో అలాగే ఉన్నారా? అని ప్రశ్నించారు. అలా లేని పక్షంలో వారిపై కూడా చర్యలు తీసుకోవచ్చని వారు ముందస్తు లేఖలు ఇస్తారా? అందుకు వారు సిద్ధమేనా అని సదానందం గౌడ్, పర్వతరెడ్డి ప్రశ్నించారు.

# పోలీస్ అభ్యర్థుల ఉద్యమాలపై ముఖ్యమంత్రి స్పందించాలి

## రన్నింగ్‌లో క్వాలిఫై అయినవారికి మెయిన్స్‌కు అవకాశం కల్పించాలి

## బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య



అభ్యర్థులతో కలిసి మాట్లాడుతున్న ఆర్. కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త :గతనెలరోజులుగా ఉద్యమాలు చేస్తున్న పోలీసు కానిస్టేబుల్స్ డిమాండ్లపై సిఎం కెసిఆర్ స్పందించాలని, రన్నింగ్‌లో క్వాలిఫై అయినవారికి మెయిన్స్‌కు అవకాశం కల్పించాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎం.పి ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు శుక్రవారం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కానిస్టేబుల్ అభ్యర్థులు బిసి భవన్ వద్ద భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడాడుతూ పోలీసు అభ్యర్థుల డిమాండ్లు న్యాయమైనవి హైకోర్టు తీర్పు చెప్పిందన్నారు. అలాగే అన్ని పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నా ఓపోలీస్ ఉన్నతాధికారి మొండివైఖరి మూలంగా సిఎం కెసిఆర్ ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుంటున్నారని విమర్శించారు. ప్రశ్నాపత్రంలో 7ప్రశ్నలు తప్పుగా ఉన్నాయని హైకోర్టు చెప్పినప్పటికీ ప్రభుత్వం కోర్టు తీర్పును అమలు చేయడం లేదన్నారు. అలాగే దేశంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్ లాంటి అన్ని టెస్టులు పెట్టి దేశంలో ఎక్కడా లేనివిధంగా 3.8 మీటర్లు ఉన్న లాంగ్‌జంప్‌ను 4మీటర్లకు పెంచారన్నారు. అందులో 50శాతం వరకు క్వాలిఫై అవ్వడం లేదన్నారు. గతంలో జరిగిన ఈవెంట్లలో 5రకాలుగా నిర్వహిస్తే అందులో ఏవేని మూడు క్వాలిఫై అయినా వారికి వివిధ రకాల పోస్టులకు మెయిన్స్ రాసుకునే వెసులు బాటు ఉండేదని.. ఈసారి దానికి భిన్నంగా ఈ 3ఈవెంట్స్ పెట్టి అందులో అన్ని క్వాలిఫై అయితేనే మెయిన్స్ రాయడానికి అవకాశం కల్పించారన్నారు. దీంతో ఈవెంట్లో క్వాలిఫై అవకుండా దాదాపు నాలుగు రకాల ఎస్సై,కానిస్టేబుల్ పోస్టులకు అర్హత కోల్పోతున్నారన్నారు. జాతీయ కన్వీనర్ గుజ్జకృషనన ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు నీలం వెంకటేష్, వేముల రామకృష్ణ, భూపేష్‌సాగర్‌లతోపాటు సుమారు వందకుపైగా అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఇస్రో శాస్త్రసవేత్త నంబినారాయణన్‌పై గూఢచర్యం కేసు అక్రమం

## క్రయోజనిక్ సాంకేతికతను అడ్డుకునే విదేశీ కుట్ర : కేరళ హైకోర్టుకు సిబిఐ నివేదిక



తిరువనంతపురం, జనవరి 13: ప్రముఖ ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్‌పై 1994లో నమోదు చేసిన గూఢచర్యం కేసులో ఆయణ్ని అప్పుడు అరెస్ట్ చేయడం చట్ట విరుద్ధమని సిబిఐ స్పష్టం చేసింది. శుక్రవారం కేరళ హైకోర్టుకు సిబిఐ సమర్పించిన నివేదికలో ఈ విషయాన్ని పేర్కొంది. నకిలీ గూఢచర్యం కేసు జాతీయ భద్రతకు సంబంధించిన తీవ్రమైన అంశమని సిబిఐ పేర్కొంది. ఇస్రోలోని ప్రముఖ శాస్త్రవేత్తలపై తప్పుడు కేసులు పెట్టించడం ద్వారా మన వైజ్ఞానిక అభివృద్ధిని అడ్డుకునేందుకు విదేశీ శక్తులు కుట్ర పన్నాయని సిబిఐ తన నివేదికలో తెలిపింది. 1996లోనే నంబి నారాయణన్‌ను నిర్దోషిగా సిబిఐ ప్రకటించింది. ఇస్రో పరిశోధనలో కీలకమైన క్రయోజనిక్ టెక్నాలజీని అడ్డుకునేందుకు నంబి నారాయణన్‌పై కేసు నమోదు చేయడంలో విదేశీ శక్తుల కుట్ర ఉన్నట్లు ఆయన తరఫు న్యాయవాది సి.ఉన్నికృష్ణన్ కూడా హైకోర్టు దృష్టికి తెచ్చారు. దాంతో, 1990లలో ఆయనపై దర్యాప్తు జరిపి కేసు పెట్టడానికి కారణమైన ఐబి, కేరళ పోలీస్ మాజీ అధికారులపై సిబిఐ కేసులు నమోదు చేసింది. నారాయణన్‌పై తప్పుడు కేసుకు కారణమైన అధికారుల బెయిల్ పిటిషన్లపై విచారణ సందర్భంగా సిబిఐ నుంచి నివేదికను హైకోర్టు కోరింది. దాంతో, సిబిఐ తన తాజా నివేదికను హైకోర్టుకు సమర్పించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఓ మాజీ డిజిపిసహా నలుగురు మాజీ అధికారులకు కేరళ హైకోర్టు యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు చేయగా గత నెలలో సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# శివయ్య సన్నిధిలో తుంగతుర్తి ఎంఎల్ఎ పూజలు

శ్రీకాళహస్తి, జనవరి 13 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలు, రాహు కేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది.ఈ నేపధ్యంలోశుక్రవారం తెలంగాణ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి ఎంఎల్ఏ గాదర్ కిషోర్‌కుమార్ దంప తులు శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చారు.వారితో పాటు సూర్యాపేట జిల్లా పరి షత్ చైర్మెన్ దీపిక యుగంధర్ దంపతులు వచ్చారు. వారికి ఆలయ ఎఇఒ సతీష్‌మాలిక్ దక్షిణగోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. వారు ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు కోరారు.సతీష్‌మాలిక్ వారికి టెంపుల్‌ఇన్స్పెక్టర్ హరియాదవ్, శ్రీనివాసరావులు ఆలయంలోని సహస్రలింగేశ్వరుని సన్నిధి వద్ద ప్రత్యేక వేదపండితులచే పూజలు జరిపించారు. అనంతరం వారికి అంతరాలయ దర్శనం ఏర్పాటుచేసారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండి తులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలను అందించారు.ఏర్పాట్లను ఎఇఒ సతీష్‌మాలిక్ పర్యవేక్షించారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.DB/PA TO EE/12/Tender/R&B/MBNR/2022-23, తేది: 07.01.2023.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) MBNR N0.DB/PA TO EE/12/ Tender/R&B/MBNR/2022-23, తేది: 07.01.2023 ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో తొమ్మిది (09) పనులకు టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరుదారులు టెండర్లను https://telangana.gov.in నుండి 07.01.2023న సా.5.00 గం.ల నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేది: 18.01.2023న మ.3.30 గం.లు.
సం/- జిల్లా రోడ్లు & రహదారుల అధికారి, మహబూబ్‌నగర్
DIPR.No.3154-DP/CL/Advt/1/2022-23, తేది: 13.01.2023

వార్త

తమ నాలుకలను అదుపులో పెట్టుకోగలిగితే, చాలా మంది ప్రజలు జనాన్ని పాలించగలరు.

-జార్జి డి.ప్రెంటిస్

# కాలుష్య ప్రమాద ఘంటికలు!

కాలుష్య నివారణకు పాలకులు ఆచరణ యోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను జటిలం చేస్తున్నారు. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. కోట్లాది మంది ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. కాలుష్య నియంత్రణకు నిర్మాణాత్మకమైన, పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని పాలకులు ఎంతగా చెప్తున్నా అంతకు రెట్టింపు స్థాయిలో కాలుష్యమేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా నగరాల పరిస్థితి రోజురోజుకు ఆందోళనకరంగా తయారవుతున్నది. అదుపు తప్పిన వాయుకాలుష్యంతో దేశ రాజధాని ఢిల్లీనగరం విలవిల్లాడుతున్నది. చలిమంచు తోడుకావడంతో పరిస్థితి మరింతగా విషమిస్తున్నది. కంటి చూపుమేర ఏముందో కానరానంత దట్టంగా అలుముకొన్న వాయుకాలుష్యం కారణంగా ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ కాలుష్యం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. వాయుకాలుష్యంవల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా దాదాపుతొంభై లక్షల వరకు అర్థాంతర మరణాలు చోటుచేసుకుంటున్నట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. గతయేడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజారోగ్యపరిరక్షణ కోసం వాయునాణ్యత ప్రమాణాలకు సంబంధించి నిర్దిష్టమైన నివేదికను విడుదల చేసింది. వృద్ధులు, గర్భిణీలు, పిల్లలపై మరింత ప్రభావం చూపే అవకాశం ఉంది. ఘనపుమీటరుకు ఐదు మైక్రోగ్రాములలోపు మాత్రమే పీఎం-2.5 గాఢత ఉండాలన్నది ప్రపంచ ఆరోగ్యసంస్థ నిర్ణయించిన ప్రమాణం. నాణ్యమైన గాలి లభించకపోవడం పర్యావరణ సమస్య మాత్రమే కాదు, నిగూఢంగా మరెన్నో కారణాలు దాగి ఉన్నాయి. గ్రీన్‌పీస్ సంస్థ అధ్యయనం ప్రకారం థాయిలాండ్, టర్కీ, దక్షిణాఫ్రికా, కొలంబియా, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా తదితర దేశాల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన దానికంటే అత్యంత తక్కువగా వాయు నాణ్యత ఉన్న ప్రాంతాల్లో ప్రజలు జీవిస్తున్నారని ఆ అధ్యయనంలో బయటపడింది. అన్నింటికంటే ఆందోళన కలిగించే అంశం ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల కంటే దాదాపు ఐదురెట్లు ఎక్కువ కాలుష్యంతో భారత్ అగ్రస్థానంలో ఉంది. ఇక రాజధాని ఢిల్లీ ప్రతి శీతాకాలంలో కాలుష్యకోరల్లో చిక్కుకుంటూనే ఉంది. ఇందుకు పొరుగునున్న పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో పంటవ్యర్థాలను దగ్ధం చేయడం ఒక కారణం అవుతున్నది. ఆ మంటల నుండి వెలువడే కాలుష్యకణాల పొగ ఢిల్లీని కమ్మేస్తున్నాయి. అయితే ప్రభుత్వం చేపడుతున్న కొన్ని చర్యల కారణంగా కొంతమేరకు తగ్గినా ఆశించిన స్థాయిలో నియంత్రించలేకపోతున్నారు. పంజాబ్, హర్యానాలో వరి ప్రధానం అంటారు. ఒక పంజాబ్‌లోనే దాదాపు డెబ్భై లక్షల ఎకరాలకుపైగా వరి పండిస్తున్నారు. పంటకోతల అనంతరం భారీ మొత్తంలో వరిగడ్డి పొలాల్లో పోగవుతుంది. అది రైతులకు భారంగా మారుతున్నది. దానిని తొలగిస్తే కానీ తదుపరి పంటకు సిద్ధంకాదు. దీంతో ఆ పొలాల్లోనే వ్యర్థాలను దగ్ధం చేస్తున్నారు. ఆ మంటలతో పొగతోపాటుహానికర వాయువులు కార్బన్ మోనాక్సైడ్, మిథేన్ వంటివి విడుదలవుతున్నాయి. ఈ వ్యర్థాలను తొలగించేందుకు యంత్రాలు అందుబాటులోకి వచ్చినా వాటికి అయ్యే ఖర్చు అన్నదాతలకు భారంగా ఉంది. భారత్‌లో మూడువంతులకుపైగా నగరాలు, పట్టణాల్లో వాయునాణ్యతకు తూట్లు పడ్డట్లు కేంద్ర కాలుష్యమండలి ఏనాడో నిర్ధారించింది. హైదరా బాద్‌లో పరిస్థితి కూడా ఆందోళనకరంగా తయారవుతున్నది. పర్యావరణం, నీటి, గాలి నాణ్యత వాతావరణంలో మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్తనిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఒక సర్వేలో వాయు కాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తుందనే విషయం వెలుగు చూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు బయట పడింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయు కాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చే గాలిలో ధూళి కణాలు అత్యధికంగా ఉన్నట్లు వెలుగు చూసింది. దీనికి తోడు వాహన కాలుష్యం పరిమితులు దాటి పెరిగిపోతున్నది. నగరాల శివారుల్లో ఉన్న పరిశ్రమలు గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. దాదాపు ఐదు దశాబ్దాలుగా కొన సాగుతున్న అటు మూసీ, ఇటు హుస్సేన్‌సాగర్ ప్రక్షాళన ఇంకా ఒక కొలిక్కిరాలేదని చెప్పొచ్చు. ఇప్పటికీ కొన్ని పరిశ్రమలు మూసీలో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు పర్యావరణానికి ప్రమాదంగా పరిణమిస్తున్నాయి. ఒకనాడు తాగు నీరు అందించిన అనేక నీటి వనరులు ఇప్పుడు పూర్తి స్థాయిలో కాలుష్యకాసారాలుగా మారి వెదజల్లుతున్న దుర్వాసనలు చుట్టుపక్కల ప్రాంతాల వారికి కలిగిస్తున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఇక వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. చట్టాల మీద చట్టాలు తెస్తున్నారు, సవరణలు చేస్తున్నారు. అయినా ఆశించిన మేరకు ప్రయోజనం చేకూరడం లేదు. ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్న ఈ వాయుకాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలు ప్రకటించి అమలు చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

మహాత్ములు సంపద కలిగినప్పుడు వికసించిన తామరపువ్వులా ఉంటారు. ఆపదలను ఎదుర్కొనేటప్పుడు పెద్ద గండశిలవలె ధైర్యం చెడక ఉందురు.



భర్తృహరి

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

## ప్రజావాక్కు



### క్షీణిస్తున్న ఉపాధి

దేశంలో తాజాగణాంకాల ప్రకారం నిరుద్యోగిత అత్యల్పస్థాయికి 8.3శాతానికి చేరుకోవడం ఆందోళనకర పరిణామం. ముఖ్యంగా గ్రామాలలో నిరుద్యోగిత తగ్గడం గ్రామీణ భారత వికాసంపై ప్రభుత్వాలఅశ్రద్ధను తేటతెల్లంచేస్తోంది. కొత్త ఉద్యోగాల కల్పన అటుంచి సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాల కారణంగా పదుల లక్షలసంఖ్యలో ఉద్యోగాలు కోల్పోయినస్థితిని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తేటతెల్లం చేసింది. 2013-2021 మధ్య మహిళా శ్రామిక శక్తి 36 నుండి9.24 శాతానికి దిగజారడంమరొక ఆందోళనకర పరిణా మం.గత రెండుసంవత్సరాలలో తయారీ రంగం, పారిశ్రామిక ఉత్పత్తి, వ్యవసాయం, వినిమయ వస్తూత్పత్తి ఇలా దాదాపుగా అన్ని రంగాలలో ప్రగతి క్షీణించింది. మన జిడిపి బంగ్లాదేశ్ కంటె తగ్గిపోయింది.ప్రపంచంలో ఆర్థికమాంద్యం అగ్రదేశాల నే అతలాకుతలం చేస్తుండగా ఆ ప్రమాదం ఇప్పుడు భారత్‌ను కూడా తాకబోతోందని, ఈ నేపథ్యంలో నిరుద్యోగిత మరింత క్షీణించ వచ్చునని నివేదికపట్ల ప్రభుత్వాలు అప్రమత్తం కావాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### చలితో ఉక్కిరిబిక్కిరి

**చలి తీవ్రత** పెరగడంతో చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడేవారు తీవ్రంగాఇబ్బంది పడుతున్నారు.జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్స్‌తో చాలామంది ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. చలి బారి నుండి కాపాడుకునేందుకు అనేక తంటాలు పడుతున్నారు. ఉదయంపూట ఆఫీసులకు, డ్యూటీలకు వెళ్లేవారు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు.చలివల్ల కలిగే దుష్ప్రభావాలు, అనారోగ్యాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య ఆరోగ్యశాఖ తగిన సూచనలు చేయాలి.

-తోట యోగేందర్, నల్గొండ జిల్లా

### కౌలు రైతుకు రైతుబంధు ఇవ్వాలి

**అన్నదాతలకు** రైతుబంధు, బీమా అందిస్తూ తెలంగాణ సర్కారు దేశంలో ఆదర్శంగా నిలుస్తోంది. బంధుబీమాతో రైతాంగ సంక్షేమానికి, వ్యవసాయ ప్రగతికి సిఎం కెసిఆర్ బాటలు వేస్తున్నారు. ఈ రైతుబంధును కౌలు రైతులకు వర్తింపచేయకపోవడం మాత్రం బాధాకరం. వీళ్లందరికి బంధు, బీమా సైతం అందించేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి. అసలు రైతుల మాదిరిగానే వీరూ పెట్టుబడి పెట్టి,కౌలుచెల్లిస్తూ సాగు చేస్తున్నారు. దిగుబడిలో లాభనష్టాలు భరిస్తున్నారు. రెండు విధాల వ్యయం వెచ్చిస్తున్నా పెట్టుబడి సాయానికి నోచుకోవడం లేదు.

-టి. గణేష్, యాదాద్రిజిల్లా

### మంచినీళ్ల వ్యాపారం పేరిట అక్రమ దందా

**రాష్ట్రంలో** మినరల్‌వాటర్ పేరిటకోట్ల రూపాయల అక్రమ వ్యాపారంమూడుపువ్వులు ఆరుకాయలుగాసాగుతుంది. పల్లెలు, పట్టణాలు,నగరాలలో గుర్తింపులేని వాటర్ ప్లాంట్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్ల వ్యాపారం నడుస్తుంది. అధికారులు కూడా మామూళ్లకి ఆశపడి ఈ వాటర్ ప్లాంట్‌లవైపు చూడడం లేదు. ఒక్కో వాటర్ క్యాన్‌కి రూ.20 నుండి రూ.30 వరకు వసూల్ చేయడం జరుగుతుంది. మినరల్ నీళ్లు తాగడం వల్ల కీళ్ల నొప్పులు, అనారోగ్యం బారినపడుతున్నారు. వాటర్ క్యాన్‌లను శుభ్రంచేయకపోవడం వల్ల అడుగుభాగంలో నాచు లాంటి పచ్చని పదార్థం పేరుకుపోయి ఆ నీళ్ల ప్రజలు తాగడానికి వాడడం వలన విరోచనాలు కావడం జరుగుతుంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సరిహద్దు వివాదం

**నవంబరు** నెలలో అట్టుడికిన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదం మళ్లీ రాజుకుంటుండడం బాధాకరం. కర్ణాటకలోని బెళగావి, బీదర్ తదితర ఐదు నగరాలను, 865 గ్రామాలను తమ భూభాగంలో కలపాలంటూ ఈ నెల 27వ తేదీన మహారాష్ట్ర శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసి ఆ ప్రతిని కేంద్ర ప్రభుత్వానికి పంపింది. వెనువెంటనే కర్ణాటక అసెంబ్లీ కూడా తమ ప్రయోజనాలను కాపాడాలని, మహారాష్ట్ర అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని పరిశీలించరాదంటూ పై తీర్మానం చేసిన ప్రతిని కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపింది. దానితో ఇరు రాష్ట్రాలమధ్య సరిహద్దు చిచ్చుమరోకసారి రగిలింది.ఒక రాష్ట్రానికి చెందిన బస్సులను,వాహనాలను మరొకరు ధ్వంసం చేయడమో లేక తగులబెట్టడమో, వాటిని సరిహద్దుల దగ్గర గంటల తరబడి చెకింగ్ పేరిట ఆపివేయడమో చేస్తుండడం వలన ఇక రాష్ట్రం నుండి మరొకరాష్ట్రానికి ప్రయాణం చేసే ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు. తక్షణం కల్పించుకొని ఈ వివాదానికి స్వస్తి పలకాలని కర్ణాటక ప్రభుత్వం చేసిన విజ్ఞప్తులను కేంద్రం పరిగణించకపోవడం దురదృష్టకరం.

-సి. సాయి, శ్రీకాకుళం

### సామాజిక కార్యకర్తలకు ప్రోత్సాహకాలు

**తెలంగాణ** రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోని వివిధ స్థాయిలలోని, వివిధరంగాలలో సామాజిక సేవ చేస్తున్న మండల, జిల్లా,రాష్ట్రస్థాయిలో వారినిగుర్తించి జనవరి 16 గణతంత్ర దినోత్సవంసందర్భంగా,అలాగే ఆగస్టు15రోజున ప్రత్యేకంగా ప్రశంస పత్రంతోసన్మానించి నేటితరం ప్రజలకు స్ఫూర్తిగా ఉండేవిధంగా చూడాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అన్నదాతలకిది కాంతిలేని సంక్రాంతి

భారతీయ ఆత్మ గ్రామసీమల్లో ఉందన్న మహాత్ముని మాటల్లోని సత్యాన్ని పాలకులు గుర్తించాలి. అది గుర్తించిన నాడు రైతు సమస్యలు పరిష్కారం అవుతాయి. ఆరు దశాబ్దాల క్రితం ప్రముఖ సినీకవి కొసరాజు 'కల్లాకపటం కాననివాడా, లోకంపోకడ తెలియనివాడా...అంటూ రైతులను ఉద్దేశించి పాటరాస్తూ 'పల్లెటూళ్లలో చెల్లనివాళ్లు, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు, ప్రజాసేవ అని అరిచేవాళ్లు, ఓట్లు గుంజి నిను మరిచేవాళ్లు, పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లు, నీవే దిక్కని వత్తురుపదవోయ్.. రోజులు మారాయి' అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ స్థితి వచ్చేరోజు, ఆ రోజులు మారే రోజు ఆ కవి కల నిజమయ్యేరోజు ఎప్పుడు వస్తుందో ఏమో? ఆనాడే పల్లె సీమల్లో సంక్రాంతి కాంతులు వెల్లివిరుస్తాయి.

దామెర్ల సాయిబాబ

'మేమందరం క్షేమంగా ఉన్నాం, మీరంతాక్షేమంగా ఉన్నారని తలుస్తాం అంటూ ఉత్తరం రాయడం ఆరంభిస్తాం. ఏ భాషలో రాసినా అదే సంప్రదాయంతో ఆరంభిస్తాం. కానీ ఇంటిల్లిపాది రోగాలబారిన పడి సకలఅవస్థలు పడుతున్నా, లేవలేని స్థితిలో కుటుంబ సభ్యులు మంచానికి అతుక్కుపోయి ఉన్నా ఉత్తరం మాత్రం క్షేమంగా ఉన్నామని ప్రారంభించడం ఆనవాయితీ. ఆ తర్వాత నాన్నకు కరోనా, నానమ్మ జారిపడి కాలి విరిగింది, అమ్మకు ఆస్తమా ఎక్కువైంది మంచం మీదనే ఉంది ఇలా ఒక్కొక్కరు ఎలాంటి వ్యాధితో బాధపడుతున్నారో వివరిస్తారు. ఆ ఉత్తరం ఆసాంతం చదివితే ఆఇంట్లో ఎవరూ ఆరోగ్యంగా లేరని అర్థమవుతుంది.అయినా క్షేమం మాటలతోనే ప్రారంభిస్తారు. మనకు అనాదిగా వస్తున్న ఆచారం, సంప్రదాయం ఇది. మన పండుగల శుభాకాంక్షలు అలాంటి పరిస్థితికి అద్దంపడుతున్నాయేమోననిపిస్తున్నది. ముఖ్యంగా అన్నదాతల విషయంలో మాత్రం మరో వాదనకు తావులేకుండాపోతున్నది. సకల సౌకర్యాలతో అష్ట లక్ష్ములతో తులతూగాలని శుభాకాంక్షలు అందచేసుకుంటూ పండుగలు జరుపుకుంటుంటాం. జరుపుకోవాలి కూడా. కానీ మనసులో గంపెడు దుఃఖాన్ని దిగమింగుకుంటూ కష్టాలఊబి నుంచి బయట పడలేక సకల అవస్థలుపడుతూ అగమ్యగోచరంగా ఉన్న పరిస్థితులను అనుభవిస్తూ ఆనందంగా గడపడం అందరివల్ల సాధ్యమయ్యే పనేనా అనేదేప్రశ్న. వాస్తవానికి పండుగలు సమాజానికి జీవనాధారం వంటివి.అవి నూతన ఉత్తేజాన్ని ఇస్తాయనే విషయాన్ని కూడా కాదనలేం.అందులో సంక్రాంతి దేశమంతా వేర్వేరు పేర్లతో చేసుకుంటున్నా తెలుగువారికి పెద్దపండగే కాదు పెద్దల పండుగ కూడా. తమ పెద్దలనుస్మరించుకుని గత స్మృతులు గుర్తుతెచ్చుకొని బంధుమిత్రులతో ఆనందంగా గడిపే పండుగఇది. అన్ని పండుగల కంటే విశిష్టత ఈ పండుగకు ఎక్కువగానే ఉంది. అన్నింటికంటే మించి పల్లె సీమలకు ముఖ్యంగా రైతుల జీవనంతో ఈ పండుగ ముడిపడి ఉందనేది వాస్తవం.అందుకే నగరాలు, పట్టణాల్లో ఉండే వారు ఈ పండుగకు ఎక్కువసంఖ్యలో గ్రామాలకు చేరుకుంటారు. గ్రామీణ వాతావరణంలో మునిగి తేలుతూ ఆనందంతోగడపాలని అభిలషిస్తారు. ఈ పండుగను ఎంత బాగా జరుపుకుంటున్నారనే దాన్నిబట్టే వ్యవసాయరంగం అదే జీవనాధారంగా పల్లెసీమల్లో ఉన్న రైతుల పరిస్థితినిఅంచనా వేసుకోవచ్చు. ప్రస్తుతం దేశంలో రైతుల పరిస్థితి అంత ఆనందకరంగా లేదు. కొన్నేళ్లుగా సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న హరితవిప్లవమని పాలకులు ప్రకటనలు చేస్తున్నా,కోట్లాది రూపాయలు వ్యవసాయరంగానికి కేటాయిస్తున్నా, రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పాలకులు పదేపదే చెబుతున్నా నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లు రైతుల పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నది. ఆందోళనకరంగా తయారవుతున్నది.అతివృష్టి, అనావృష్టితో రైతులు విలవిల్లాడిపోతున్నారు. దేశంలో రైతుల బలవన్మరణాలు నిత్యకృత్యమైపోయాయి. తమ కుటుంబాలను అనాథలుగా మిగులుస్తున్నారు. ఈపాపం అంతా గతప్రభుత్వాలదేనని ప్రస్తుత పాలకులు వక్కాణిస్తున్నారు. వాస్తవంగా చూసినా గత రెండుమూడు దశాబ్దాలుగా వ్యవసాయ రంగాన్ని పాలకులు నిర్లక్ష్యంచేసిన మాట వాస్తవమే. పొరుగునున్న చైనా,కొరియా,జపాన్‌లు వంటి దేశాలు వ్యవసాయ రంగంలో నూతన పరిశోధనల ద్వారా పంటల దిగుబడిని పెంచడమే కాక వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపకంగా మార్చుకుంటే మనదేశంలో మాత్రం పరిశోధనలను పాడుపెట్టి ముప్పైనలభై సంవత్సరాల క్రితంనాటి పాత వంగడాలతో కాలం గడుపుతున్నారు. నీటి యాజమాన్య పద్ధతిలో ఆధునీకరణ లేదు. ఎరువులు, పురుగు మందులు వాడకంలో మెలుకువలు కనిపెట్టి రైతులకు సమాచారం అందించి, అవగాహన పెంచలేకపోతున్నారు. మార్కెటింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. అవసరం మేరకు గోడౌన్‌లు, శీతల గిడ్డంగులు లేవు. ఏ సమయంలో ఏ పంటకు గిట్టుబాటు ధర వస్తుందో ముందుగా చెప్పే యంత్రాంగం లేదు. దళారులకు ఉన్న అవగాహన ముందు పాలకులకు ఆలోచన కూడా లేదేమోననిపిస్తున్నది. దళారులు రాబోయే కాలంలో ఏయే పంటలకు డిమాండ్ ఉంటుంది,వేటికి ఉండదు లాంటివి ముందుగా అంచనా వేసుకొని నిల్వలు చేసుకుంటున్నారు. వారి అంచనాల ప్రకారం డిమాండ్ పెరగగానే,వాటిని మార్కెట్లోకిదించి రేట్లు ఇష్టానుసారంగా పెంచుకోవడం అనవాయితీగా మారిపోయింది. ఇలాంటి కారణాలతో వ్యవసాయం గిట్టుబాటుకాని వ్యాపకంగా మారిపోయింది. రైతులకు అదితప్పమరో వ్యాపకంలేదు,రాదు, తెలియదు.

## ఒక్క మాట

దీనికి తోడు ఒకపక్క ప్రకృతి వైపరీత్యాలు,అయితే అనావృష్టి, లేకుంటే అతివృష్టి అన్నట్లుగా ప్రకృతి అన్నదాతలపై పగబట్టి వ్యవహరిస్తున్నది.ఇంకొకపక్క వ్యవసాయరంగంలో ఏనాటి నుంచో కొనసాగుతున్న పాతపద్ధతుల కారణంగా పంటలునష్టపోతున్నారు. ఖర్చుపెరిగి, రాబడి తగ్గి అప్పులపాలైపోతున్నారు. వ్యవసాయం లాభసాటిగా ఉంటే ఒకయేడాది నష్టంవచ్చినా తట్టుకోగలరు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఎంత పండిస్తే అంత నష్టం వచ్చే పరిస్థితుల్లో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. దేశ ఆర్థికవ్యవస్థకు వ్యవసాయరంగం వెన్నుముకలాంటిది.ఆహార భద్రత కల్పించడంలోనూ, ఎగుమతుల ద్వారా విదేశీమారక ద్రవ్యం ఆర్జనలో, పరిశ్రమలకు ముడిపదార్థాలు సమకూర్చడంలో గ్రామీణ ఆర్థికవ్యవస్థను పటిష్టపరచడంలో వ్యవసాయరంగానిదే కీలకపాత్ర. అలాంటి వ్యవసాయరంగం నేడుసంక్షోభంలో కూరుకుపోతున్నది. ఈకష్టాల నుంచి రైతులను గట్టెక్కించేందుకు అన్నదాతల ఆదాయాన్ని 2022-2023నాటికి రెట్టింపు చేయాలని కేంద్రం సంకల్పించింది. అందుకోసం ఏడు అంశాలను రూపొందించింది. అశోక్ దాల్వాయి నేతృత్వంలో కమిటీని నియమించింది. 2015-16లో నమోదు అయిన రైతులవార్షిక ఆదాయం తొంభైఆరువేల నుంచి 2022-23 నాటికి ఒకలక్షా తొంభైరెండువేలకుపైగా పెంచడమే లక్ష్యంగా కమిటీ విధివిధానాలు రూపొందించింది. రెట్టింపు ఏమోకానీ ఈ ఐదేళ్లలో రైతులఆదాయం అంతకంతకు తగ్గిపోయింది,పోతున్నది. ఈ ఖరీఫ్ సీజన్‌లో కూడా వర్షాలు అనుకూలంగా సకాలంలో కురిసినా, దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాలు అదనంగా సాగు అయినా దిగుబడులు మాత్రం అంతంతమాత్రమే వచ్చాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో వరి రైతులకు దిగుబడులు భారీగా తగ్గిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో గతంలో ఎకరాకు నలభైబస్తాల వరకు దిగుబడి వచ్చే ధాన్యం నేడు ఇరవై, ఇరవైఐదు బస్తాలకు పడిపోయింది. ఇందుకు వాతావరణం అనుకూలించకపోవడమే కారణమని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇక చీడపీడలు పంటలను నాశనం చేస్తున్నాయి. ఏ క్రిమిసంహారక మందులు నాణ్యమైనవో, నాసిరకమో, నకిలీవో తెలియని విచిత్ర పరిస్థితి. వ్యవస్థాగతమై వర్ధిల్లుతున్న దారుణ అలసత్వం,అవినీతి,అన్నదాత భవిష్యత్తుకు సమాధి కడుతున్నాయి. ఇంకొక పక్క గిట్టుబాటుధర లేక, అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్నట్లుగా తయారైంది. ఇక పాలకులు గొప్పగా చెప్పుకునే ఉపాధి హామీ పథకం గ్రామీణ రంగానికి ఎంతమేలు చేసిందేమోకానీ దళారులకు, కొందరి అధికారులకు,ఇంకొందరి రాజకీయ నాయకులకు కల్పతరువుగామారింది. వీటన్నింటిమించి వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపింది, చూపుతున్నది.కూలీల కొరతతో అన్ని వసతులు ఉండి దేశవ్యాప్తంగా లక్షలాది ఎకరాలు బీడుభూములుగా మారుతున్నాయి. ఎంతో మంది రైతులు వ్యవసాయాన్నితగ్గించుకుంటున్నారు. మరికొందరు రైతులు కాడి కిందపెడుతున్నారు.మరో జీవనాధారంలేక,చేతరాక, ధైర్యం చాలనివారు మాత్రం గత్యంతరం లేనిపరిస్థితుల్లోమాత్రమే వ్యవసాయం కొనసాగిస్తున్నారు. ఆత్మాభిమానం చంపుకోలేక, ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎవరెన్ని చెప్పినా, ఎన్ని కమిటీలు వేసినా, మరెన్ని సిఫారసులు చేసినా పాలకులు ఎంత నమ్మబలుకుతున్నా అన్నదాతల మృత్యుఘోష ఆగడంలేదు. అటు ఆత్మహత్యలు ఇటు రానురాను వ్యవసాయాన్ని వదిలిపెట్టేవారి సంఖ్య పెరగడం ఆందోళన కలిగించే అంశం. ఇది నానాటికి పెరిగి వ్యవసాయం ఆగిపోయే రోజువస్తే దేశానికి ఇంతకంటే ప్రమాదకర పరిస్థితి ఇంకొకటి ఉందా అనిపిస్తుంది. ఇంతటి దుస్థితిలో వ్యవసాయరంగం ఉంటే రైతులు రకరకాల కష్టాలఊబిలో కూరుకుపోతుంటే వారి ముఖాల్లో సంక్రాంతి కాంతి ఎలా వెల్లివిరుస్తుంది? రైతులకు సంబంధించినంత వరకు ఇది కాంతిలేని సంక్రాంతి. వారి మనసులో నుండి ఆనందోత్సవాలు వెల్లివిరిసిన నాడే నిజమైన సంక్రాంతి. ఆనాడే వారు ఆడుతూ, పాడుతూ ఆనందిస్తారు. వారి పాదాలు ఆనంద నృత్యాలు చేస్తాయి. అంతవరకు ఉత్తరాల్లోని క్షేమంలాగానే శుభాకాంక్షలు కొనసాగుతాయి.చివరిగా ఒక్కమాట భారతీయ ఆత్మ గ్రామసీమల్లో ఉందన్న మహాత్ముని మాటల్లోని సత్యాన్ని పాలకులు గుర్తించాలి. అది గుర్తించిన నాడు రైతు సమస్యలు పరిష్కారం అవుతాయి. ఆరు దశాబ్దాల క్రితం ప్రముఖ సినీకవి కొసరాజు 'కల్లాకపటం కాననివాడా, లోకంపోకడ తెలియనివాడా...అంటూ రైతులను ఉద్దేశించి పాటరాస్తూ 'పల్లెటూళ్లలో చెల్లనివాళ్లు, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు, ప్రజాసేవ అని అరిచేవాళ్లు, ఓట్లు గుంజి నిను మరిచేవాళ్లు, పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లు, నీవే దిక్కని వత్తురుపదవోయ్.. రోజులు మారాయి' అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ స్థితి వచ్చేరోజు, ఆ రోజులు మారే రోజు ఆ కవి కల నిజమయ్యే రోజు ఎప్పుడు వస్తుందో ఏమో? ఆనాడే పల్లె సీమల్లో సంక్రాంతి కాంతులు వెల్లివిరుస్తాయి. ●

# పతనంవైపు పాకిస్థాన్ పయనం

ప్రసాదరావు

ఆసియా ఖండంలో గత సంవత్సరం అన్ని రంగాల్లో వెనుకబాటు పట్టిన దేశంగా శ్రీలంక చరిత్ర పుటల్లో చేరింది. ప్రస్తుతం రాజకీయ సంక్షోభం నుండి బయటపడినా, ఆర్థిక పరిస్థితి మాత్రం అమ్మో?అన్నట్లు ఉన్నది. తాజాగా మన పొరుగుదేశమైన పాకిస్థాన్ ఈ జాబితాలో చేరనుందా?అనే ప్రశ్న కనపడుతుంది. గతసంవత్సరంలో ఎన్నడూ లేనంతగా వరదలు చవిచూసింది. అపార నష్టంతో కూనారిల్లింది. మనలాంటి దేశం చేసే సహాయాన్ని కూడా చేజేతులా జారవిడుచుకున్నది. ఇక ఇమ్రాన్ ఖాన్ నాయకత్వం వద్దుఅని, ప్రస్తుతం షాబాజ్ షరీఫ్ నాయకత్వంలోనే దేశం నడుస్తున్నవేళ, గతంలో ఎన్నడూ లేనంతగా ద్రవ్యోల్బణం, అధికధరలు, నిరుద్యోగం వంటి సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. పొరుగు దేశాలతో ముఖ్యంగా అఫ్ఘానిస్థాన్‌తో వైరం ముదురుతుంది. మనదేశంతో దూరంగా ఉండే ప్రయత్నాలు చేస్తున్నారు.అంతర్జాతీయంగా ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చే పరిస్థితి తగ్గుముఖం పట్టినట్లు గణాంకాలు చెబుతున్నా, ఉగ్రవాదం,ఉగ్రవాదులు పూర్తిగా నివారించలేకపోయారు అనే మాటవాస్తవం. తాజాగా మనదేశ సరిహద్దుల్లో చొరబాట్లు, ఉగ్రవాదులు తరచూ అక్రమంగా ప్రవేశిస్తున్నారు.డ్రోన్స్ ద్వారా తరచూ దాడులకు పాల్పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులను ప్రస్తుత పాక్ పాలకులు నియంత్రించాలి.వర్తక,వాణిజ్యం, పర్యావరణ కాలుష్యం, అధిక రుణాలు వెంటాడుతూనే ఉన్నాయి. పాకిస్థాన్‌లో ఉన్న ప్రస్తుతపరిస్థితులపట్ల ఆదేశ ప్రజలు తీవ్రమైన భయభ్రాంతులకు గురి అవుతున్నట్లు పలు మాధ్యమాల ద్వారా బహిర్గతం అవుతుంది. దీనిలో భాగంగా పాక్ ప్రజలు వలసబాట పడుతున్నారు.ఇటీవలకాలంలో ప్రజలు తమ జీవనోపాధి కోసం ఇతరదేశాలకు వలసలు వెళ్లుతున్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో ప్రజల జీవితాలు దుర్భరం అవుతున్నాయి.తినడానికి తిండిలేని జనం రోజురోజుకు పెరిగిపోతున్నారు. విద్య,వైద్యం అందించేందుకు ప్రభుత్వం వద్ద తగిన నిధులులేవు. విదేశీ మారకద్రవ్య నిల్వలు అట్టడుగు స్థాయికి చేరుకున్నాయి. దీంతో భవిష్యత్తులో పాకిస్థాన్ మరో శ్రీలంకగా మారే అవకాశం కనపడుతుంది అని అంచనా వేస్తున్నారు. రాజకీయ, ఆర్థిక, అస్థిరతల మధ్య దేశం గత కొన్ని సంవత్సరాలుగా కొట్టుమిట్టాడుతోంది. ముఖ్యంగా పాక్ సైనిక పాలనలోతీవ్రంగా నష్టపోతున్నది అని నిర్వివాదాంశం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఐదు సంవత్సరాల పూర్తయినా, ఎక్కువ కాలం పాక్ సైనిక పాలనలో ఉండుట గమనార్హం. దానికితోడు, ఉగ్రవాదం వెంటాడుతూనే ఉంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధదేశాలు నిధులు మంజూరుకు ముందుకు రాకపోవడం, పర్యాటకం పరంగా వెనుకబడుట,పారిశ్రామిక, వ్యవసాయ పరంగా అభివృద్ధి చెందకపోవడం,వివిధరకాల ఆంక్షలు, మహిళలు వెనుకబాటుతనం ఇటువంటి అంశాలు అన్నీయు పాక్‌ను వెంటాడుతున్న సమస్యలు. దీనికంతటికి ప్రధాన కారణం దేశంలో రాజకీయ సుస్థిరత లేకపోవడం. ఇటువంటి పరిస్థితుల్లో నేడు పాకిస్థాన్ అనేకరంగాల్లో అభివృద్ధిలో ఆమడదూరంలో ఉంది. పనిలేక, తిండిలేని స్థితిలో పాక్ ప్రజలు తల్లడిల్లుతున్నారు. పొరుగుదేశాలకు వలసలు వెళ్లుతున్నారు. కొందరైతే తమ సొంత ఇండ్లను,ఆస్తులను సైతం అమ్ముకుని, శాశ్వతంగా ఇతర దేశాలకు వెళ్లడానికి సిద్ధపడుతున్నారు అని పలు నివేదికలు చెబుతున్నాయి. దీనిని బట్టి పాక్‌భవిష్యత్ అంధకారంలో ఉండేటట్లు కనపడుతుంది.ఇకనైనా పాలకులు ఉగ్రవాదానికి, సహకరిస్తున్న సంస్థలపై కఠినచర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు కల్పించాలి.ముఖ్యంగా మూడుపూటలా తిండి దొరికేపరిస్థితి కల్పించాలి.రాజకీయసుస్థిరతకు ప్రాధాన్యత కల్పించాలి. అలాగే డార్క్‌వెబ్ పాక్‌నువెంటాడుతున్న మరో సమస్య. గత పాలకులు అనేకమంది అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. చెప్పేది ఒకటి,చేసేది మరొకటి అనే విధానానికి స్వస్తి చెప్పినప్పుడే పాక్‌మరో ప్రజాస్వామ్య అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చోటు సంపాదించుకుంటుందనేది నిర్వివాదాంశం. ●

# విదేశీ విద్య సామాన్యులకు అందేనా?

జె.జె.సి.పి. బాబూరావు

దేశంలో తొలిసారిగా విదేశీ విశ్వవిద్యాలయాలను నెలకొల్పేందుకు వీలుగా యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యు.జి.సి) భారతదేశంలో ఉన్నత విద్యాసంస్థల ప్రాంగణాల ఏర్పాటు, నిర్వహణ పేరుతో ముసాయిదా నిబంధనలను విడుదల చేయడం విస్మయానికి గురిచేసింది. ఆయా విదేశీ విశ్వ విద్యాలయాలకు అనుమతులు ఇచ్చే దిశగా యుజిసి ఛైర్మన్ శరవేగంగా అడుగులు కదుపుతూ ముసాయిదా ప్రతిపాదనలపై 18వ తేదీలోగా సలహాలు, సూచనలు పంపించాలని పేర్కొనడం అటు విద్యార్థులనే కాకుండా ఇటు అధ్యాపకులు, విద్యా రంగ మేధావులను తీవ్రంగా కలచి వేస్తుంది. జాతీయ విద్యా విధానం 2020 సిఫార్సుల మేరకే విదేశీ విశ్వవిద్యాలయాలను స్వాగతిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.అవి అంతిమంగా సంపన్న వర్గాల లబ్ధికే దోహదపడే విధంగా ఉంటాయని స్థూలంగా అంచనా వేయవచ్చు. దేశీయ విద్యార్థులకు దేశంలోనే అధిక నాణ్యత గల అంతర్జాతీయ విద్యని అందించడం అనే లక్ష్యంతో విదేశీ విశ్వవిద్యాలయాలను స్వాగతిస్తున్నట్లు ఆయన వ్యక్తీకరించడం ఏమాత్రం సహేతుకంగా కనిపించడం లేదు. దేశాన్ని విశ్వ విద్యాకేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ఈ ముసాయిదా ప్రతిపాదనలు రూపొందించినట్లు యుజిసి ఛైర్మన్ పేర్కొన్నారు. అవి యథార్థానికి ఆమడ దూరంలో ఉన్నాయని చాలా స్పష్టంగా అర్థమవుతుంది. వివిధ దేశాలకు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాలు మనదేశంలో విద్యాసంస్థలను ఏర్పాటుచేసే అవకాశం ఉన్ననూ విద్య మరింత వ్యయంతో కూడుకున్నదిగా మారి బలహీనవర్గాలకు అందని ద్రాక్షగా పరిణమించే ప్రమాదాన్ని ఆయన గుర్తించకపోవడం ఏమాత్రం సహేతుకం కాదు. విదేశీ విశ్వవిద్యాలయాలలో ప్రవేశాలు పొందాలనుకునే మనదేశ విద్యార్థులలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారు ఉంటే వారికి వివిధ మార్గాలలో ఆర్థిక సహాయం అందించే విధంగా వెసులుబాటు కల్పిస్తామని వెల్లడించారు. ఇది ఏమాత్రం నమ్మశక్యంగా కనిపించడం లేదు. విదేశాలలో చదువుకోవడానికి మన దేశం నుడి యేటా దాదాపు ఐదు లక్షల మంది విద్యార్థులు వెళుతున్నారని, దేశంలోనే విదేశీ విశ్వవిద్యాలయాలు ఏర్పడితే వారికి నివాస వ్యయం, ట్యూషన్ ఫీజు తగ్గి మరింత తక్కువ ఖర్చుతో వారు కోరుకున్న విదేశీ విద్యని అభ్యసించగలుగుతారు అనే వాదన సహజంగానే ముందుకు వచ్చిననూ మరో రకంగా టాప్ 500 ర్యాంక్‌లలో గల విదేశీ మాతృవిద్యాలయాలలో ఉన్న విద్యాప్రమాణాలు భారతదేశంలో నెలకొల్పబోయే విద్యాసంస్థల్లో ఏ మేరకు సాధించబడతాయో అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగానే



మిగిలిపోగలదు. అంతేకాకుండా ఆయా స్వదేశీ విద్యార్థులు విదేశాలలో చదువుకుంటూనే సంపాదించుకునే అవకాశాలను కూడా కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఒకవైపు అనువైన ఫీజులు అంటూనే మరోవైపు నచ్చిన రీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునే స్వేచ్ఛని ఆయా విదేశీ విశ్వవిద్యాలయాలకు వదిలివేయడం అంటేనే ఫీజులు అత్యధిక స్థాయిలో ఉండబోవచ్చు అనే విషయాన్ని చాలా సులువుగా ప్రాథమికంగా అంచనా వేయవచ్చు. దీనిని బట్టి విదేశీ విద్య మొత్తం కార్పొరేట్ ఆధీనంలో వ్యాపారాత్మకంగా మారబోతుంది అనే విషయం చాలా స్పష్టంగా అర్థమవుతుంది. మొత్తానికి విశ్వవిద్యాలయాల పేరుతో భారతీయ సంపదను విదేశాలకు కొల్లగొట్టడానికి అనువుగా ముసాయిదా ప్రతిపాదనలు ఉండడం విస్తుగొలుపుతుంది. ఫీజుల నిర్మాణం పారదర్శకతని పాటిస్తూ సహేతుకంగా ఉండాలి అనే తూతూ మంత్రపు నిబంధనలు ఉండడం గమనార్హం. ఒకపక్క విదేశీ విశ్వవిద్యాలయాలు స్థాపించే సంస్థలు తాము ప్రారంభించబోయే కోర్సుల ప్రవేశాలకు సంబంధించిన ఫీజుల వివరాలను 60రోజుల ముందే వెల్లడించాలని పేర్కొంటూ మరోపక్క దేశంలో క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్న ఆయా విదేశీ విశ్వ విద్యాలయాలు తమ అడ్మిషన్ ప్రక్రియ, ఫీజుల నిర్మాణం, వారి మాతృక్యాంపస్‌లకు నిధులని స్వదేశానికి పంపించే స్వేచ్ఛని కలిగి ఉంటాయి అని యు.జి.సి ముసాయిదా ప్రతిపాదనలో పేర్కొనడం స్వేచ్ఛా వాణిజ్యానికి దోహదంచేసే విధానానికి బలాన్ని చేకూరుస్తుంది అనే విషయం చాలాస్పష్టంగా తేటతెల్లం అవుతుంది. నిజానికి భారతదేశంలో విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతించేందుకు భారతప్రభుత్వం 1995 నుండి విఫల ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అందుకు సంబంధించి తొలిబిల్లును 1995లో తీసుకురాగా అది పలు కారణాలతో అది ముందుకు కదలలేదు. మళ్లీ 2005-06లోనూ ముసాయిదా చట్టాన్ని తీసుకొచ్చిననూ అది కూడా కేబినెట్ దాకా వెళ్లి అక్కడే ఆగిపోయింది. చివరగా 2010లో యుపిఏ-2 ప్రభుత్వం విదేశీ విద్యాసంస్థల బిల్లుని ప్రవేశపెట్టగా కొన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకించగా అది పార్లమెంట్ ఆమోదాన్ని పొందడంలో విఫలమైనది. విదేశీ విద్యని భారతదేశ విద్యార్థులకు చేరువ చేయడమే ప్రధాన ఉద్దేశ్యమని నూతన విద్యావిధానం మార్గదర్శకాల ప్రకారం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వెల్లడించినప్పటికీ అది ముమ్మాటికీ సంపన్నుల కోసమే దోహదం చేస్తుంది తప్ప సామాన్యులకు ఒరిగేది ఏమీ లేదు. సామాజిక న్యాయం అమలు కానేకాదు. ఆయా విదేశీ విశ్వవిద్యాలయాలు దేశీయ విశ్వవిద్యాలయాలను మరింతగా దెబ్బతీస్తాయి అనడంలో ఏమాత్రం సందేహం లేదు.ఇప్పటికే దేశీయ విశ్వవిద్యాలయాలలో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయి. ఫలితంగా విద్యార్థుల భవిష్యత్తు మరింత ప్రమాదకరంగా మారనుంది. ●

# జోషీమఠ్ శరవేగంగా కుంగిపోతోంది

## 12 రోజుల్లో 5.4 సెంటీమీటర్ల కుంగుబాటు : ఇస్రో నివేదిక

**ఛమోలీ, జనవరి 13:** ఉత్తరాఖండ్‌లోని పర్యాటక ప్రాంతమైన జోషీమఠ్ శరవేగంగా కుంగిపోతోందని తాజాగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో)కు చెందిన నేషనల్ రిమోట్ సెంటర్ నివేదిక వెల్లడించింది. 2022 డిసెంబర్ 27 నుంచి 2023 జనవరి 8 వరకు జోషీమఠ్ నగరంలో భూమి 5.4 సెంటీమీటర్లమేర కుంగినట్లు నివేదిక ఎర్కొంది. ఇందుకు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలను కూడా విడుదల చేసింది. అయితే, గత కొన్ని నెలలుగా జోషీమఠ్ ప్రాంతంలో కుంగుబాటు రేట్ స్వల్పంగానే ఉన్నదని కూడా నివేదిక పేర్కొంది. గతేడాది ఏప్రిల్..నవంబర్ మధ్యలో జోషీమఠ్ 9 సెంటీమీటర్లమేర కుంగినట్లు గుర్తించారు. 2180 మీటర్ల ఎత్తులో జోషీమఠ్..అవులి రహదారిలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్లు ఈ నివేదిక వెల్లడించింది. ఉత్తరాఖండ్‌లోని మరికొన్ని పట్టణాల్లోనూ యేటా భూమి కొంతమేర కుంగిపోతున్నట్లు ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించారు. జోషీమఠ్ చుట్టుపక్కల ప్రాంతాలు యేటా 2.5 అంగుళాలమేర కుంగిపోతున్నట్లు డెహ్రాడూన్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ గుర్తించింది.

జులై 2020 నుంచి మార్చి 2022 వరకు ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించడం ద్వారా అక్కడి లోయ ప్రాంతం మొత్తం మెల్లగా కుంగిపోతున్నట్లు గుర్తించింది. పర్వతాలతో నిండిన ఉత్తరాఖండ్‌లో జోషీమఠ్‌లాంటి పరిస్థితే మరికొన్ని నగరాలు, గ్రామాల్లోనూ ఉంది. పౌరి, ఉత్తరకాశి, బాగేశ్వర్, టిహరి గఢవాల్, రుద్రప్రయాగ్ ఆ జాబితాలో ఉన్నాయి. జోషీమఠ్ పరిస్థితి చూస్తున్న ఆ ప్రాంతాల ప్రజలు కూడా ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు.



# అనిల్ అంబాని డిస్కమ్‌లలో ప్రభుత్వ నామినీలుగా ప్రైవేటు వ్యక్తులు

## వెంటనే తొలగించాలని ఎల్జీ ఆదేశం

**న్యూఢిల్లీ, జనవరి 13:** కేంద్రపాలితప్రాంతంగాను రాజధాని నగరం లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనా అనిల్ అంబానికి ప్రభుత్వపరంగా కాంట్రాక్టుపొందిన డిస్కమ్‌ల బోర్డులనుంచి కొందరుసభ్యులను తొలగించాలని ఆదేశించారు. ఆప్ సభ్యులుగా ఉన్న కొందరిపేర్లనుసూచిస్తూ వారిని వెంటనే తొలగించాలనిసూచించారు. ఆప్ రాజ్యసభ ఎంపి ఎన్‌డి గుప్తా కుమారుడు నవీన్‌గుప్తాతోపాటు జాస్మిన్‌షా, ఉమేష్ త్యాగి, జెఎస్ దేశ్వాల్‌లు ప్రభుత్వ నామినీలుగా అనిల్ అంబాని పవర్ డిస్కమ్ కంపెనీలు బిఆర్‌పిఎల్, బివైపిఎల్‌లలో బోర్డుసభ్యులుగా కొనసాగుతున్నారు. ప్రైవేటు వ్యక్తులను ఆప్ ప్రభుత్వం పవర్‌డిస్కమ్ బోర్డుల్లో నియమించడం అక్రమం చట్టవ్యతిరేకమని వెంటనే వారిస్థానంలో సీనియర్‌ప్రభుత్వ అధికారులను నియమించి భర్తీచేయాలని ఆదేశాలుజారీచేసారు. ప్రైవేటు వ్యక్తులను ప్రభుత్వ నామినీలుగా నియమించడం ఎంతమాత్రం తగదని వెంటనే వారిని తొలగించి వారిస్థానంలో గతంలో నియమించినట్లు ప్రభుత్వ సీనియర్ అధికారులను నియమించాలనిఆదేశించారు. వీరినియామకాలపరంగా ఆప్‌ప్రభుత్వం నిబంధనలు పాటించలేదని, పూర్తిగా ఉల్లంఘించిందని రాజ్‌భవన్ వర్గాలుచెపుతున్నాయి. విచారణ నివేదిక ఆధారంగా వీరిపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపింది. ఢిల్లీ విద్యుత్‌విభాగం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు ఇచ్చిన నివేదికపై గవర్నర్ స్పదించారు. వీరిని సభ్యులుగా నియమించడమేకాకుండా వారికి అనుచిత ఆర్థిక లబ్దిని చేకూర్చారని వీరివల్లనే వేలాదికోట్లు అంబాని డిస్కమ్‌లలోకి వెళ్లాయని, రాష్ట్రప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అయిందని, ఢిల్లీ ప్రభుత్వ అధీనంలోని డిటిఎల్,ఐపిజిసిఎల్, పిపిసిఎల్‌లకు భారీ నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌కు కూడా ఈ సమాచారం అందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వనామినీలుగా విస్తృతాధికారాలతో ఆప్‌ప్రభుత్వం వీరిని నియమించిందని అప్పటి లెఫ్టినెంట్ గవర్నర్ నజీబ్‌జంగ్ అభ్యంతరాలు వ్యక్తిచేసారని, తర్వాత వచ్చిన అనిల్‌బైజాల్‌కూడా అభ్యంతరాలు తెలిపినా ఆప్‌ప్రభుత్వం నియామకాలుచేసిందన్నారు. 2017లోనే సిఎం కేజ్రీవాల్ వీరిని సభ్యులుగా నియమిస్తూచేసిన ప్రతిపాదనలు పంపించారు. అప్పటి ఎల్జీ బైజాల్ కేబినెట్ నిర్ణయం తీసుకోవాలని, ఆ తర్వాతనే తనకు పంపించాలననఅనరు. ఆ తర్వాత కేబినెట్ నిర్ణయం తీసుకుని ఫైలును లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపించడానికి బదులు వారి నియామకాలను ప్రకటించిందని డిస్కమ్‌లబోర్డుల్లో వీరినే నియమించారని గవర్నర్ కార్యాలయం గుర్తించింది. ప్రభుత్వ శ్రేయస్సును పట్టించుకోవాల్సింది పోయి వీరు అనుచిత లబ్దిని పొందారని, అనిల్ అంబాని కంపెనీల్లో నామినీలుగా నియమితులయినా ప్రభుత్వానికి వీరినుంచి లబ్ది ఏమీలేదని ఎల్జీ కార్యాలయం భావించింది.

డిస్కమ్‌ల బకాయిలపై తక్కువ వడ్డీరేట్లు ఇచ్చేందుకు సిఫారసులుచేయడం ఒత్తిడిచేసారని 15నుంచి 18శాతం ఉన్న వడ్డీని 12వాతానికి తగ్గించారని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు 8683.67 కోట్లు నష్టం వాటిల్లినట్లు గవర్నర్‌కు అందించిన నివేదికలో విద్యుత్ శాఖ తెలిపింది. ఈ ప్రైవేటు డిస్కమ్‌లలో ఢిల్లీప్రభుత్వానికి 49శాతం వాటాలున్నాయి. వాటాదారుల ఒప్పందం ప్రకారం ప్రభుత్వ నామినీలు బోర్డులో ఎలాంటి అసంబద్ధమైన ప్రతిపాదన ఉన్నా వీటోసాయంతో తిరస్కరించే అధికారాలుంటాయి. అయితే ఈప్రైవేటు నామినీలు జిఎన్‌సిటిడి సంక్షేమం వదిలి ప్రైవేటు కంపెనీలతో కుమ్మక్కారని డిస్కమ్‌ల ఆర్థిక ఆసక్తులను పరిరక్షించినట్లు నివేదికలో పొందుపరిచారు. అంతేకాకుండా లెఫ్టినెంట్‌గవర్నర్ విజిలెన్స్ డైరెక్టర్‌ను దర్యాప్తుజరిపి లోపాలు, కమీషన్లపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలనికోరింది. వీరివల్ల ఏదైనా క్విడ్‌ప్రోకో జరిగిందేమో విచారించాలనికూడా ఎల్జీ సూచించింది. అలాగే వార్షిక సభ్యసమావేశంలో ఎక్కడయినా ఈ వడ్డీరేట్లపై చర్చలకు వస్తాయనే అనుమానాలు వస్తే వీరు ఆ సమావేశాలకు గైర్హాజరయినట్లు కూడా తేలింది. దీనివల్ల కోరంలేక సమావేశాలు నిలిచిపోయేవి. ఇతర అంబాని నామినేటెడ్ సభ్యులతో ప్రభుత్వ నామినీలు కుమ్మక్కయినట్లు కూడా ఆధారాలను గుర్తించారు. ప్రభుత్వప్రధాన కార్యదర్శి, విద్యుత్‌శాఖ ఇచ్చిననివేదికమేరకు ఆప్‌కేబినెట్ నిర్ణయాలనే ప్రభుత్వం ఉల్లంగించిందని బిఆర్‌పిఎల్, బివైపిఎల్ ఆడిట్లలో కూడా తేలిందని నివేదికలోపొందుపరిచారు.

ప్రతి ఏటా ఈ డిస్కమ్‌లకు విద్యుత్‌సబ్సిడీలు ఢిల్లీప్రభుత్వం చెల్లిస్తోందని, ఎలాంటి ఆడిట్‌కూడా లేకుండా వీరికి మద్దతిచ్చిందని చెల్లింపులు 11,500 కోట్లు మొత్తాన్ని బిఆర్‌పిఎల్, బివైపిఎల్‌కు అనుకూలంగా సెటిల్‌చేసినట్లు సిఎస్ నివేదికలో ఉంది. ఆప్‌ప్రభుత్వం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నేరుగా సబ్సిడీలు ప్రజలకే చెందేవిధానాన్ని ఉల్లంఘించింది. డిబిటిని విస్మరించిందని గుర్తించారు. కిక్‌బ్యాక్స్, కమిషన్లు స్వీకరించడంద్వారా డిస్కమ్‌లకు మద్దతిచ్చినట్లు స్పష్టం అవుతున్నట్లు ప్రధాన కార్యదర్శి, విద్యుత్‌శాఖలు ఎల్జీకి అందచేసిన నివేదికలో వెల్లడించడంతో ఈ నివేదిక ఆధారంగా ఎల్జీ వారిని వెంటనే తొలగించి విచారణ జరిపించాలని ఆదేశించారు.

## యువతిని కారుతో ఈడ్చుకెళ్లిన ఘటనలో 11 మంది పోలీసులను సస్పెండ్ చేసిన కేంద్ర హోంశాఖ

**న్యూఢిల్లీ, జనవరి13:** ఢిల్లీలో జనవరి 1న యువతిని కారుతో ఈడ్చుకెళ్లిన ఘటనకు సంబంధించి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠినచర్యలు తీసుకుంది కేంద్ర హోంశాఖ. మొత్తం 11 మంది పోసులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. డిసిపి స్థాయి అధికారితో పాటు 10 మంది పోలీసులపై వేటు వేసింది. జనవరి 1న ఈ ఘటన జరిగిన రూట్‌లో డ్యూటీ చేసిన అధికారులపై ఈ మేరకు చర్యలకు ఉపక్రమించింది. వీరంతా ఈ రోజు మూడు పోలీస్ కంట్రోల్‌రూం వ్యాన్లు, రెండు పికెట్లలో విధులు నిర్వహించారు. ఢిల్లీ కంఝువాలాలో జనవరి 1న స్కూటీపై వెళుతున్న అంజలి అనే యువతిని కారుతో ఢీకొట్టారు కొందరు యువకులు. మద్యం మత్తులో వాహనాన్ని నడిపారు. అంజలి చక్రాల మధ్య ఇరుక్కున్నా పట్టించుకోకుండా 12 కిలోమీటర్లు కారును అలాగే రోడ్డుపై తిప్పారు. ఈ కిరాతక ఘటనలో యువతి మృతిచెందింది. తెల్లవారుఝామున నడిరోడ్డుపై నగ్నంగా ఆమె మృతదేహం లభ్యమవడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. అయితే అంజలిని 12 కిలోమీటర్లు ఈడ్చుకెళ్లిన రోజు విధుల్లో ఉన్న పోలీసులపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆ రోజు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులను హోంశాఖ సస్పెండ్ చేసింది.



## పాతపింఛన్‌విధానం పునరుద్ధరణకు హెచ్‌పి కేబినెట్ ఆమోదం

### ఎన్నికల్లో మొదటి హామీని నిలబెట్టుకున్న సుఖుసర్కార్

**సిమ్లా, జనవరి 13:** ఎన్నికల హామీని నిలబెట్టుకుంటున్నట్లుగా హిమాచల్‌ప్రదేశ్‌ప్రభుత్వం పాత పింఛన్ విధానం అమలుచేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సిఎం సుఖ్వీందర్‌సింగ్ సుకు ఆధ్వర్యంలో జరిగిన తొలికేబినెట్‌సమావేశంలోనే పాత పింఛన్‌స్కీంను పునరుద్ధరించేందుకు ఆమోదం లభించింది. సుమారు 1.36 లక్షలమంది ఉద్యోగులు, పెన్షనర్లు కొత్తపింఛన్‌స్కీం కింద ఉన్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే ఓపిఎస్‌నే అమలుచేస్తామని తొలి కేబినెట్‌సమావేశంలోనే ఆమోదిస్తామని ప్రకటించింది. అనుకున్నట్లుగానే హిమాచల్‌కాంగ్రెస్‌ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకుంది. ఈరోజు అంటే శుక్రవారంనుంచే ఈ ఓపిఎస్‌ప్రయోజనాలు అందుతాయని, ఇందుకు సంబంధించి నోటిఫికేషన్‌కూడా వెలువడుతుందని సుఖు తెలిపారు. సమావేశం అనంతరం కేబినెట్ వివరాలను ఆయన వివరించారు. మహిళలకు 1500నెలసరి పింఛన్ అందిస్తామని, కేబినెట్‌మంత్రులతో కూడిన సబ్‌కమిటీని ఇందుకోసం ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. చందర్‌కుమార్, ధనిరామ్ శాండిల్, అనిరుద్ధ్‌సింగ్; జగత్‌నేగీలను ఈ కమిటీలో నియమించారు. నెలసరి పింఛన్ పంపిణీకి 30 రోజుల్లోపు పూర్తి నివేదికఅందించాలని ఆయన ఆదేశించారు. అలాగే లక్ష మందికి ఉపాధికల్పనపైనా కమిటీని నియమించారు. ఓపిఎస్ ఈ ఏడాది అమలుద్వారా ప్రభుత్వ ఖజానాపై 8నుంచి 900 కోట్లభారం పడుతుందని వాట్ డీజిల్‌లపై రూ.3 పెంచడంద్వారా ఆర్థికవనరులు పెంపొందించుకోనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సీఎం మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఓట్లకోసం ఓపిఎస్‌ను పునరుద్ధరించలేదని, సామాజికభద్రతను కల్పించాలని, ఉద్యోగులకు ఆత్మగౌరవంనింపాలన్న లక్ష్యంతోనే పునరుద్ధరించినట్లు తెలిపారు. గత బిజెపి ప్రభుత్వం 11 వేల కోట్ల మేర ఉన్న బకాయిలు కూడా ఇవ్వలేదని, వీటిలో 4430 కోట్లు ఉద్యోగులు, 5226 కోట్లు పింఛన్‌దార్లకు వెయ్యికోట్లు కరువు భత్యం బకాయిలు కూడా ఇవ్వలేదన్నారు.

# చైనాలో కొవిడ్ మరో 3 నెలలు

**బీజింగ్, జనవరి 13:** చైనాలో కరోనా వైరస్ విజృంభిస్తోంది. మరో 2-3 నెలల వరకు అక్కడ కొవిడ్ గరిష్టస్థాయి ఉంటుందని అంటువ్యాధుల నిపుణులు అంచనా వేశారు. అలాగే వైద్య సదుపాయాల కొరత ఉన్న, గ్రామీణ ప్రాంతాలకు ఇది వ్యాపిస్తుందని హెచ్చరించారు. ప్రస్తుతం చైనా ప్రజలు కొత్త సంవత్సరం వేడుకల్లో మునిగిపోయారు. దాంతో కోట్లాది మంది ప్రజలు తమ సొంత ప్రాంతాలకు వెళ్తున్నారు. కరోనాకు ముందు వరకు ఈ గ్రేట్ మైగ్రేషన్ కొనసాగింది. అయితే వైరస్ ఆంక్షల కారణంగా మూడేళ్లు ప్రజలు ఈ



ప్రయాణాలకు దూరమయ్యారు. ఇటీవల చైనా ప్రభుత్వం జీరో కొవిడ్ విధానాన్ని ఎత్తివేయడంతో భారీ స్థాయిలో రాకపోకలు ఉంటాయని ఇదివరకే చైనా రవాణా మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఆ దేశ జనాభాలో మూడో వంతుకన్నా ఎక్కువ మంది ఇన్ఫెక్షన్ గరిష్టస్థాయికి చేరుకున్న ప్రాంతాల్లోనే ఉన్నారు. అయితే కరోనా వ్యాప్తిలో తీవ్రదశ ఇంకా ముగియలేదని చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రివెన్షన్‌లో విధులు నిర్వర్తించిన జెంగ్‌గాంగ్ వెల్లడించారు. వైరస్ విషయంలో ఇప్పటి వరకు ప్రాధాన్యత అంతా నగరాలపైనే ఉంది. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలపైన దృష్టిసారించాల్సి ఉంది అని సూచించారు. ఇక కొత్త సంవత్సర ప్రయాణాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది.

కొవిడ్ సమాచారం విషయంలో చైనా పారదర్శకంగా వ్యవహరించడం లేదనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ శ్మశాన వాటికల వద్ద మృతదేహాలు బారురు తీరుతున్న దృశ్యాలు వెలుగులోకి వస్తున్నప్పటికీ, డ్రాగన్ మాత్రం గత నెల రోజులుగా స్వల్ప మరణాలను నివేదిస్తోంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 173, మృతి ఒకరు

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,80,757

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 173కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు, ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,757కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,775మంది కోలుకోగా 2257 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,725కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,883కి చేరగా,79,88,325 మంది వరకు కోలుకున్నారు. 1,48,419మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,088కి చేరింది.అందులో 67,56,180మంది కోలుకున్నారు. 71,569మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,446 చేరింది.అందులో 40,31,950మంది కోలుకున్నారు.

40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,540కి చేరింది. అందులో 35,56,438 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## అటవీ ప్రాంతంలో మహిళా క్రికెటర్ ఆత్మహత్య

**కటక్,జనవరి 13:** రెండురోజులుగా అచూకీ లభించని మహిళాక్రికెటర్ రాజశ్రీస్వెయిన్ కటక్‌జిల్లాలోని అటవీప్రాంతంలో అంతుబట్టని విధంగా చెట్టుకు ఉరివేసుకుని కనిపించింది. ఆచూకీ కనిపించడంలేదని రెండురోజులుగా గాలింపుచేస్తున్న గురుదిఝాతియా పోలీసులు చివరకు ఆమెను కటక్‌జిల్లాలోని అటవీ ప్రాంతంలో చెట్టుకు శవమై వేలాడుతు ఉన్నట్లు గుర్తించారు. 26 ఏళ్ల క్రికెటర్ పూరిజిల్లాలోని రామచండిపోలీస్ పరిధిలోని భువాగావ్ గ్రామానికి చెందిన 26 ఏళ్ల క్రికెటర్ అతాఘర్ అటవీడివిజన్‌లో బ్రహ్మనాబస్త్ అటవీప్రాంతంలో చెట్టుకు వేలాడుతూ కనిపించిందని పోలీసులు గుర్తించారు. కొందరు స్థానికులు ఆప్రాంతంలో కట్టెలు సేకరించేందుకు వెళుతుండగా ఒక స్కూటర్ హెల్మెట్‌ను కూడా అటవీ మార్గంలో గుర్తించారు. వెంటనేమంగల బాగ్‌పోలీసులకు తెలిపారు. పోలీసు అధికారుల బృందం ఆప్రాంతానికి చేరుకుని ఆమెకోసం గాలింపు చేపట్టారు. కటక్ ఎసిపి అమితవ్ మహాపాత్ర మాట్లాడుతూ ఆమె ఆత్మహత్య చేసుకున్నదని, తదుపరి దర్యాప్తుజరుగుతున్నట్లు తెలిపారు. 25 మంది మహిళా క్రికెటర్లలో రాజశ్రీ కూడా ఒక క్రికెటర్‌గా కీలకంగా వ్యవహరించింది. ఒడిశాక్రికెట్ అసోసియేషన్ అభ్యాసం శిక్షణా శిబిరంలో ఆమెకూడా పాల్గొంది. జాతీయ స్థాయి క్రికెట్ టోర్నీకి ఆమె ఎంపికయింది. పుదుచ్చేరిలో ఈటోర్నీ ప్రారంభం కానున్న తరుణంలో ఒకజట్టు సభ్యురాలు అర్థాంతరంగా తనువు చాలించడంపై క్రికెటర్లలో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈనెల 10వ తేదీ ఒడిశా క్రికెట్‌బోరున దజట్టునుప్రకటించింది. ఆజట్టులో రాజశ్రీ పేరులేదు. తర్వాతరోజే ఎంపికైన జట్టు సభ్యులు క్రికెట్ ఫీల్డ్‌కు వెళ్లారు. రాజశ్రీ మాత్రం తండ్రిని కలుసుకు నేందుకువెళుతున్నట్లు చెప్పింది. అయితే ఇంటికి వెళ్లలేదు. ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. ఆమెకోచ్ పుష్పాంజలి బెనర్జీ ఆమె ఆచూకీ తెలియడం లేదని మంగలబాగ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. క్రికెటర్‌సోదరి జయశ్రీ ఒసియ అధికారులపైనే విమర్శలు చేసింది. ఆమె మరణానికి కోచ్ బాధ్యత వహించాలని డిమాండ్‌చేసింది. ఒడిశా టీమ్‌లో తాను ఎంపికకాలేకపోయానని చెప్పి తనకు ఏడుస్తూ ఫోన్‌చేసిందని ఆమె పోలీసులకు వివరించింది.

# ట్రక్కును ఢీకొన్న షిర్డీ బస్సు- 10 మంది మృతి

**ముంబై, జనవరి 13:** మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. షిర్డీ యాత్రికులతో వెళ్తోన్న ఓ బస్సు ట్రక్కును ఢీకొట్టింది. శుక్రవారం ఉదయం చోటు చేసుకున్న ఈ ఘటనలో 10 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, థాణె జిల్లా నుంచి యాత్రికులను తీసుకుని ఓ ప్రైవేట్ లగ్జరీ బస్సు షిర్డీకి 50 మందితో బయల్దేరింది. శుక్రవారం ఉదయం నాసిక్-షిర్డీ హైవేపై ఈ బస్సు ఎదురుగా వస్తున్న ట్రక్కును వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో పది 10 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఏడుగురు మహిళలు, ఇద్దరు చిన్నారులు



ఉన్నారు. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడగా స్థానిక ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. నాసిక్-షిర్డీ హైవేపై జరిగిన బస్సు ప్రమాద ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే తీవ్ర విచారం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షత గాత్రులకు ప్రభుత్వ ఖర్చులతో చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సిఎంఒ ప్రకటించింది. మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## శరద్ యాదవ్ కూతురిని ఓదార్చిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, జనవరి 13:** కేంద్ర మాజీ మంత్రి శరద్‌యాదవ్ తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. 75 ఏళ్ల శరద్‌యాదవ్ గురుగ్రామ్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో కన్నుమూశారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. చాలా కాలంగా ఆయన కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. రెగ్యులర్‌గా డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఆయన మృతి పట్ల రాజకీయ ప్రముఖులు సంతాపాన్ని తెలియజేస్తున్నారు. భారత్ జోడో యాత్రలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆయన నివాసానికి వెళ్లి నివాళి అర్పించారు. శరద్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన కుమార్తెను ఓదార్చారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ ఒకసారి ఇద్దరం కలిసి ప్రయాణించామని, అప్పుడే ఆయనతో తనకు అనుబంధం ఏర్పడిందని చెప్పారు.

## ప్రపంచదేశాల్లో 67.05 కోట్లకు చేరిన వైరస్ కేసులు

### 67.24 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జనవరి 13:** ప్రపంచదేశాల్లో కరోనా మళ్లీ విజృంభిస్తోంది. చైనాతోపాటు పొరుగుననే ఉన్న దేశాలకుసైతం వైరస్ ఉపవేరియంట్లు వ్యాపిస్తున్నాయి. చైనా, బ్రిటన్, అమెరికా, ఇతర అభివృద్ధిచెందిన దేశాలన్నింటికీ ఈ వేరియంట్ల పీడ మరింతగాపెరుగుతోంది. ప్రపంచదేశాల్లో కరోనా కేసులు 67.05 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.24 లక్షలమంది చనిపోయారు. మరో 48,361 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.22 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.38 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.92 లక్షలమంది చనిపోయారు. మరో 7246 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.41 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాలపరంగాచూస్తే మొత్తం 12.24 కోట్లమందికికరోనాసోకి 15.86 లక్షలమందిచనిపోయారు. మరో 10,074 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.70 కోట్లకుపైగా నమోదుకాగా మరో 38.11 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.04 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.19 లక్షలమందిచనిపోయారు. మరో 19,766 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38కోట్ల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.73 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.44 లక్షలమందిచనిపోయారు. మరో 10,316 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.51కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,96,296 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,394 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,47,324 మంది ఇప్పటికాఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందుతూనే ఉన్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.38 కోట్లమందికికరోనాసోకి వారిలో 24,167 మందిచనిపోయారు. రికవరీలు 1.35 కోట్లకుపైగానమోదుకాగా మరో 2,03,941 మందిపరిస్థితి మరింత విషమంగా ఉన్నట్లు తేలింది.

## రాంచి సరిహద్దుల్లో మావోలు, గస్తీబృందాల మధ్య తుపాకులమోత

**రాంచి, జనవరి 13:** మావోయిస్టులు, సెక్యూరిటీ దళాలమధ్య రాంచీ నగర సరిహద్దుల్లో భారీ ఎదురుకాల్పులుజరిగాయి. మావోయిస్టులు కదలికలున్నట్లు సమాచారం అందడంతో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. నిషేధిత తృతీయ సమ్మేళన్ ప్రస్తుతి కమిటీ (టిఎస్‌పిసి)కి చెందిన ఐదుగురుసభ్యులు బుడుము అటవీప్రాంతంలో ఉన్నట్లు సమాచారం అందడంతో వెనువెంటనే గాలింపు ముమ్మరం చేసాయి. ముందురోజు మధ్యాహ్నం 3.30 గంటలనుంచి జరిగిన గాలింపుల్లో ఎదురుపడిన మావోయిస్టులతో గస్తీబృందాలకు మధ్య కాల్పులుచోటుచేసుకున్నాయి.

# జోషిమఠ్ విపత్తు వేళ సుష్మా స్వరాజ్ పాత ప్రసంగం వైరల్

**న్యూఢిల్లీ, జనవరి 13:** ఉత్తరాఖండ్‌లో పర్యాటక క్షేత్రమైన జోషిమఠ్‌లో భూమి కుంగడం పెను విపత్తుకు దారితీస్తోంది. ఇక్కడ భూమి శరవేగంగా కుంగిపోవడంతో వందలాది ఇళ్లకు పగుళ్ల వచ్చి ప్రమాదకరంగా మారుతోంది. ఈ పరిస్థితికి ఎన్‌టిపిసి ప్రాజెక్టు కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే గతంలో ఉత్తరాఖండ్‌లో చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులపై దివంగత నాయకురాలు సుష్మాస్వరాజ్ లోక్‌సభలో చేసిన ప్రసంగం ఇప్పుడు వైరల్‌గా మారింది. 2013 జూన్‌లో ఉత్తరాఖండ్‌లోని కేదార్ నాథ్‌లో భీకర వరదలు సంభవించి అనేక మంది ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. లోక్‌సభ ఎన్నికలకు యేడాది ముందు జరిగిన ఈ ప్రకృతి విలయం అప్పట్లో రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. అప్పట్లో ప్రతిపక్ష హోదాలో ఉన్న బిజెపి ఆ యేడాది సెప్టెంబరులో జరిగిన పార్లమెంటు సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తింది. ఆ సమయంలో సుష్మాస్వరాజ్ ప్రసంగిస్తూ ఉత్తరాఖండ్‌లో అభివృద్ధి పేరుతో ప్రకృతి, పర్యావరణంపై విపరీతమైన దాడులు జరుగుతున్నాయి. దాని ఫలితమే కేదార్‌నాథ్ వరదలు, మనం ఎవరి కోసం అభివృద్ధి చేస్తున్నాం? ఎవరి కోసం మిలియన్-బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తున్నాం? వీటి కారణంగా ఏదో ఒక రోజు ప్రకృతి ఉగ్రరూపం దాల్చి ప్రతిదాన్నీ నాశనం చేస్తుంది. ఈ విలయం తర్వాత కూడా మనం కళ్లు తెరవకపోతే, ఇంకెప్పుడు గ్రహిస్తాం అని అప్పటి యుపిఎ ప్రభుత్వాన్ని నిలదీశారు.



ఇందుకు సంబంధించిన విడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. జోషిమఠ్‌లో గత కొన్ని రోజులుగా భూమి కుంగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తోన్న విషయం విదితమే. భూమి కుంగిపోవడం వల్ల వందలాది ఇళ్లకు పగుళ్ల ఏర్పడ్డాయి. ఇందులో కొన్ని ప్రమాదకర స్థాయికి దిగజారడంతో అధికారులు ప్రజలను అక్కడి నుంచి తరలించి కూల్చివేతలు ప్రారంభించారు.



## భారత్‌లో విలీనం కోసం పిఒకె ప్రజల ర్యాలీలు

### 12 రోజులుగా ముమ్మర కార్యక్రమాలు

**న్యూఢిల్లీ, జనవరి13:** పాక్ ఆక్రమిత కశ్మీర్ (పిఒకె) భారత్‌లో విలీనానికి మద్దతు పెరుగుతోంది. పిఒకెలోని గిల్గిట్ బాల్టిస్థాన్ ప్రజలు తమ ప్రాంతాన్ని భారత్‌లో విలీనం చేయాలనే డిమాండ్‌ను మరింత బలంగా వినిపిస్తున్నారు. ఇందుకోసం వారు నిరంతరం నిరంతరం ర్యాలీలతో పాకిస్థాన్ ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేస్తున్నారు. తమ ప్రాంతం పట్ల పాక్ చూపిస్తున్న వివక్షను వారు ప్రశ్నిస్తున్నారు. కార్గిల్ రోడ్డును తెరిచి భారత్‌లో కేంద్ర పాలిత ప్రాంతం లడఖ్ పరిధిలోని కార్గిల్ జిల్లాలో కలపాలని కోరుతూ నిర్వహించిన భారీ ర్యాలీ వీడియోలు ట్విటర్‌లోకి చేరాయి. ముఖ్యంగా గడిచిన 12 రోజులుగా ఆ ప్రాంతంలో నిరసన ప్రదర్శనలు ముమ్మరంగా సాగుతున్నాయి. గోధుమ, ఇతర ఆహారోత్పత్తులపై సబ్సిడీలను పునరుద్ధరించాలని కోరుతున్నారు. పాకిస్థాన్ ఆర్మీ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు నినాదాలు చేస్తున్నారు. ప్రస్తుతం పాకిస్తాన్ తన చరిత్రలోనే అత్యంత దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటోంది.

ముఖ్యంగా అక్కడి ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోవడంతో ప్రజల జీవన పరిస్థితులు మరింత దిగజారాయి. నిత్యావసరాలను కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది.



చెన్నారెడ్డి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

## గొప్ప పరిపాలనాదక్షుడు మర్రి చెన్నారెడ్డి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జనవరి 13, ప్రభాతవార్త:** గొప్ప పరిపాలనాదక్షుడు, ప్రజలకు అందు బాటులో ఉండే మహానేత, మాజీ సీఎం స్వర్గీయమర్రి చెన్నారెడ్డి అని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. చెన్నారెడ్డి తను అధికారంలో ఉన్న సమయంలో అధికారులు చెప్పినా వినకుండా ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలుతీసుకునే వారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మొదటిసారిగా మాట్లాడిన వ్యక్తి మర్రి చెన్నారెడ్డేనని అన్నారు. మాజీ సీఎం మర్రిచెన్నారెడ్డి 103వ జయంతి వేడుకలు శుక్రవారం ఇందిరాపార్కు మర్రిచెన్నారెడ్డి రాక్‌గార్డెన్‌లో ఆయన సమాధి వద్ద కేంద్ర మంత్రితి జి.కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, మాజీ సీఎం నాదేండ్ల భాస్కరరావు, మాజీ ఎంపిలు కొండా విశ్వేశ్వరరెడ్డి, వివేక్ వెంకటస్వామి, నల్లు ఇంద్రసేనారెడ్డి, మాజీ మంత్రి సమరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి, ఎం.కోదండరెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, కవాడీగూడ కార్పొరేటర్ రచనశ్రీ, బిజెపి మహాంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావుతో పాటు కార్పొరేటర్లు, బిజెపి రాష్ట్ర నేతలు, చెన్నారెడ్డి అభిమానులు, చెన్నారెడ్డి కుటుంబ సభ్యులు హాజరై నివాళులు అర్పించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిమాట్లాడుతూ కొంత మంది మా తండ్రి ఎప్పుడు పోతాడో...తొందరగా పోతే నేను ఎమ్మెల్యేనోమంత్రినో అవుతాని అని అనుకునే వారు ప్రస్తుత సమాజంలో ఉన్నారని, కాని చెన్నారెడ్డి కుటుంబ సభ్యులు అలాకాకుండా చెన్నారెడ్డిని వారసత్వంగా తీసుకుని పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తున్నారని అన్నారు.

డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ పార్టీలతో సంబంధంలేకుండా ఆపదలో ఉన్నవారు ఇంటికి వెళితే ఆదుకునేవారని, గత రాష్ట్రంలో పాత బస్తీలో అల్లర్లు జరిగితే మేము మాపార్టీ తరఫున చెన్నారెడ్డి దగ్గరకు వెళితే మాతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించారన్నారు. కాని నేడు సమస్యలు వస్తే సిఎం, మంత్రులు పట్టించుకోవడం లేదని అన్నారు. మాజీ ఎంపి వివేక్‌వెంకటస్వామి మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి కుటుంబ సభ్యులు మర్రి రవీందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, ఆదిత్యరెడ్డి, పురోవర్‌రెడ్డి, బిజెపి నేతలు, చెన్నారెడ్డి అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



తనను కలిసిన అమెరికా కాన్సల్ జనరల్ జెనిఫర్ లార్సన్‌కు హైదరాబాద్ పోలీసు చరిత్ర పుస్తకాన్ని బహూకరించిన డిజిపి అంజనీకుమార్

## డిజిపి అంజనీకుమార్‌తో అమెరికా కాన్సల్ జనరల్ భేటీ

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** అమెరికా కాన్సులేట్ కాన్సుల్ జనరల్ జెనిఫర్ లార్సన్ డిజిపి అంజనీకుమార్‌తో శుక్రవారం భేటీ అయ్యారు. డిజిపి కార్యాలయంలో డిజిపి అంజనీకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆమె గంటపాటు అనేక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అమెరికా కాన్సులేట్ ప్రాంతీయ భద్రతాధికారి జాసన్ కూడా జెనిఫర్ వెంట ఉన్నారు. ఈ సందర్భంగా జెనిఫర్ లార్సన్‌కు హైదరాబాద్ పోలీసు విభాగం చరిత్రకు సంబంధించిన పుస్తకాన్ని డిజిపి బహూకరించారు.

## సంక్రాంతి సెలవులు ఇవ్వని కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలకు శనివారం నుంచి 16 వరకు సంక్రాంత్రి సెలవులు ప్రకటించినప్పటికీ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులను బలవంతంగా క్యాంపస్‌లలోనే ఉంచి క్లాసులను కొనసాగిస్తోందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని కార్పొరేట్ కాలేజీల బ్రాంచ్‌ల్లో విద్యార్థులను వారి తల్లిదండ్రులు వచ్చి తీసుకెళతామని చెప్పినప్పటికీ వారిని పంపించకుండా బలవంతంగా క్లాసులను నిర్వహిస్తున్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి క్లాసులను కొనసాగిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కామారెడ్డి 'మాస్టర్ ప్లాన్' రగడ.. హెచ్ఆర్సీని ఆశ్రయించిన రైతులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 13:** కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌పై రగడ ఇంకా కొనసాగుతూనే ఉంది. మాస్టర్ ప్లాన్ వివాదంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. ఎవరికీ అన్యాయం జరగకుండా మాస్టర్ ప్లాన్‌ను మారుస్తామని హామీ కూడా ఇచ్చారు. కానీ రైతులు నాయకులను నమ్మడం లేదు. ఇందులో భాగంగానే భాదిత రైతులంతా హైకోర్టును కూడా ఆశ్రయించారు. అయితే తాజాగా కామారెడ్డి మాస్టర్ ప్లాన్ బాధిత రైతులు రాష్ట్ర హెచ్ఆర్సిని ఆశ్రయించారు. కామారెడ్డి కలెక్టర్, పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలపై రైతులు నిరసనలు తెలుపుతుండగా లాఠీచార్జ్ చేశారని ఫిర్యాదు చేశారు. రైతులు తమ హక్కుల కోసం పోరాడుతుంటే ఈ ప్రభుత్వం లాఠీతో అణిచివేయాలని ప్రయత్నించిందని ఆరోపించారు. తమకు పోలీసులు, కోర్టుల్లో న్యాయం జరిగేలా లేదని... అందుకే హెచ్ఆర్సీని ఆశ్రయించినట్లు వెల్లడించారు. అయితే ఈనెల 11న బాధిత రైతుల పిటీషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌పై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

కామారెడ్డి టౌన్ ప్లానింగ్ విషయంలో ఇప్పటికిప్పుడు ఏం కాదని ఉన్నత న్యాయస్థానం పేర్కొంది. హైదరాబాద్, వరంగల్ మాస్టర్ ప్లాన్ల విషయంలో ఏళ్ల తరబడి ఊగిసలాట కొనసాగుతోందని... అనుకున్నవి అనుకున్నట్లు జరిగితే దేశం ఎప్పుడో బాగుపడేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ న్యాయస్థానానికి తెలిపారు. అనంతరం తదుపరి విచారణను ఈనెల 25కి హైకోర్టు వాయిదా వేసింది. మరోవైపు ఇప్పటికే ఈ వివాదంపై స్పందించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే గంప గోవర్దన్ రైతులకు భరోసా నిచ్చారు. మాస్టర్ ప్లాన్‌లో రైతుల భూములు పోవంటూ హామీ ఇచ్చారు. ఓ వైపు వీరి ప్రకటనను స్వాగతిస్తూనే... అప్పుడే ఆందోళన ఆపేదిలేదని రైతు ఐక్యకార్యాచరణ కమిటీ ప్రకటించింది.

ఎట్టి పరిస్థితుల్లో భూములను కోల్పోయే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. ప్రభుత్వం నుంచి జీవో వచ్చేంత వరకు... ఉద్యమం వీడబోమని రైతు జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. అధికారిక ప్రకటన కోసం కర్షకులకు మద్దతుగా... పదవులకు కొందరు రాజీనామా చేస్తున్నట్లు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రకటించారు.

# ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీ

## రాత పరీక్షల తేదీల్లో మార్పులు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** పోలీసు కొలువుల భర్తీల్లో భాగంగా జరుగుతున్న ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీకి సంబంధించిన రాత పరీక్షల తేదీల్లో మార్పులు జరిగాయి. ఈ మేరకు పోలీసు నియామక మండలి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

ఎస్ఐ (ఐటి), ఏఎస్ఐ (ఫింగర్ ప్రింట్స్), కానిస్టేబుల్ (ఐ టి, సివిల్, తత్సమాన పోస్టుల) పరీక్షల తేదీల్లో మార్పులు జరిగాయి. ఈ పరీక్షల సమయంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు సంబంధించిన పరీక్షలు వుండడంతో వీటి తేదీలు మార్చినట్లు నియామక మండలి తెలిపింది.

సివిల్ తత్సమాన కానిస్టేబుల్ పోస్టులతో పాటు రవాణా, అబ్కారీ శాఖ కానిస్టేబుళ్లకు సంబంధించిన జనర ల్ స్టడీస్ విభాగం రాత పరీక్ష ఏప్రిల్ 23వ తేదీన జరగాల్సి వుండగా దీనిని 30వ తేదీకి ఉదయం పది గంటల నుంచి ఒంటి గంట వరకు నిర్వహిస్తారు. కానిస్టేబుల్ (ఐటి, కమ్యూనికేషన్స్) టెక్నికల్ విభాగం పరీక్ష 23వ తేదీ నుంచి 30వ తేదీన మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి ఐదున్నర గంటల వరకు జరుగుతుంది. ఎస్ఐ (ఐటి, కమ్యూనికేషన్స్) టెక్నికల్ విభాగం పరీక్ష 23వ తేదీ నుంచి 30వ తేదీన మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి ఐదున్నర గంటల వరకు జరుగుతుంది.) ఏఎస్ ఐ (ఫింగర్ ప్రింట్స్) టెక్నికల్ పేపర్ పరీక్ష మార్చి 12వ తేదీకి బదులు 11వ తేదీ మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి ఐదున్నర గంటల వరకు జరుగుతుంది. దీంతో పాటు పోలీసు శాఖ రవాణా విభాగంలోని ఎస్ఐ పోస్టులకు సంబంధించిన రాత పరీక్ష మార్చి 26 ఉదయం పది గంటల నుంచి ఒంటి గంట వరకు నిర్వహిస్తారు. ఇదే విభాగంలోని కానిస్టేబుల్ పోస్టులకు ఏప్రిల్ రెండవ తేదీన ఉదయం పది గంటల నుంచి ఒంటి గంట వరకు నిర్వహిస్తారు.

కాగా ఎస్ఐ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి గత ఏడాది ఆగస్టు ఏడవ తేదీన అర్హత పరీక్ష నిర్వహించడం తెలిసిందే. మొత్తం ఆరు లక్షల 61 వేల 198 మంది ఇందుకోసం దరఖాస్తు చేయగా ఆరు లక్షల మూడు వేల 955 మంది (91.34) శాతం హాజరయ్యారు. ఇందులో సివిల్ ఎస్ఐ పరీక్షల 46.80 శాతం, సివిల్ కానిస్టేబుల్ పరీక్షలో 31.40 శాతం, రవాణా కాని స్టేబుల్ పరీక్షలో 44.84 శాతం, అబ్కారీ శాఖ కానిస్టేబుల్ పరీక్షలో 43.65 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. వీరందరికి గత నెలలో దేహదారుఢ్య పరీక్షలతో పాటు క్రీడాంశాల పరీక్షలు నిర్వహించారు. ఇందులో రమారమి 51 శాతానికిపైగా ఉత్తీర్ణత సాధించడం తెలిసిందే.

## గుడిమల్కాపూర్ కార్పొరేటర్ ఆకస్మిక మరణం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి తలసాని పరామర్శ

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జనవరి 13, ప్రభాతవార్త :** బిజెపి గుడిమల్కాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ (59) ఆకస్మికంగా మృతి చెందారు. స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ఉత్సహంగా పాల్గొన్న కరుణాకర్ గురువారం రాత్రి 10:30 గంటలకు ఇంటికి చేరుకున్న అనంతరం భోజనం చేసి ఒక్కసారిగా కుప్పకూలి పోవడంతో కుటుంబసభ్యులు బంజారా హిల్స్‌లోని సిటీ న్యూరో సెంటర్ ఆసుపత్రికి తరలించారు. విషమ పరిస్థితిలో ఉన్న ఆయన చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 11 గంటలకు తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్, రాష్ట్ర పశుసంవర్థక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్, మాజీ ఎమ్మెల్యే చింతల రాంమచంద్రారెడ్డి, మాజీ మేయర్లు బండా కార్తీకరెడ్డి, మాజీద్ హుసేన్ నాయకులు, కార్పొరేటర్లు తదితరులు ఆయన నివాసానికి చేరుకొని భౌతికకాయానికి నివాళులర్పించారు. 2002లో మెహిదీపట్నం డివిజన్ కార్పొరేటర్‌గా పోటీచేసి 9 వేల మెజార్టీతో గెలుపొందారు.



దేవర కరుణాకర్

**నేడు అంత్యక్రియలు**

దేవర కరుణాకర్ అంత్యక్రియలు శనివారం ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి ప్రారంభమై కార్వాన్‌లోని హిందూ స్మశాన వాటికలో ముగుస్తాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ అంత్యక్రియల్లో బారీ ఎత్తున దేవర అభిమానులతోపాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొననున్నారు.

## 28, 29 తేదీల్లో పిఒడబ్ల్యు రాష్ట్ర మూడో మహాసభలు

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 13, ప్రభాతవార్త:** ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మూడో మహాసభలు ఈ నెల 28, 29 తేదీల్లో మహబూబాబాద్‌లో జరగనున్నాయని సంఘం తెలిపింది. స్త్రీ-పురుష సమానత్వాన్ని, అన్ని రంగాల్లో సమ భాగస్వామ్యాన్ని కోరుతూ స్త్రీలపై సాగుతున్న పితృస్వామిక అణిచివేతను, శ్రమ దోపడీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరంతరం పీవోడబ్ల్యూ పోరాడుతున్నదని సంఘం ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం జాతీయ కన్వీనర్ వి.సంధ్య, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం.సరళ, నగర నాయకురాలు జి.భారతి తదితరులు ఈ మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.

# వైద్య, ఆరోగ్య శాఖలోని కాంట్రాక్ట్ ఉద్యోగులు, సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి

### యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో తీర్మానం

### ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్‌డి నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్యన శాఖలోని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఫసియోద్దీన్ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. సమావేశం అనంతరం కాంట్రాక్ట్ ఉద్యోగులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పబ్లిక్‌హెల్త్ డైరక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద నాయక్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య, ఆరోగ్య రంగ ఉద్యోగులు గత 3 సంవత్సరాలుగా కరోనాను అరికట్టడంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పనిచేశారని తెలిపారు. ఈ నేపథ్యం లో వైద్య, ఆరోగ్య శాఖలోని అన్ని కేడర్ల కాంట్రాక్ట్ ఉద్యోగులను యధావిధిగా రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని కేడర్ల ఉద్యోగులకు ప్రమోషన్స్ కల్పించాలన్నారు. ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేసి పనిభారాన్ని తగ్గించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. 2023 జులై 1 నుంచి రావల్సిన రెండవ పీఆర్‌సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. నేషనల్ హెల్త్ మిషన్‌లోని రెండవ ఏఎన్ఎంలు, ఇతర అన్ని కేడర్ల ఉద్యోగులు, డీఎస్సీ కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగులు, యూరోపియన్ ఏఎన్ఎంలు, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు, 104, 108, అర్బన్ హెల్త్ సెంటర్స్, ఆయుష్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతోపాటు రెగ్యులర్ ఉద్యోగులకు కూడా ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు చెల్లించాలన్నారు. సమావేశం అనంతరం పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావుకు సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. అందుకు స్పందించిన శ్రీనివాసరావు తన పరిధిలోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. అనంతరం తమ యూనియన్ రూపొందించిన 2023 క్యాలెండర్‌ను హెల్త్‌డైరక్టర్ శ్రీనివాసరావు ఆవిష్కరించారని తెలిపారు.

## ఎమ్మెల్సీ కవితతో తోట చంద్రశేఖర్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 13:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ తోట చంద్రశేఖర్, ఇతర నాయకులు రావెల కిశోర్‌బాబు, పార్థసారథి కలిశారు. హైదరాబాద్‌లోని కవిత నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ఇతర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ కూడా పాల్గొన్నారు ఏపీ బిఆర్ఎస్ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్‌ను సిఎం కెసిఆర్ నియమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఏపీలో బిఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం పలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే సిఎం కెసిఆర్ రెండు,మూడుసార్లు సమావేశమై తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈనెల 18న ఖమ్మంలో జరగబోయే బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు ఏపీ నుంచి భారీ సంఖ్యలో జనాలు తరలివచ్చే అవకాశా ఉంది.



## విద్యుత్ ఎసిడి చార్జీలపై నిరసనలు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త :** కరెంటు వినియోగదారులపై ఏసీడీ (అడ్వాన్స్ కన్సంప్షన్ డిమాండ్) చార్జీల భారాన్ని మోపుతున్న తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల వ్యవహారంపై వినియోగదారుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అదనపు విద్యుత్ డిమాండ్ చార్జీలు చెల్లించేంత వరకూ వినియోగదారుల నుండి విద్యుత్ బిల్లులను స్వీకరించకూడదన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలనే డిమాండ్ ప్రజల నుండి వ్యక్తమవుతోంది. వరంగల్‌లో పలువురు వినియోగదారులు విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కాగా అడ్వాన్స్ కన్సంప్షన్ డిమాండ్ చార్జీల పేరుతో విద్యుత్ పంపిణీ సంస్థలు ఈ నెల మొదటి వారంలో ఇచ్చిన బిల్లుల్లో భారం మోపాయి. గతంలో పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య తదితర కమర్షియల్ కనెక్షన్లకు మాత్రమే ఏసీడీ చార్జీలు వసూలు చేస్తుండగా, తాజాగా గృహ విద్యుత్ వినియోగంపై కూడా వసూలు చేస్తుండం పట్ల సర్వత్రా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు 3

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 13:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 3 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,448పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4230మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,32,439మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,290మంది కోలుకోగా (99.51శాతం) శుక్రవారం 9 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 47కు చేరింది. శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో నాలుగు కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.



కార్యక్రమంలో పాల్గొన్న ఐక్య వేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్, సదానందం, నవీన్‌కుమార్ తదితరులు

## ఆర్ఎంపి, పిఎంపి వైద్యులకు గుర్తింపు కార్డులివ్వాలి

### ఫిబ్రవరి 2న 'ఆర్ఎంపి సమస్యలపై ర్యాలీ'

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సుమారు 60వేలకుపైగా ఉన్న ఆర్ఎంపి, పిఎంపి వైద్యులను ప్రభుత్వం గుర్తించి, ప్రత్యేక శిక్షణతో గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని తెలంగాణ కమ్యూనిటీ పారా మెడికల్ వైద్యుల ఐక్య వేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్ డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వేదిక ఆధ్వర్యంలో పారా మెడికల్ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఆర్ఎంపి, పిఎంపి వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ధ్రువీకరణ పత్రాలను జారీచేయాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలో ఆర్ఎంపి, పిఎంపిలకు అవకాశం కల్పించాలని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న వారిందరికి గుర్తింపు కార్డులిచ్చారని, తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రతి ఆర్ఎంపి వైద్యుడికి గుర్తింపు కార్డులివ్వాలని అన్నారు. వైద్యుల సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 2న 'ఆర్ఎంపి సమస్యలపై ర్యాలీ' ఎల్‌బి. నగర్‌చౌరస్తాలోని శ్రీకాంతాచారి విగ్రహం నుంచి చేపట్టబోతున్నట్లు వివరించారు.కార్యక్రమంలో వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు సదానందం, ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, ఎన్.శ్రీనివాస్, నాగరాజు, ఆర్.లింగం, భాస్కర్, కంట సాయన్న, అంజమ్మ, జంగయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




ఆస్పత్రి ముందు ఆందోళన చేస్తున్న మృతుల బంధువులు, ఇన్‌సెట్- మృతులు

# మలక్‌పేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం కోసం వచ్చిన ఇద్దరు మహిళలు మృతి

### వైద్యుల నిర్లక్ష్యమంటూ మృతుల కుటుంబసభ్యుల ఆందోళన

### బాధ్యులపై చర్యలు తీసుకుంటాం..

### సమగ్ర విచారణ జరిపిస్తాం: జిల్లా కోర్డినేటర్, డాక్టర్ సునీత

**హైదరాబాద్ (మలక్‌పేట), జనవరి 13, ప్రభాతవార్త :** మలక్‌పేట ఏరియా ఆసుపత్రికి ప్రసవం నిమిత్తం వచ్చిన ఇద్దరు గృహిణులు ప్రసవం అనంతరం ఆనారోగ్య సమస్యలు తలెత్తడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందడంతో మృతుల కుటుంబసభ్యులు మలక్‌పేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రివద్ద పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే ఆ ఇద్దరు మహిళలు మరణించారని, సంఘటనకు బాధ్యులైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు, బంధువులు చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మృతుల కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. సైదాబాద్ పూసలబస్తీకి చెందిన శివాని (22) ఈ నెల 10న ప్రసవం కోసం మలక్‌పేట ఏరియా ఆసుపత్రిలో చేరింది. 11న బుధవారం సిజరియన్ చేయడంతో మగ శిశువు జన్మించాడు. అయితే ప్రసవం తర్వాత శివానికి విరోచనాలు, ఇన్‌ఫెక్షన్ కావడంతో వైద్యులు సరైన చికిత్స అందించలేదని, దాంతో 12న గాంధీ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ శివాని గాంధీ ఆసుపత్రిలో గురువారం రాత్రి మరణించింది. బిపి, పల్స్ రేట్ పడిపోయి హార్ట్ ఎటాక్ రావడంతో శివాని చనిపోయిందని గాంధీ ఆసుపత్రి వైద్యులు చెప్పారని మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు.

మరో ఘటనలో.. మహబూబ్‌నగర్ వెల్దండకు చెందిన సిరివెన్నెల (25) ఈ నెల 9న మలక్‌పేట ఏరియా ఆసుపత్రిలో చేరింది. 11న సిజరియన్ చేయడంతో ఆడశిశువు జన్మించింది. అయితే అదే రోజు ఆమెకు అనారోగ్య సమస్యలు తలెత్తడంతో 2డి ఎకో చేయాలని సిరివెన్నెలను గాంధీ ఆసుపత్రికి తరలించారు. గురువారం రాత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సిరివెన్నెల మృతి చెందింది. కాగా, ఇద్దరు మహిళలు ప్రసవం అనంతరం గాంధీలో చికిత్స పొందుతూ మరణించడంతో వారి కుటుంబ సభ్యులు, బంధువులు శుక్రవారం ఉదయం మలక్‌పేట ఏరియా ఆసుపత్రి వద్దకు చేరుకుని వైద్యుల నిర్లక్ష్యంతో ఇద్దరు మహిళలు మరణించారని బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆందోళన నిర్వహించారు.

**సమగ్ర విచారణ జరిపిస్తాం : జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సునీత**

ఇద్దరు మహిళలు మృతి చెందిన ఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామని జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ సునీత పేర్కొన్నారు. ప్రసవం కోసం వచ్చిన సిరివెన్నెల 11న శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తడంతో 12న గురువారం గాంధీ ఆసుపత్రికి తరలించారన్నారు. అదేవిధంగా శివానికి గ్లూకోజ్ లెవల్స్ తగ్గిపోవడంతో 12న గాంధీకి తరలించారన్నారు. ప్రసవంకోసం వచ్చిన ఇద్దరు గాంధీ ఆసుపత్రిలో మరణించారని తెలియడంతో ఎమ్మెల్యే అహ్మద్ బలాల మలక్‌పేట ఏరియా ఆసుపత్రికి విచ్చేసి మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావుతో మాట్లాడానని బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, నగర ఆర్డీఓ వెంకటేశ్వర్లు స్పష్టం చేసారు. మృతుల కుటుంబసభ్యులు ఒక్కొక్కరికి 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం తరఫున ఇస్తున్నామని ప్రకటించారు.

# రైతులను మోసం చేసిన ప్రైవేటు డెయిరీ

## బర్రెల పేరుతో రూ. కోట్లు వసూలు.. రూ.10 లక్షలకు 10 బర్రెలు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త :** బర్రెల పేరుతో ఒక ప్రైవేటు డెయిరీ రాష్ట్ర వ్యాప్తంగా పలువురు పాడి రైతులకు కుచ్చు టోపీ పెట్టింది. భారీగా డబ్బు వసూలు చేసి మోసానికి పాల్పడింది. అరిజిన్ డెయిరీ పేరిట రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బ్రాంచీలు తెరిచి పశు మిత్రలను డైరక్టర్లు, ఏజెంట్లుగా పెట్టుకొని పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడారు. 3.50 లక్షల రూపాయలు చెల్లిస్తే 6.50 లక్షల రూపాయల రుణం ఇచ్చి మొత్తం 10 లక్షల రూపాయలతో 10 బర్రెలను కొనిస్తామని డెయిరీ నిర్వాహకులు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. అంతేకాకుండా వాటి ద్వారా వచ్చే పాలును తామే మార్కెట్ రేటు కంటే రెండు రూపాయలు ఎక్కువ ధరకు కొనుగోలు చేశామని హామీ ఇచ్చారు. ఈ పాల సొమ్ము నుండి కొంత మొత్తాన్ని నెల నెలా రుణం కిస్తీలు నిమిత్తం కట్ చేసుకుని మిగిలిన సొమ్మును ఇస్తామని విస్తృతంగా ప్రచారం చేశారు. వీటితో పాటు, బర్రె చనిపోతే 5 వేల రూపాయలు, ప్రమాదవశాత్తూ మృతి చెందితే దాని విలువలో గరిష్టంగా 50 వేల రూపాయల చొప్పున 80 శాతం పరిహారం చెల్లిస్తామని నమ్మబలికారు. దీంతో పాడి రైతులు లక్షలాది రూపాయలు కట్టారు. తెలంగాణలోని వరంగల్, పెద్దపల్లి, మంచిర్యాల, నిర్మల్, నల్లగొండ, హన్మకొండ, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లోని వందల మంది రైతుల వద్ద కోట్లాది రూపాయలను వసూలు చేసింది. అంతేకాకుండా డెయిరీలో సభ్యత్వం తీసుకునేందుకు ఒక్కో బర్రెకు 708 రూపాయల చొప్పున వసూలు చేసి పాడి రైతులను మిల్క్ డెయిరీలో సభ్యులుగా చేర్చారు. మిల్క్ డెయిరీని ఏర్పాటు చేయాలంటే కోట్ల రూపాయల పెట్టుబడితో భారీ యంత్రాలు, వాటి నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ అరిజిన్ డెయిరీ రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ కూడా బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్, కనీసం పాల సేకరణ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయలేదు. ఇవేమీ లేకుండా ఫ్లెక్సీల్లో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేల ఫోటోలను వినియోగించుకుని పాడి రైతులను ఆకర్షించడంతో ఎక్కువ మంది బర్రెలకు సొమ్ములు చెల్లించారు. అక్కడక్కడా కొంత మంది ప్రజా ప్రతినిధులతో ఇద్దరు ముగ్గురు రైతులకు బర్రెల యూనిట్లను పంపిణీ చేయించారు. అయితే ఒక రైతుకు చెందిన బర్రె చనిపోవడంతో నష్టపరిహారం కింద ఇచ్చిన చెక్కు బౌన్స్ కావడంతో అసలు మోసం వెలుగులోకి వచ్చింది. ఒకరిద్దరికి తప్ప బర్రెల యూనిట్లు ఎక్కడా ఇవ్వక పోవడంతో తాము మోసపోయినా గ్రహించిన పాడి రైతులు పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశారు.



## పాఠశాలల్లో సార్, మేడమ్ వద్దు టీచర్ అని మాత్రమే అనాలి

### కేరళ బాలల హక్కుల కమిషన్ ఆదేశం

**తిరువనంతపురం, జనవరి 13:** పాఠశాలల్లో విద్యార్థులు ఇక నుంచి ఉపాధ్యాయులనుసార్ అని, ఉపాధ్యాయురాలిని మేడమ్ అని అనాల్సిన అవసరం లేదని కేరళ బాలల హక్కుల కమిషన్ ఆదేశించింది. ఇకపై పాఠశాలల్లో ఈ రెండు పదాలు వాడొద్దని చెప్పిన కమిషన్..ఇద్దర్ని టీచర్ అంటే సరిపోతుందని సూచించింది. లింగ వివక్షను సూచించే పదాల వాడకాన్ని తొలగించేందుకే ఈ ఆదేశాలిచ్చినట్లు కమిషన్ పేర్కొంది. ఈ మేరకు కేరళలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలకు ఈ మార్గదర్శకాలను జారీ చేయాలని సాధారణ విద్యాశాఖకు కమిషన్ చైర్పర్సన్ కెవి మనోజ్‌కుమార్, విజయకుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలిచ్చింది. టీచర్ అనే పదం ఇద్దరికీ వర్తిస్తుందని కమిషన్ తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. తమిళిస్తున్న ఆదేశాల అమలుతీరుపై రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని కేరళ ప్రభుత్వాన్ని ఆదేశించింది. పాఠశాలల్లో సార్, మేడమ్ అనే పదాలకు స్వస్తి పలికేలా విద్యాశాఖను ఆదేశించాలని ఓ వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన బాలల హక్కుల కమిషన్ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. సార్, మేడమ్ అని కాకుండా టీచర్ అని పిలవడం వల్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య అనుబంధం మరింతగా బలపడుతుందని బాలల హక్కుల కమిషన్ అభిప్రాయపడింది.

## ఐఏఎస్, ఐపిఎస్‌లపై కేంద్రం ప్రత్యేక ఫోకస్

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** ఆలిండియా సర్వీస్ అధికారులపై కేంద్రం ప్రత్యేక దృష్టిసారించింది. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోనుంది. తెలంగాణ మాజీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ వ్యవహారంతో రాష్ట్రాల్లో ఆలిండియా సర్వీస్ అధికారుల కేటాయింపు తదతర అంశాలపై వివరాల సేకరణకు సిద్ధమవుతోంది. వారికి కేటాయించిన రాష్ట్రాల్లో కాకుండా తమకు ఇష్టమైన చోట పనిచేసేందుకు కొందరు అధికారులు దొడ్డిదారిన వ్యవహారాన్ని నడిపించినట్లు గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా తెలంగణతో పాటు, వివిధ రాష్ట్రాల్లో పని చేస్తున్న ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ తదితర ఆలిండియా సర్వీస్ అధికారుల విషయమై కేంద్ర నిఘా సంస్థలతో ఆరా తీయించాలని నిర్ణయించినట్లు సమాచారం. తెలంగాణ తదితర రాష్ట్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇప్పటి వరకూ పనిచేసిన ఐఏఎస్, ఐపీఎస్ తదితర అధికారులు ఏ ఏ శాఖల్లో ఎక్కడెక్కడ పనిచేస్తున్నారు, వారు ఎక్కడ ఏం చేశారు, వారిపై ఆరోపణలు, పనితీరు తదితర అంశాలపై నిఘా సంస్థలు వివరాలను సేకరించే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం.

## ఇద్దరు బాలింతల మృతి ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త :** వైద్యం వికటించి మలక్‌పేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరు బాలింతలు మృతి చెందారని, ఇది అత్యంత దారుణమని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. మలక్‌పేట ఆసుపత్రిలో కల్వకుర్తికి సిరివెన్నల, సైదాబాద్‌కు చెందిన శివాణిలు చికిత్స పొందుతూ వైద్యం వికటించి మృత్యువాత పడ్డారన్నారు. ఇది హృదయ విధాకరహైన సంఘటన అన్నారు. హైదరాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు కడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కనీసం బాలింతలను కాపాడలేకపోతోందన్నారు. ప్రభుత్వ వైద్యంలో తెలంగాణ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుంద న్నారు. ప్రభుత్వ వైఖరి వల్లనే ప్రైవేటు వైద్యం ఇక్క అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచస్థాయి అని చెప్పుకుంటున్న హైదరాబాద్‌లో ఇంత దారుణమా? ప్రభుత్వ వైద్యంపై పూర్తిగా నమ్మకం పోతోందన్నారు. ఇబ్రహింపట్నంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు బాలింతలు మృత్యువాత పడ్డారన్నారు. నాలుగు నెలల్లోనే మళ్లీ ఈ సంఘటన జరిగిందన్నారు. హైదరాబాద్‌లోనే ఇలా ఉంటే ఇక మారుమూల పల్లెల్లో అటవీ ప్రాంతాల్లో పరిస్థితి ఏమిటన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు అంటే ప్రజలకు భయం వేస్తుందన్నారు.

## రూ. 8 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్ఐ

**హైదరాబాద్ (చార్మినార్), జనవరి 13, ప్రభాతవార్త :** ఓ కేసు విషయంలో 8 వేల రూపాయలు డిమాండ్ చేసిన బహదూర్‌పుర పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రావణ్‌కుమార్‌ను ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసిబి డిఎస్‌పి సయ్యద్ ఫయాజ్ కథనం ప్రకారం...కార్వాన్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ముజీబ్ ఏసిబి అధికారులకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. మహ్మద్ ముజీబ్ కుమారుడైన మహ్మద్ లతీఫ్ ఇఎంఐ పద్ధతిలో ద్విచక్ర వాహనాన్ని ఖరీదు చేశాడు. కొద్ది నెలలు నుంచి లతీఫ్ ఇఎంఐలను కట్టకపోవటంతో వానానానికి సంబంధించిన కంపెనీ బహదూర్‌పుర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కాగా వాహనాన్ని స్వాధీనం చేసుకున్న ఎస్ఐ శ్రావణ్ కుమార్ లతీఫ్‌ను విడిచి పెట్టడానికి 25 వేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఎస్ఐ శ్రావణ కుమార్ వద్ద ఉన్న సెల్ ఫోన్‌ను తీసుకోవటానికి ఈ నెల 10వ తేదీన లతీఫ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. 8 వేల రూపాయలు ఇస్తానని ఒప్పందం లతీఫ్ ఒప్పుకున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం బాధితుడు లతీఫ్ 8 వేల రూపాయలు ఇస్తుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా ఎస్ఐ శ్రావణ్ కుమార్‌ను పట్టుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఎస్ఐను కోర్టులో హాజరుపర్చునున్నామని ఏసిబి డిఎస్‌పి సయ్యద్ ఫయాజ్ వెల్లడించారు.

### భూమి ఇప్పిస్తానని మోసగించిన కేసులో

## డిఐ సుధాకర్ అరెస్ట్

### నకిలీ పత్రాలు సృష్టించి మోసం

**హైదరాబాద్ (వనస్థలిపురం), జనవరి 13, ప్రభాతవార్త :** భూమి ఇప్పిస్తానని మోసం చేసిన కేసులో అంబర్‌పేట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌ను వనస్థలిపురం పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు రాజేష్‌గౌడ్ పరారీలో ఉన్నాడు. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ కోల సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం బిఎన్‌రెడ్డినగర్‌లోని ఎస్‌కెడినగర్‌లో నివాసముడే ఎన్ఆర్ఐ విజయంత్‌కుమార్ ఈ నెల 6న చింతలకుంటకు చెందిన కర్నాటి రాజేష్‌గౌడ్ అంబర్‌పేట సిఐ పరం సుధాకర్‌లు తనకు కందుకూరులో 10 ఎకరాల భూమి ఇప్పిస్తామని రూ. 55 లక్షలు తీసుకుని ఫోర్జరీ పత్రాలు సృష్టించి తనను మోసం చేసారని ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తులో భాగంగా రాజేష్‌గౌడ్, సుధాకర్‌లు విజయంత్‌కుమార్‌కు భూమి



డిఐ సుధాకర్ (ఫైల్)

ఇప్పిస్తామని మోసం చేశారని నిర్దారణ అయింది. కందుకూరు మండలంలోని నేదునూరు గ్రామంలో సర్వే నెంబర్ 54/2లో బక్‌నూరు ఇండియా క్రిస్టియన్ ట్రస్ట్‌కు చెందిన 10 ఎకరాల భూమిని ఆర్ఐ గా విధులు నిర్వహించి సస్పెండైన కర్నాటి రాజేష్‌గౌడ్ నకిలీ పత్రాలు సృష్టించి అమెరికాలు ఉండే విజయంత్‌కుమార్‌కు పంపారు. గత సంవత్సరం ఏప్రిల్ 19న విజయంత్‌కుమార్ రూ. 55.5 లక్షల రూపాయలను రాజేష్‌గౌడ్ అకౌంట్‌కు ట్రాన్స్ ఫర్ చేశాడు. అదే రోజు రాజేష్‌గౌడ్ రూ. 40 లక్షలను ఇన్‌స్పెక్టర్ సుధాకర్ అకౌంట్‌కు ట్రాన్స్ ఫర్ చేశాడు. 10 ఎకరాల భూమిని రూ. 4 కోట్ల 50 లక్షలకు ఇప్పిస్తామని మాట్లాడుకుని రూ. 55.5 లక్షలు విజయంత్‌కుమార్ రాజేష్‌గౌడ్‌కు ట్రాన్స్ ఫర్ విజయంత్‌కుమార్ ఈ నెల 6న నగరానికి వచ్చి పలుమార్లు తనకు భూమిని ఇప్పించాలని లేదా తన డబ్బులు తనకు ఇవ్వాలని కోరినప్పటికీ రాజేష్‌గౌడ్ డబ్బులు ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. రాజేష్‌గౌడ్‌కు ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌కు గత 4 సంవత్సరాలుగా సంబంధాలు ఉన్నాయి. పోలీసులు సుధాకర్ అకౌంట్‌ను పరిశీలించిన అనంతరం రాజేష్‌గౌడ్, సుధాకర్‌లు కలిసి విజయంత్‌కుమార్‌ను మోసం చేశారని నిర్ధారణకు వచ్చారు. రాజేష్‌గౌడ్‌పై గతంలో వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌లో రెండు చీటింగ్ కేసులు ఉన్నాయి. ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌ను వనసలిపురం పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రాజేష్‌గౌడ్ పరారీలో ఉన్నట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు.

# మాదకద్రవ్యాలు అమ్ముతున్న వైద్యుడి అరెస్టు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** ఆయుర్వేదిక్ వైద్యం చదివిన ఓ డాక్టర్ దారితప్పి మాదకద్రవ్యాల స్మగ్లర్‌గా మారాడు. ఇదే సమయంలో జల్సా జీవితానికి అ లవాటు పడి అడ్డదారులు తొక్కి చివరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి 53 గ్రాముల ఎండిఎంఎ, 850 గ్రాముల కెటమైన్ రకం మాదకద్రవ్యాన్ని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లోని 24 పరగణాల జిల్లా మండలపరా గ్రామానికి చెందిన మహమ్మద్ షబ్బీర్ అలీ ఊరఫ్ సుదీప్ బిశ్వాస్, అలియాస్ దిలీప్ కుమార్ (48) 2009లో కోల్‌కతాలో ఆయూ ర్వేదిక్ వైద్యంలో పట్టభద్రుడయ్యాడు. దీని తరువాత ఇతను హైదరాబాద్‌కు మకాం మార్చి మొదట గౌలిగూడలో ఒక చిన్నపాటి క్లీనిక్ ఏర్పాటు చేసుకుని, తన పేరును దిలీప్ కుమార్‌గా మార్చుకున్నాడు. అనంతరం పాతబస్తీలోని చాంద్రాయణగుట్టలో పర్‌ఫెక్ట్ డెంటల్, ఫైల్స్ క్లీనిక్ పేరిట ఓ ఆసుపత్రిని స్థాపించి అక్కడ తన పేరును సుదీప్ బిశ్వాస్‌గా చెప్పుకుంటూ తన వద్దకు వచ్చే వారికి వైద్యం చేయసాగాడు. ఇతనికి ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు వున్నారు. వైద్యుడిగా ఇతని సంపాదన అంతంత మాత్రంగా వుండడం, జల్సా జీవితం, దారితప్పిన నడవడిక వల్ల వచ్చిన సంపాదన ఏమాత్రం సరిపోవడం లేదు. దీంతో మాదకద్రవ్యాల స్మగ్లర్‌గా మారేందుకు నిర్ణ యించాడు. ఇందులో భాగంగా వెబ్‌సైట్‌ను శోధించగా కెటమైన్, ఎండిఎంఎ మాదకద్రవ్యాల గురించి కొంత సమాచారం తెలుసుకున్నాడు. ఇదే సమయంలో చెన్నైకి చె ందిన శివ అనే డ్రగ్స్ స్మగ్లర్ ఇతనికి వెబ్‌సైట్ ద్వారా పరిచయం అయ్యాడు. దీని తరువాత శివకు ఇతగాడు గత ఏడాది జూలై నెల 16వ తేదీన 30 వేల రూపాయలు పంపాడు.

వారం తరువాత శివ నుంచి బ్లూ డాట్ కొరియర్ ద్వారా 53 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్ వచ్చింది. దీనిని తన వద్దకు వచ్చిన వారికి ఎక్కువ ధరకు అమ్మే ందుకు సదరు వైద్యుడు ప్రయత్నించినా ఎవరూ ముందుకు రాలేదు. ఇదే సమయంలో ఇతను ఒడిషాలోని మల్కన్‌గిరికి వెళ్లి అక్కడి కాకు అనే స్మగ్లర్‌కు 12 వేల రూపాయలు ఇచ్చి 850 గ్రాముల కెటమైన్ అనే మాదకద్రవ్యాన్ని కొన్నాడు. ఇలా ఇతని వద్ద ఎండిఎంఎతో పాటు కెటమైన్ డ్రగ్ నిలువ వుంది. వీటిని మంచి ధరకు అమ్మేందుకు యత్నిస్తుండగా దీనిపై సమాచారం అందుకున్న పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఖలీల్ పాషా నేతృత్వంలోని పోలీసు బృందం గురువా రం రాత్రి చాంద్రాయణగుట్టలోని ఇతని క్లీనిక్‌పై దాడి చేసింది. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి 53 గ్రాముల ఎండిఎంఎ, 850 గ్రాముల కెటమైన్ రకం మాదకద్ర వ్యం పట్టుబడింది. వీటి విలువ 12 లక్షల 32 వేల రూపాయలుగా తేలింది. పట్టుబడ్డ వైద్యుడు షబ్బీర్ అలీతో పాటు అతని వద్ద లభ్యమైన మాదకద్రవ్యాన్ని తదుపరి విచారణ నిమిత్తం చాంద్రాయణగుట్ట పోలీసులకు అప్పగించారు. ఈ కేసులో శివ, కాకు అనే ఇద్దరు స్మగ్లర్లు పరారీలో వుండగా వారి కోసం గాలిస్తున్నారు.




మాదకద్రవ్యాలు అమ్ముతూ టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన వైద్యుడు

# బిజెపి, బిఆర్ఎస్‌ల డ్రామాలను గమనిస్తున్న జనం

● కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి



**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని కాపాడుతానన్న ఎమ్మెల్యేలు దాన్ని దిగజార్చే దుస్థితికి స్పీకర్ సైతం చేరారని మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మానవతారాయ్, అధికార ప్రతినిధి కల్వసుజాతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. త్రిపుల్ తలాక్ అప్పుడు కెసిఆర్ ఎవరికి మద్దతు ఇచ్చారని ప్రశ్నించారు. పార్లమెంటులో బిల్లులన్నింటికి బిజెపి మద్దతు పలికి ఎవరన్నారు. ఈశాన్య మూలం ఎవరో చెప్పారు అని అక్కడ మకాం వేస్తున్నాడన్నారు. ఖమ్మం జిల్లాలో అడుగు పెట్టక ముందే మీడియాకు క్షమాపణలు చెప్పాల్సిందే అన్నారు. వాళ్లకు భూములు కేటాయిస్తామని చెప్పి, పైగా వాళ్లకు కాంగ్రెస్ ఇచ్చిన భూములు లాగేసుకున్నారన్నారు. సర్పంచ్‌లకు కనీసం జాలి కూడా కెసిఆర్‌కు లేదన్నారు. అర్ధరాత్రి వేళ ఇళ్లలో దూరి నా కార్యకర్తలను అరెస్టు చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ప్రజా రక్షకులుగా ఉండాల్సిన పోలీసులు భక్షకులుగా మారారన్నారు జిల్లాల్లో మీ మంత్రి చేసే దోపిడీలు, దొంగతనాలు తెలియడం లేదా అన్నారు. మీ కెంత వాటాలు వస్తున్నాయి. అక్కడ కొండలు గుట్టలు మామయైపోతున్నా యన్నారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని, తాలిబన్ల రాజ్యం అయింది అంటూ పిచ్చి కూతలు కూస్తున్నారన్నారు. ఇటు బిజెపి, అటు బిఆర్ఎస్ చేసే డ్రామాలు ప్రజలు చూస్తున్నారన్నారు. తాను చాలెంజ్ విసురుతున్నానని, ఖమ్మంలో నేను కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఎవరైనా చేశారా రండి, అసలు ఖమ్మం చరిత్ర కెసిఆర్‌కు తెలుసా అంటూ ప్రశ్నించారు. 18న పెట్టే బహిరంగ సభకు మజ్లీస్‌ను ఆహ్వానించలేదా అన్నారు. పవిత్ర అసెంబ్లీ సాక్షిగా నువ్వు ఇచ్చిన ఏ మాట అయినా నిలబెట్టుకున్నావా అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుతానన్న ఎమ్మెల్యేలు దాని దిగజార్చే దుస్థితికి స్పీకర్ కూడా చేరారన్నారు.

# ఇంటర్ ప్రాక్టికల్స్‌లో జంబ్లింగ్?

### ఈ యేడాది నుంచి అమలుకు కసరత్తు

### వారం రోజుల్లో నిర్ణయం ప్రకటించనున్న ఇంటర్ బోర్డు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో నిర్వహించి ప్రాక్టికల్ పరీక్షలను జంబ్లింగ్ విధానంలో నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన కసరత్తును ఇంటర్‌బోర్డు ప్రారంభించినట్టు తెలిసింది. ఇంటర్ ప్రాక్టికల్స్ జంబ్లింగ్‌పై వారం రోజుల్లో నిర్ణయం ప్రకటించే అవకాశం ఉన్నట్టు బోర్డు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. కరోనా కంటే ముందునుంచే రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్‌కు జంబ్లింగ్ విధానం అమలు చేయాలని ఇంటర్‌బోర్డు అధికారులు కొంత ప్రయత్నం చేశారు. ప్రాక్టికల్స్‌కు జంబ్లింగ్ విధానం అమలు చేస్తే ఎలా ఉంటుందని?.. అమలుకు వచ్చే సమస్యలేంటీ? అమలు చేస్తే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయనే అంశాలపై గతంలోనే ఇంటర్ బోర్డు అధికారులు కసరత్తు చేశారు. అయితే గత రెండేళ్లుగా కరోనా నేపథ్యంలో ఒక ఏడాది ఇంటర్ వార్షిక పరీక్షలను నిర్వహించకుండానే విద్యార్థులందరినీ పాస్ చేశారు. అలాగే రెండు సంవత్సరాల్లోనూ ప్రాక్టికల్స్‌ను నిర్వహించకుండానే విద్యార్థులకు మార్కులను ఇచ్చారు.

అయితే ఈ ఏడాది కరోనా ప్రభావం లేకపోవడంతో విద్యా సంవత్సరానిన సాధారణంగానే ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 15 నుంచి జరగాల్సిన ప్రాక్టికల్ పరీక్షలను జంబ్లింగ్ విధానంలో నిర్వ హించడానికి బోర్డు అధికారులు కసరత్తు చేస్తున్నారు. అయితే సమయం కొంత తక్కువగా ఉన్న నేపథ్యంలో ఈ ఏడాది నుంచే ప్రాక్టికల్ పరీక్షలకు జంబ్లింగ్ విధానం అమలు చేసేది లేనిది వారం రోజుల్లో ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకోనుంది. ఇంటర్ ప్రాక్టికల్స్‌కు జంబ్లింగ్ విధానం అమలు చేయడంపై ప్రైవేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాలు కొంత అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇంటర్‌న ప్రాక్టికల్ పరీక్షల జంబ్లింగ్‌పై వారం రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# 'నార్కోటిక్'కు చిక్కిన అల్‌ప్రాజోలం స్మగ్లర్లు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులకు కల్తీ కల్లు తయారీకి వాడే అల్ప్రాజోలం అనే ప్రమాదకరమైన రసాయన పదార్థా న్ని రవాణా చేస్తున్న నలుగురు స్మగ్లర్లు పట్టుబడ్డారు. ఇందులో ఇద్దరు తమిళనాడుకు చెందిన వారు కాగా మిగతా ఇద్దరు తెలంగాణకు చెందిన వారు. ఈ సందర్భంగా వీరి వద్ద పది లక్షల రూపాయల విలువచేసే కిలో అల్ప్రాజోలంను, ఐదు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిసిపి గుమ్మి చక్రవర్తి శుక్రవారం మీడియాకు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా సారంగాపూర్‌కు చెందిన నెదురు కెతావత్ భరత్ (23), ఇదే జిల్లా కుర్నపల్లికి చెందిన చి న్న గంగాధర్ (22)లు స్నేహితులు. ఇందులో భరత్ పెట్రోల్ బంకులో సూపర్ వైజర్ కాగా గంగాధర్ ప్రైవేటులో మార్కెటింగ్ ఉద్యోగి. అయితే తమ సంపాదన అంత ంత మాత్రంగానే వుండడంతో ఇద్దరు దారి తప్పారు.

ఈ క్రమంలో కల్తీ కల్లు తయారీకి వాడే అల్ప్రాజోలంను కల్లు కంపౌండ్ల నిర్వాహకులకు సరఫరా చేయాలని నిర్ణ యించాడు. అనంతరం దీని కోసం ఆరా తీయగా తమిళనాడుకు చెందిన వేలూరు నివాసి ముత్తు కుమార్ (32), తిరువణ్ణామలై నివాసి సౌందర రాజన్ (45)లతో పరి చయం ఏర్పడింది. వీరిద్దరు అల్ప్రాజోలం స్మగ్లర్లుగా పేరొందారు. కిలో అల్ప్రాజోలం ఐదు లక్షల రూపాయలకు వీరిద్దరు అమ్ముతుంటారు. దీనిని కిలో పది లక్షల రూ పాయలకు అమ్మాలని భరత్, గంగాధర్‌లు నిర్ణయించారు. అనంతరం దీనిపై ముత్తు కుమార్, సౌందర్ రాజన్‌లతో మాట్లాడిన భరత్, గంగాధర్‌లు హైదరాబాద్‌కు కిలో అల్ప్రాజోలం తీసుకు రావాలని కోరారు. వీరి మాటలు నమ్మిన ముత్తు కుమార్, సౌందర రాజన్‌లు తమిళనాడు నుంచి కిలో అల్ప్రాజోలంతో గురువారం హైదరాబాద్‌కు వచ్చి అమీర్‌పేట్‌లోని అమ్మాద్ కమర్షియల్ కాంప్లెక్స్‌కు చేరుకున్నారు. ఇదే సమయంలో భరత్, గంగాధర్‌లు కూడా అక్కడకు వచ్చి అల్ప్రాజోలంను పరిశీలించి దానిని తీ సుకుంటున్న తరుణంలో దీనిపై పక్కా సమాచారం అందుకున్న నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందంతో పాటు పంజాగుట్ట పోలీసులు దాడిచేసి నలుగురిని పట్టుకున్నారు. వీరి వద్ద వున్న కిలో అల్ప్రాజోలంతోపాటు ఐదు సెల్ ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నలుగురిని తదుపరి విచారణ ని మిత్తం పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు. పట్టుబడ్డ అల్ప్రాజోలం ఖరీదు పది లక్షల రూపాయలుగా తేలింది.



కల్తీ కల్లు తయారీకి వాడే అల్ప్రాజోలం స్మగ్లింగ్ చేస్తూ దొరికిపోయిన నలుగురు స్మగ్లర్లు

## రాజ్యాంగంతోనే పైకొచ్చిన అట్టడుగు బలహీన వర్గాలు

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త :** డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే అట్టడుగు బలహీన వర్గాలు పైకి వచ్చాయని కాంగ్రెస్ సీనియర్ వి.హనుమంతరావు అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆయన రాజ్యాంగం కారణంగానే చట్ట సభలు నడుస్తున్నాయన్నారు. పంజాగుట్ట చౌరాస్తాలో 2019 ఏప్రిల్ 12న అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహాన్ని కూలగొట్టారన్నారు. అప్పుడు జాయింట్ కలెక్టర్‌ను సంప్రదిస్తే, జూలై 18న అమలాపురంలో మరొక విగ్రహాన్ని తయారు చేపించి తెప్పించానని, తెల్లవారే సరికి ఆ విగ్రహాన్ని పోలీసులు ఎత్తుకెళ్లారు. లాకప్‌లో పెట్టారు. దీనిపై ఎన్నోసార్లు సమావేశాలు పెట్టా, గట్టిగా మాట్లాడా, కొట్లాడానన్నారు. ఇప్పుడు కోర్టు ఆర్డర్ ఇచ్చింది, ఆ విగ్రహాన్ని హనుమంతరావుకు ఇవ్వాలని అన్నారు. ఎన్నికలలో గెలిచిన దానికంటే నాకు ఈ తీర్పు చాలా సంతోషంగా ఉందన్నారు. పోలీసులు ఎత్తుకెళ్లిన సమయంలో విగ్రహం ఎలా ఉందో అలాగే అప్పగించాలని కోర్టు ఆదేశించిందన్నారు. అంబేద్కర్‌ను కాపాడుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ తరుపున ఇదొక విజయం అన్నారు. లాయర్లు శ్రీనివాస్ శర్మ, సునిల్ చౌరవతో కోర్టులో అంబేద్కర్ విగ్రహం కోసం పోరాడారన్నారు.



## ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు

### మంత్రి హరీశ్‌రావు హామీ.. పిఆర్‌టియు టిఎస్ నేతలు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు సంక్రాంతి కానుకగా బదలీలు, పదోన్నతులకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేయడానికి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చినట్టు పీఆర్‌టీయూ టీఎస్ నేతలు తెలిపారు. పీఆర్‌టీయూ టీఎస్ సంఘం రూపొందించిన 2023 డైరీని మంత్రి హరీశ్‌రావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌తోపాటు పీఆర్‌టీయూ టీఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావులు ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులను కల్పించాలని కోరినట్టు తెలిపారు. అందుకు స్పందించిన మంత్రి హరీష్ రావు ఉపాధ్యాయులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పలు యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ బదలీలు, పదోన్నతులు సంక్రాంతి కానుకగా అందిం చాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుని కోరినట్టు చెప్పారని.. సీఎం కేసీఆర్ కూడా సానుకూలంగా స్పందించారని త్వరలోనే షెడ్యూల్ విడుదల చేయనున్నట్టు మంత్రి హామీ ఇచ్చారని సంఘం నేతలు తెలిపారు.

## పాము కాటుతో రైతు మృతి

**అక్బర్‌పేటభూంపల్లి, జనవరి 13, ప్రభాతవార్త:** పాము కాటుతో రైతు మృతి చెందిన సంఘటన అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని రుద్రారం గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన కూర్మ(మోతే) బాలమల్ల(56) వ్యవసాయంతో పాటుగా జానపద కథలు చేప్తూ కుటుంబాన్ని పోషించుకునే వాడు. రోజు మాదిరిగానే శుక్రవారం పోలం పనుల నిమ్మితం పోలం వద్ద పని చేస్తున్న క్రమంలో గుర్తు తెలియని పాము కాటుకు గురికావడం జరిగింది. పోలం వద్ద స్పృహ తప్పి పడిపోగా, నోటి నుండి నురగలు రావడాన్ని గమనించిన కుటుంబ సభ్యులు బాలమల్లుని దుబ్బాక ప్రభుత్వం ఆస్పత్రికి తరలించే క్రమంలో మృతి చెందడం జరిగిందన్నారు. మృతుని భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## సైన్యాన్ని భారీగా తగ్గించుకోనున్న శ్రీలంక

### 2030 వరకెల్లా సగానికి..

**కొలంబో, జనవరి 13:** ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంక తమ దేశ సైన్యాన్ని తగ్గించుకోవాలని నిర్ణయించింది. 2030 వరకెల్లా తమ సైన్యాన్ని సగానికి తగ్గించాలని నిర్ణయించినట్లు ఆ దేశ రక్షణశాఖ వెల్లడించింది. ప్రస్తుతం ఆ దేశ సైనిక సిబ్బంది సంఖ్య 2,00,783 కాగా, 2030 నాటికి లక్షకు పరిమితం చేయాలని నిర్ణయించింది. వచ్చే ఏడాదికి లక్షా 35 వేలకు తగ్గించాలని పేర్కొంది. 1948 తర్వాత మునుపెన్నడూలేని ఆర్థిక సంక్షోభాన్ని శ్రీలంక ఎదుర్కొంటోంది. విదేశీ మారక నిల్వలు భారీగా పడిపోయాయి. దాంతో, ఇంధనం, ఎరువులు, ఔషధాలు దిగుమతి చేసుకోలేకపోతోంది. అయినప్పటికీ సైన్యం కోసం భారీగా ఖర్చు పెడుతున్న శ్రీలంక తప్పనిసరి పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. 2023 బడ్జెట్‌లో విద్య, ఆరోగ్య రంగాలకు కేటాయించిన దానికన్నా చాలా ఎక్కువ మొత్తమే సైన్యానికి కేటాయించింది. తాజా బడ్జెట్‌లో రక్షణశాఖకు 539 బిలియన్ రూపాయలు(శ్రీలంక రూపాయి) కేటాయించగా..విద్య, ఆరోగ్య రంగాలకు 300 బిలియన్ రూపాయలు మాత్రమే కేటాయించింది. 2009లో ఎల్‌టిటిఇతో ఘర్షణ ముగిసిన తర్వాత శ్రీలంక తన సైనిక శక్తిని భారీగా తగ్గించుకుంది.

**మెగాస్టార్ చిరంజీవి , మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి మోస్ట ఎవైటెడ్ మూవీ వాల్తేరు వీరయ్య..శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై సంచనల విజయం సాధించింది.. మైత్రీ మూవీమేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో నిర్మించారు.. ఈచిత్రానికి అన్నివర్గాల ప్రేక్షకుల నుంచి అభినందనలు వస్తున్నాయి.. అంతేకాదు ప్రేక్షకులు బ్లాక్ బస్టర్ విజయాన్ని అందించారు. ఈనేపథ్యంలో ఈచిత్రానికి కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేసిన సుస్మిత కొణిదెల మీడియాతో మాట్లాడారు.**

# డాడీని చూసుంటే పండుగేలా ఉంది..

**ఈచిత్రంలో చిరంజీవి కాస్ట్యూమ్స్ చాలా కలర్‌ఫుల్‌గా ఉన్నాయి.. దీని కోసం మీరుచేసిన రీసెర్చ్ ఏంటి?**

ఈ కథ విన్నపుడు కొన్ని ఆలోచనలు వచ్చాయి. దర్శకుడు బాబీ కథ చెబుతున్నపుడు నా ఆలోచనలు చాలా వరకు మ్యాచ్ అయ్యాయి. వాల్తేరు, పోర్ట్, ఫిషర్ మ్యాన్ అని చెప్పగానే ఒక ఇమాజినేషన్ వచ్చింది.. బాబీగారు ముఖ్యంగా చెప్పిన విషయం ఏంటంటే.. మాకు వింటేజ్ చిరంజీవిగారి లుక్ కావాలన్నారు. మేం ఆయన్ని ఎలా చూస్తూ పెరిగామో,, అలా వింటేజ్ గ్యాంగ్ లీడర్, లాంటి లుక్ కావాలని చెప్పారు.. నాన్నగారి సినిమాలన్నీ మాకు తెలుసు . ఎన్నోసార్లు చూశాం.. దీంతో పెద్దగా రీసెర్చ్ చేయాల్సిన అవసరం రాలేదు. అలాగే ఈసినిమాలో రవితేజగారికి, శ్రుతిహాసన్ గారికి వారి వారి డిజైనర్స్ పనిచేశారు. అందరం ఒక మంచి సమన్వయంతో పనిచేశాం.



**మీ డాడీ కాస్ట్యూమ్స్ కోసం ఆయనతో చర్చిసుంటారా?**

తప్పకుండా నాన్నగారితో చర్చిస్తా... అయనకకి ఉన్న అనుభవంతో ఒక సీన్‌లో ఎలా కన్పించాలో ఆయనకే బాగా తెలుసు.. ఇందులో కూడా ఆయన సూచనలు ఇచ్చారు.. లుంగీ డిజైన్, ఎక్కడ ఎలాంటి కళ్లజోడు ఉంటే బావుంటుందనే కొన్ని సూచనలు చేశారు.

**ఇందులో చిరంజీవి లుక్స్ వింటేజ్‌తోపాటు ఇప్పటి ట్రెండ్‌కి తగ్గట్టు ఉన్నాయి.. ఈ విషయం ఏదైనా రీసెర్చ్‌చేశారా?**

వింటేజ్ లుక్ తీసుకురావాలి.. అలా అని ఇది పీరియడ్ సినిమా కాదు కదా.. యువతకు కూడ నచ్చేలా చేయాలి.. ఇపుడున్న ట్రెండ్స్‌పై అవగాహన ఉంటుంది. ఇపుడున్న ట్రెండ్‌ను మిక్స్‌చేస్తూ ఆయనకు నప్పే డిజైన్స్, షర్ట్స్ ప్రత్యేకంగా రూపొందించాం.

**వాల్తేరు వీరయ్యగా నాన్నకు తెరపై చూసినపుడు ఎలా అన్పించింది?**

ఇది నాన్నగారి మోస్ట్ కంఫర్టబుల్ జోన్. చూస్తున్నపుడు అద్భుతంగా అన్పించింది.. ఒక పెద్ద పండగలా అన్పించింది.. నిజానికి ఈ సినిమా షూటింగ్‌కి వెళ్తున్న ప్రతిరోజు ఒక పండగలానే ఉండేది.

**ఇంట్లోవాళ్ల ఫీలింగ్ ఎలా ఉంది?**

అమ్మ లుక్ టెస్ట్ చేసినపుడే ఏది బాగుంటుందో చెప్పేస్తుంది.. అమ్మ ఇన్‌పుట్స్ చాలా ఉంటాయి.. అలాగే ఎలా ఉన్నా చరణ్ తప్పకుండా కాల్ చేస్తాడు.

మీ డాడీ సినిమాలు ఫ్యాన్స్ మధ్యలో కూర్చుని చూస్తున్నపుడు విజల్స్ వేస్తుంటారా?

ఇందులో ఎలాంటి మొహమాటాలు లేవు. ఆయన అభిమానిగా మేం చేసే పనే అది.. ఉదయం నాలుగు గంటలకు టీం అందరితో కలిసి షోకి వెళ్లాం.. అభిమానులతో పాటు ఈలలు, గోలలు అరుచుకుంటూ వచ్చాం.. (నవ్వుతూ)

**డిజైనర్‌గా ఉంటూనే నిర్మాణంపై దృష్టిపెట్టారు కాదా.. మీ నాన్న సినిమా చేసే ఆలోచనలు ఉన్నాయా?**

నాన్నగారు లాంటి స్టార్‌తో పనిచేయాలని అందరి నిర్మాతలకు ఉంటుంది. అందరి నిర్మాతలకు చెప్పినట్టే నాకు కూడ.. ముందు మంచి కథ తీసుకురా.. వెంటనేచేద్దాం అంటారు

**రంగస్థలంలో చరణ్‌ను మాస్‌గా డిజైన్ చేశారు. ఇపుడు మెగాస్టార్..ఎవరు అద్భుతంగా చేశారని అనుకుంటున్నారు?**

కచ్చితంగా నాన్నగారే. నాన్నగారంత చక్కగా ఈ మాస్‌లుక్‌ని మరొకరు చేయలేరని భావిస్తున్నాను.


**కొత్తగా చేస్తున్న ప్రాజెక్టులు?**

భోళాశంకర్ జరుగుతోంది.. అలాగే రెండు వెబ్‌సిరీస్‌లపై వర్క్ చేస్తున్నాం.. అలాగే ఇంకొన్న ప్రాజెక్టులు చర్చలు సాగుతునానయి. శ్రీదేవి శోభన్‌బాబు సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది.

# ప్రేక్షక దేవుళ్లకు కృతజ్ఞతలు: నందమూరి బాలకృష్ణ

నందమూరి బాలకృష్ణ నటించిన తాజా చిత్రం వీరసింహారెడ్డి.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకగా తెరకెక్కించారు.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్‌లు నిర్మించారు.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. ఈనేపథ్యంలో యూనిట్ వీరమాస్ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది. బాలకృష్ణ మాట్లాడుతూ వీరసింహారెడ్డి చిత్రాన్ని ఇంత పెద్ద విజయం చేసిన ప్రేక్షక దేవుళ్లకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. అఖండ తర్వాత అలాంటి మరో సినిమాను ప్రేక్షకులు ఆశిస్తారని, దానికి ధీటుగా ఒక సినిమా ఇవ్వాలనే ప్రయత్నం చేస్తే ఒక మంచి సినిమాను ఇవ్వగలుగు తామనే నమ్మకంతో చాలా రోజుల తర్వాత ఒక మంచి ఫ్యాక్షన్ సినిమా చేద్దామని నేను దర్శకుడు అనుకున్నా మన్నారు.. దీని కోసం వీరసింహారెడ్డి కథను ఎంచుకున్నట్టు తెలిపారు. దీనికి అద్భుతమైన మాటలు సాయిమాధవ్ బుర్రా అందించారన్నారు. తమన్ అద్భుతమైన సంగీతం అందించార న్నారు.. శ్రుతిహాసన్ చాలా చక్కగా నటించిందన్నారు.. అలాగే దునియా విజయ్‌తోపాటు అన్ని పాత్రలుకు నటీనటులు న్యాయం చేశారన్నారు. దర్శకుడు గోపీచంద్ మలినేని అందరి నుంచి ప్రతిభను రాబట్టుకునే సామర్థ్యం ఉన్న దరశకుడు అన్నారు. నా అభిమాని చిత్రాన్ని ఎంతో అద్భుతంగా ఆవిష్కరించటం జరిగిం దన్నారు.. ఈసినిమాకు పనిచేసిన అందిరికీ పేరుపేరున కృతజ తలు అని అన్నారు. సంక్రాంతి విందు భోజనం లాంటి సినిమా అన్నారు. దర్శకుడు మలినేని గోపీచంద్ మాట్లాడారు.. నా కెరీర్‌లో ఇన్ని ప్రశంసలు ఎపుడూ రాలేదన్నారు. బాలయ్య బాబును ఎక్స్‌ట్రార్డినరీగా చూపించారని ఫ్యాన్స్ అభినందిస్తు న్నారని అన్నారు. ఒక బ్లాక్‌బస్టర్ సినిమా చేయాలని కంకణం కట్టుకుని చేశానని అన్నారు. మైత్రీ మూవీ మేకరన్స గొప్ప సపోర్ట్ ఇచ్చారన్నారు. బాలయ్యబాబు కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ అదీ నా సినిమాకే రావటం ఆనందంగా ఉందన్నారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, ఈచిత్రం పెద్ద హిట్ అవుతుందని ముందే ఊహించామన్నారు. మేం అశించిన దానికంటే పెద్ద బ్లాక్‌బస్టర్‌ను సాధించిందన్నారు. అన్ని చోట్ల బ్రేక్ చేస్తోందని అన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ, ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని అన్నారు. అన్నిచోట్ల నుంచి రికార్డు బ్రేక్ కలెక్షన్లు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు తమన్, వరలక్ష్మీశరత్‌కుమార్ తదితరులు మాట్లాడారు.





న్యూ ఫోటోలుక్: ప్రియాంక చోప్రా

# ఒక బాధ్యతగా చేశా



**ఊహించిన దానికంటే 'వీరసింహారెడ్డి' పెద్ద విజయం: దర్శకుడు గోపీచంద్ మలినేని**

నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం వీరసింహారెడ్డి. మైత్రీమూవీ మేకర్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈచిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసంద ర్భంగా దర్శకుడు గోపీచంద్ మలినేని మీడియాతో మాట్లాడారు. ఆయన మాట ల్లోనే.. చాలా ఆనందంగా ఉంది.. వీరసిం హారెడ్డిని ఒక అవకాశం కంటే ఒక బాధ్యత గా చూశాను.. బాలయ్యగారు అఖం డ అద్భుత విజయం ..అన్‌స్టాపబుల్ షో మాస్, యూత్ ఫ్యామిలీ అనే తేడా లేకుండా అందరిలోకీ వెళ్లిపోయారు. అందరూ కనెక్ట్ అయిపోయారు.. ఇలాంటి సమయంలో నా సినిమా పడటం నా అదృష్టం.. ఇపుడు అందరి హీరోల ఫ్యాన్స్ బాలయ్య బాబు అభిమానులే.. దీన్ని దృష్టిలోపెట్టుకుని ఈ కథను చేశాను.. ఇందులో సర్‌ప్రైజింగ్‌గా సిస్టర్ సెంటిమెంట్ ను కూడ పెట్టాం.. వీరసింహారెడ్డి అద్భు తంగా కనెక్ట్ అయ్యిది.. ఫ్యాన్స్ అందరూ కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు. కథను నమ్మి బలంగా తీసిన చిత్రమిది.. బ్రదర్ సిస్టర్ ఎమోషన్‌ను నిజాయితీగా బలంగా నమ్మి చేస్తామో ప్రేక్షఖులు తప్పకుండా కనెక్ట్ అవుతారనే నమ్మకం ఉండేది. మా నమ్మకం నిజమైంది.. మేం ఊహించిన దానికంటే ఎక్కువ అప్లాజ్ వచ్చింది. సినిమాచూసిన ప్రేక్షకులు కంటతడి పెట్టుకుని ఆనందాన్ని వ్యక్తంచేస్తున్నారంటే చాలా ఎమోషనల్‌గా అన్పించింది.. మేం అనుకున్న ఎమోషన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యింది.. యాంటి సిస్టర్ సెంటిమెంట్ ఉన్న ఆపాత్రని వరలక్ష్మీ ఎక్స్‌ట్రార్డనరీగా చేశారు. ఇందులో కథ నుంచే పుట్టిన డైలాగులు ఉన్నాయి.. ఏది వాంటెడ్‌గా పెట్టలేదు.. కథలో అంత సహజంగా ఉన్నాయి కాబట్టే ప్రేక్షకులందరూ ఇంత గొప్పగా ఆదరిస్తున్నారు. వీరసింహారెడ్డిని మరోసారి ఎలివేట్ చేస్తూ పరిచయం చేసే పాత్ర కోసం ఓ పిల్లాడు కావాలి. దీనికి మావాడు సరిగ్గా సరిపోతాడని నాకు తెలుసు (నవ్వుతూ) అలాఇందులోకి మాఅబ్బాయి వచ్చాడు. చక్కగా చేశాడు. బాలకృష్ణగారు ఎక్స్‌ట్రార్డినరీ.. అలా ఎక్స్‌ప్రెషన్స్‌తోఅంత గొప్పగా చేయటం ఆయనకే సాధ్యం..నా అన్ని సినిమాలు తమన్ మ్యూజిక్ డైరెక్టర్.. అతనితో ప్రత్యేక అనుబంధం ఉంది.. నాకెరీర్‌లో బెస్ట్‌ప్రొడ్యూసర్స్ మైత్రీ మూవీస్ మేకర్స్. వాళ్లతో సినిమాలు చేస్తూనే ఉంటాను. నా క్రాక్ మూవీ రిలీజ్ కాకముందే నవీన్‌గారు మాసినిమాచేయాలని చెప్పారు. క్రాక్ సినిమాకి ముందే నన్నుఫిక్స్ చేసుకున్నారు. నా మీద వాళ్లకి ఉన్న నమ్మకం ఇది. అంత గొప్ప అనుబంధం వారితో ఉంది.. అద్భుతమైన నిర్మాతలు రెండు పెద్దసినిమాలను చేస్తున్నప్పటికీ ఎంతో బ్యాలెన్సన్స్‌గా రిలీజ్ చేయటం మామూలు విషయం కాదు.. రియల్లీ హ్యాట్సఫ్. ప్రస్తుతం వీరసింహారెడ్డి సక్సెస్‌ను ఒక ఫ్యాన్‌గా ఎంజాయ్ చేస్తున్నా.

# 'సితార' లో విజయ్ దేవరకొండ చిత్రం

స్టార్ హీరో విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న విడి 12 కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్ చేతులు కలిపాయి. యువసంచలనం విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్ మెంట్స్ ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో కలిసి ఓ చిత్రాన్ని రూపొందించనుంది.. విజయ్ కెరీర్‌లో 12వసినిమాగా తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఎస్.నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో గౌతమ్ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ జెర్సీ చిత్రం కోసం జతకట్టారు. జాతీయ అవార్డు విన్నింగ్ స్పోర్ట్స్ డ్రామా హిట్ అయిన సంగతి తెలిసిందే.. కాగా తెలుగు



హిందీ పరిశ్రమల్లో ప్రతిభగల దర్శకుడిగా గౌతమ్ తిన్ననూరి నిరూపించుకున్నారు. అందరి అంచనాలకు అనుగుణంగా ఈచిత్రాన్ని అందిస్తున్నామని మేకర్స్ తెలిపారు. ఇది భూమి బద్ధలైపోయేది.. అత్యంత భారీగా ఉంటుందని తాము చెప్పట్లేదని, కానీ అద్భు తమైన విషయం అని మాత్రం చెప్పగలమని నిర్మాత నాగవంశీ అన్నా రు. విజయ్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తొలిసారిగా చిత్రం చేయటంపై అందరి లో ఆసక్తి నెలకొంది. నటీనటులు ఇతర వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# శ్రుతిపాత్రలో తమని తాము చూసుకుంటారు

సంక్రాంతికి కుటుంబ కథాచిత్రంగా రాబోతోంది. కళ్యాణం కమనీయం.. కొత్తగా పెళ్లయిన జంట మధ్య సాగే ఈ న్యూఏజ్ ఫ్యామిలీ డ్రామాలో సంతోష్ శోభన్, ప్రియా భవానీ జంటగా నటిస్తున్నారు.. యూవి కాన్సెప్ట్స్ నిర్మించిన ఈచిత్రంతో అనిల్‌కుమార్ ఆళ్లను దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. తన తొలి తెలుగు సినిమా సంక్రాంతికి విడుదల కానుండటంతో ప్రియా భవానీ మీడియాతో మాట్లాడింది. తమిళ్‌లోచాలా సినిమాలు చేశాను.. యూవీ లాంటి పెద్ద బ్యానర్‌తో తెలుగులోలాంచ్ కావటం చాలా సంతోషంగా ఉంది.. నిజజీవితానికి దగ్గరగా హృద్యంగా ఉండే చిత్రంటే నాకు చాలా ఇష్టం.. అలాంటి ఒక మంచి కథతో తెరకెక్కింది. ఒక మంచి టీమ్‌తోపని చేసినందుకు ఆనందంగా ఉంది. పనిలేని భర్త శివ, ఉద్యోగానికెళ్లే భార్య శ్రుతి..ఇద్దరి మధ్య చుట్టూ ఉన్న వాళ్ల మాటలు, అభిప్రాయాల వల్ల మొదలైన ఒక సమస్య ఎంత దూరం వెళ్లింది అన్నదే సినిమా .. శ్రుతిపాత్రకి నాకు దాదాపు 90శాతం పోలికలున్నాయి.. అలా ఆ పాత్ర పోషించ టంలో నాకు పెద్దగా కష్టపడాల్సిన అవసరం రాలేదు. ఈఏడాదిలో నాగచైతన్యతో దూత, సత్యదేవ్ 26వ చిత్రంలో నటించనున్నాను. కొత్త కథలు వింటున్నాను.




# నాని 'దసరా' షూటింగ్ కంప్లీట్



నాచురల్ స్టార్ నాని పాన్‌ఇండియా చిత్రం దసరా.. మార్చి 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసినిమా ప్రమోషన్ మెటీరియల్‌కు మంచి ఆదరణ వస్తోంది. ముఖ్యంగా ధూమ్ ధామ్ పాటకు అద్భుత మైన స్పందన వచ్చింది.. తాజాగా సినిమా షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తయింది. ప్రస్తు తం ఈచిత్రానికి సంబంధించిన పోస్ట్‌ప్రొ డక్షన్ పనులు జరుగుతునానయి.. ఈసినిమాలో నానికి జోడీగా కీర్తిసురేష్ నటిస్తోంది.. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈసినిమాతో శ్రీకాంత్‌ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.



**న్యూఈవెంట్ లుక్:** హైదరాబాద్ ఎఎస్‌రావ్ నగర్‌లో 'ఎస్‌విసి సినిమాస్' ప్రారంభోత్సవంలో స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు కుమార్తె హన్షితారెడ్డి, నిర్మాత శిరీష్ తనయుడు ఆశిష్‌రెడ్డి, అంకితారెడ్డి..



# గోదా రంగనాథుల కల్యాణం



విల్లుపుత్తూరు గ్రామంలో గోదాదేవి శ్రీ భట్టనాథుడను విష్ణుభక్తునకు పూలవనంలో లభించిన కుమార్తె. భట్టనాథుడు విష్ణువును చిత్తమునందు ధరింపచేసుకొన్నవాడు కనుక ఆయనను విష్ణుచిత్తుడని పిలిచేవారు. అతనికి లభించిన బాలికకు కొద్దై, గోదా అని నామకరణం చేసి, భార్యాభర్తలు అల్లారుముద్దుగా పెంచుకున్నారు. విష్ణుచిత్తుడు నిత్యము విష్ణు దేవాలయమునకు పూలను భగవత్ కైంకర్యమునకు తీసుకొని వెళ్లి సేవించుకునేవాడు. అతను సిద్ధం చేసుకున్న పూవులను, పూమాలలను ముందుగా అతని కుమార్తె గోదా అలంకరించుకుని తిరిగి తండ్రి దేవాలయమును వెళ్ళు సమయంలో యధాస్థానంలో ఉంచేది. ప్రతీ రోజు గోదాదేవి ధరించిన మాలలే స్వామికి అలంకరణ చేయడం జరుగుతోంది. ఒక రోజు విష్ణుచిత్తుడు పూవుల మధ్య ఒక కేశమును గమనించి, దానిని స్వామికి అలంకరించకుండా వెనుదిరిగెను. తర్వాత విషయము తెలుసుకుని, స్వామికి తన కుమార్తె ద్వారా జరిగిన అపచారమను గ్రహించి విచారిస్తాడు. తన కుమార్తె చేసిన అపచారమను మన్నించమని కోరుతాడు. స్వామి వారు స్వప్నమందు విష్ణుచిత్తునకు సాక్షాత్కరించి గోదా చేసిన అపరాధమేమియు లేదని, ఆమె ధరించిన మాలలే తనకు సమర్పించమని తెలియచేస్తారు. ఆ తరువాత గోదాదేవి ధరించిన మాలలే స్వామికి సమర్పిస్తాడు. తన మనోరధము నెరవేరుటకు పూర్వము గోపికలొనర్చిన శ్రీవ్రతమును గోదా కూడా చేయ సంకల్పించెను. కేవలము తన శుభము, తన క్షేమము అనే ఆలోచన కాకుండా సమాజ హితాన్ని కోరడమే శుభకరం. అదే గోదా తలపెట్టినది. యుక్తవయస్సు వచ్చిన గోదాదేవి తన చెలికత్తెలతో కలిసి శ్రీవ్రతమనెడు ధనుర్మాస వ్రతమును చేపట్టి, ముప్పై పాశురాలు గానం చేసి భక్తి శ్రద్ధలతో తిరుప్పావై పూర్తి చేసినది. తిరుప్పావై విష్ణువును కీర్తిస్తూ, గోదాదేవి మూలద్రావిడంలో గానం చేసిన ముప్పై పాశురాల గీతమాలిక. ఇవి పన్నిధాళ్వారుల రచించిన నాలాయిర దివ్య ప్రభంధంలో ఒక ముఖ్యభాగం. తమిళ సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నది. మొదటి అయిదు పాశురాలు, తిరుప్పావై యొక్క ముఖ్య ఉద్దేశ్యము తెలియచేస్తాయి. చిత్తశుద్ధితో ప్రార్థిస్తే వానలు కురిసి, పంటలు పండి సుభిక్షంగా ఉంటుంది. శ్రీకృష్ణుని పూవులతో పూజిస్తే పాపాలు నశిస్తాయి. తరువాత పది పాశురాలలో గోదాదేవి చెలికత్తెలతో కలిసి ప్రకృతి అందాలను వర్ణించే అంశాలు. చెలికత్తెలను నిదుర లేపుతూ కృష్ణుని స్తుతిస్తూ పాడు పాశురగానం. తరువాత ఐదు పాశురాలు గోదాదేవి చెలికత్తెలతో కలిసి చేసే దేవాలయం సందర్శన, భగవంతుని మేల్కొలుపుట ఉంటుంది. తరువాత తొమ్మిది పాశురలు భగవద్విలాసాన్ని వర్ణిస్తాయి. చివరి పాశురంలో గోదాదేవి తాను విష్ణుచిత్తుని కుమార్తెనని, ఈ మూడు పదుల పాశురాలు తాను రచించి పాడినవని, ఎవరైతే వీటిని భక్తితో గానం చేస్తారో వారికి భగవత్కృప తప్పక కలుగునని ఉద్ఘాటిస్తుంది. ఆ తరువాత భూదేవి అవతారమైన గోదాదేవి, రంగనాథుని వివాహం చేసుకొనుటకు సుముఖత వ్యక్తం చేయగా, స్వామివారి ఆదేశానుసారం మానవకాంతైన గోదాదేవిని, విగ్రహారూపంలో వున్న విష్ణుమూర్తి రంగనాథునితో వివాహం జరిపించాడు విష్ణుచిత్తుడు. వివాహం జరిపించుకున్న గోదాదేవి రంగనాథునిలో లీనమవ్వటం చూసి విచారిస్తున్న విష్ణుచిత్తునకు జ్ఞానోపదేశం చేసి మాయనుండి ముక్తిని స్వామివారు ప్రసాదిస్తారు. వ్రతఫలముగా గోదాదేవి భోగిరోజు సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన రోజున వైభవముగా రంగనాథునితో కళ్యాణము జరిగెను. ఆనాటితో తిరుప్పావై ముప్పై పాశుర గానము పూర్తికాబడెను. గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై నేటికి మన దేవాలయాలలో ధనుర్మాసం సూర్యుడు ధనుస్సు రాశిలో ప్రవేశించినప్పటి నుండి సూర్యుడు మకరరాశిలో ప్రవేశించేంతవరకు సుమారు 30 రోజులు జరుపుతున్నారు. ఈ వ్రతము చేసిన కన్యలు మన హైందవ సంప్రదాయం పద్ధతిలో వరునితో పాణిగ్రహణం పొందవచ్చును. గోదాదేవి నిత్యం తాను ధరించిన మా స్వామికి ధరింపచేసేది కనుక ఆముక్తమాల్యద కూడా పిలువబడుతోంది నామాంతరము దొద్దై, చూడిక్కొడుత్త



నాచ్చియారు. ఆండాళ్, ఆముక్త మాల్యద. ఈమె జన్మస్థలం శ్రీరంగం. ఆమె నల సంవత్సరం, కర్కాటక మాసం, పుబ్బా నక్షత్రము, ఆషాడ శుద్ధ చతుర్దశి రోజు సుమారు శ్రీ.శ.776 భూదేవి అంశతో జన్మించినదని అంచనా. శుభం భూయాత్.

- డా.దేవులపల్లి పద్మజ

# 29వ పాశురం

**శిత్తుం శిఱుకాలే వందున్నైచ్చేవిత్తు, ఉన్ పొత్తామరై మడియే పోత్తుం పొరుళ్‌కేళాయ్**
**పెత్తంమేయ్‌త్తుణ్ణుం కులత్తిల్ పిఱందు, నీ కుత్తేవల్ ఎంగళైకొక్కొళ్ళావల్ పోగాదు,**
**ఇత్తైపఱై కొళ్వానన్ఱుగాణ్ గోవిందా,**
**ఎత్తైక్కుమేళేఖ పిఱవిక్కుం, ఉందన్నోడు**
**ఉత్తోమేయావోం ఉన్కక్కునాం ఆట్చెయ్‌వోం**
**మత్తైనం కామంగళ్ మాత్తేలో రెంబావాయ్ .**

## తిరుప్పావై



**భావం:** బాగా తెలవారకముందే వచ్చి మిమ్ములను సేవించాలి. తామరపూలవంటి సుందరము లైనట్టి పాదములకు వందనములు. మేము వచ్చి కారణము తెలుపు తాము. పశువులను మేపుతూ జీవనం సాగించు గోపకుల వంశములో పుట్టిన మీరు అంతరంగ కైంకర్యములు మాచే స్వీకరించుట తగదు. నేడు 'పర' తీసుకొని వెళ్లుటకు రాలేదు. ఓగోవిందా ఏడేడుజన్మలు మీతో విడిపోని బంధము మాకు కావలెను. దాస్యముచేయ దలచాము. మా ఇతర కోరికలను పోగొట్టుము.

**ఫలం :** సంపూర్ణ శరణాగతి'

# 30వ పాశురం

**వంగక్కడల్ కడైంద మాదవనై క్కేశవనై**
**తింగళ్ తిరుముగత్తు చ్చేయిళై యార్ శెన్ఱిఱైంజి,**
**అంగప్పఱైకొండవాత్తై: యణిపుదువై**
**పై ్ఎంగమల తణ్ణైరియల్ పట్టర్‌పిరాన్ కోదై శొన్న**
**శంగ త్తమిళ్ మాలై ముప్పదుం తప్పామే,**
**ఇంగు ఇప్పరిశురైప్పార్ ఈరిరండు మాల్వరైత్తోళ్,**
**శెంగణ్ తిరుముగత్తు చ్చెల్వత్తిరుమాలాల్,**
**ఎంగుం తిరువరుళ్ పెత్తు ఇన్బురువ రెంపావాయ్**

**భావం:** పాలసముద్రమును మథించగా వచ్చిన లక్ష్మీదేవిని పొందిన మాధవుడు, బ్రహ్మరుద్రాదులను నియమించినవాడు, చంద్రుని పోలిన ముఖముగలవాడు, అందమైన ఆభరణములు ధరించి గోపికలచే స్తుతించబడినవాడు అయిన కృష్ణుణ్ణి 'పర'యను సాధనమును లోకుల కొరకు, తమకు భగవత్ దాస్యము గోపికలు కోరుతున్నారు. శ్రీవల్లి పుత్తూరులో కల విష్ణుచిత్తుడి కుమార్తె అయిన గోదా తామర పూలతో తయారైన పూలమాలలు ధరించి గోపికలను సమూహాములుగా అనుభవించిన ద్రవిడభాషలో వ్రాసిన ముప్పది పాశురములు క్రమము తప్పకుండ పాడిన నాలుగు భుజములు గలవాడు ఎర్రనైన వాత్సల్యపూర్వకమగు నేత్రములు కలవాడు ఐశ్వర్యముచే పూర్ణుడుఅయిన శ్రీవల్లభుడగు నారాయణుడు మనపై కరణజూపును ఆనందము నిచ్చును. **ఫలం:** 'శ్రీమపతికటాక్షం'

# సంక్రాంతి లక్ష్మి

ఉత్తరాయణం ప్రవేశించే
పుణ్య, పవిత్రమైన కాలం
పుష్యమాసం, హేమంత ఋతువు
అందమైన, ఆకర్షణీయమైన కాలం
సిరిసంపదలకు, ప్రకృతి శోభకు
మకర సంక్రాంతి పెట్టింది పేరు
ముచ్చటైన మూడురోజుల పండుగ
అందచందాలకు అడుగడుగున
ప్రదర్శిస్తుంది హేమంతలక్ష్మి
ముంగిట్లో రంగవల్లులు
వాకిట్లో గొబ్బెమ్మలు
కోడి పందాలు, గాలిపటాలు
విధుల్లో హరిదాసులు, డూడూబసవన్నలు
పెరిట్లో బంతిపూల రేకులపై
మిలమిల మెరిసే మంచు ముత్యాలు
ప్రకృతి అంతా ఆహ్లాదకరం
ఆనందాన్ని తీసుకొస్తుంది ధాన్యలక్ష్మి
హుందాగా నడిచి వస్తుంది సంక్రాంతి లక్ష్మి

–కాయల నాగేంద్ర, హైదరాబాద్

# హుషారెక్కించే భోగి పండగ





**నూతన సంవత్సరం** ఆరంభంలో తెలుగు వారికి అత్యంత ముఖ్యమైన పర్వదినం సంక్రాంతి ఇది మూడు రోజుల పండుగ. ముందు రోజు వచ్చేది 'భోగి' తర్వాత వరుసగా సంక్రాంతి, కనుమ వస్తాయి మంచి చలిలో ఈ పండుగ రావడం, ఆ చలికి భోగి మంటలు వేయడం సర్వ సాధారణ భోగి మంటలలో అన్నీ పాత వస్తువులు, చెత్తాచెదారం అన్ని కుప్పగా పోసి తగలబెడతారు కుర్రాళ్ళు, యువతులు ఉత్సాహంగా చప్పట్లు చరుస్తూ, భోగి మంటలు ఉవ్వెత్తున పైకి లేస్తుంటే ఆ వెచ్చని వెలుగులో గుంపులుగా చేరి పాటలు పాడటం కద్దు. 'భోగి మంటల్లో భోగిమంటలు' అని అందరూ ఒకరి చేయి ఒకరు పట్టుకుని ఆ భోగి మంటలు తగ్గేదాక కేరింతలు కొడుతూనే ఉంటారు. అలా వారు కేరింతలు కొడుతూ ఉంటే వృద్ధాప్యంలో ఉన్న వారు అక్కడ చేరి వణుకుతూ చలికి ఆ భోగిమంటలు దగ్గర కూర్చొని చేతులు కాపు కుంటూ ఆనందిస్తారు. ఆ రోజు తెల్లవారుజామున ఈ హడావుడి మొదలవుతుంది. తెల తెలవారుతుండగా ప్రతి ఒక్కరూ ఇంటి ముందు పేడతో అలికి అందమైన రంగవల్లులతో వాటి మధ్యన గొబ్బెమ్మలు పెట్టి అలరిస్తారు. ఇంటి ప్రధాన ద్వారం వద్ద పూలతో అందంగా అలంకరిస్తారు. గృహం అంతా అగరుబత్తుల సువాసనలు వెదజల్లుతూ ఉంటుంది. సంక్రాంతికి ప్రధాన ఆకర్షణ అల్లుళ్ల రాక. ఇక వారికి మరదళ్ల ఉంటే ఆ కొలహాలమే వేరు. అల్లుళ్ల కూడా వారితో పాలు పంచుకుంటూ నవ్వుతూ ఆనందిస్తారు. మరదల్లు అయితే బావను ఆట పట్టించడం మామూలే గృహాలలో పిండి వంటలు నోరు ఉరిస్తాయి ప్రధానంగా భోగి రోజున రొట్టెలు ప్రతి ఇంటా ఉంటాయి. కలగూర, తీపి నువ్వుల పిండి వీటితో చేసే వంటకం బహు ప్రీతిగా ఉంటుంది. అందరూ కలుసుకుని భోజనాల దగ్గర చేసే సందడి, నవ్వులు, పువ్వులు ఓ కొత్త కాంతి ప్రతి గృహంలో కొట్టొచ్చినట్లు ఉంటుంది. సాయంత్రం పసి పిల్లలు, ఆరు , ఏడు సంవత్సరాల పిల్లలకు భోగి పండ్లు వారి శిరస్సు పైన పోస్తారు భోగి పండ్లు అంటే రేగు పండ్లే ఒక బుట్టలో కాని పెద్ద తట్టలో కాని రేగుపండ్లు, చిన్న చిన్న చెరకు గడలు, చిల్లర నాణేలు



కలిపి, పిల్లలను పీటలపై కూర్చోబెట్టి ఇంటిల్లి పాది వారికి భోగి పండ్లు పోస్తారు. ఇలా పోయడం వల్ల వారికి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని చెడు ప్రభావాలు, వ్యతిరేకతలు ఏవీ కూడా దరికి రావని ముఖ్యంగా అనారోగ్యం రాదని పిల్లలు మానసికంగా శారీరకంగా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అది పిల్లలకు కూడా ఒక అనిర్వచనీయమైన అనుభూతిని, ప్రధానంగా ఆశీర్వాదాలు పిల్లలకు ఉంటాయని చెబుతారు. అందుకే చుట్టుప్రక్కల పెద్ద వాళ్లతో భోగి పండ్లు పోయిస్తూ ఉంటారు భోగి పండుగ రోజున భోగి పండ్లు పోయడం మన ఆచారం. సంప్రదాయం కూడాను మొత్తానికి భోగి ఓ పసందైన పండుగ భోగి మంటలతో కొత్త ఉదయం సంవత్సరం పొడవునా ఉండాలని కోరుకుంటారు. ఈ భోగి రోజున ప్రతి తెలుగు వారి గృహం కళ కళ లాడటం, ఉత్సాహంగా సంతోషంగా కేరింతలతో ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆ దైవాన్ని కోరుకుంటూ, ప్రతి ఒక్కరికి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు.

- కనుమ ఎల్లారెడ్డి.

# పోషకాల గని చిక్కుడు

ఈ సీజన్‌లో దొరికే చిక్కుళ్లని కొంతమంది ఎంత ఇష్టంగా తింటారో మరికొందరు అంత నిర్లక్ష్యం చేస్తారు. కానీ వీటిల్లో పోషకాల గురించి తెలిస్తే మాత్రం అసలు వదిలిపెట్టరు..

- చిక్కుళ్లని పోషకాల గనిగా చెప్పు కోవచ్చు. వీటిల్లో పీచు అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గించి.. గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలు రాకుండా చూస్తుంది. దాంతో అధిక బరువు తగ్గుతుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గి. గుండె ఆరోగ్యం సురక్షితంగా ఉంటుంది. హైబిపి అదుపులోకి వస్తుంది. శరీరంలో రక్త సరఫరా సజావుగా జరుగుతుంది.
- మధుమేహం ఉండేవారు చికుళ్లని ఆహారంలో చేర్చుకుంటే షుగర్ స్థాయిలు అదుపులో ఉంటాయి. వీటిల్లో ఐరన్, కాల్షియం అధికంగా ఉంటాయి. రక్తహీనతతో బాధపడేవారు చిక్కుడు గింజలతో చేసిన కూరలు తింటే మంచిది. వీటిల్లోని కాల్షియం ఎముకలను దృఢంగా మారుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారం ఇది. మనలో రోగ నిరోధకశక్తిని పెంచుతుంది.
- చిక్కులు



తప్పిస్తాయ్! చిక్కుడు గింజల్లో ఫొలేట్ పుష్కలంగా ఉంటుంది. ఇది గర్భస్థ శిశువు. అవయవాలు, మెదడు అభివృద్ధి చెందడానికి ఉపకరిస్తుంది. గర్భం ధరించిన తొలినాళ్లలో చిక్కుడు కాయలు తినడం వల్ల శిశువుకి న్యూరల్ ట్యూబ్ డిఫెక్ట్స్ రాకుండా ఉంటాయి.

- పార్కిన్‌సన్స్ వ్యాధి ఉన్నవారిలో.. మెదడులో డోపమైన్‌ని విడుదల చేసే కణాలు మరణిస్తుంటాయి. తిరిగి ఆ కణాలు ఉత్పత్తి అయ్యేందుకు మందులు ఇస్తుంటారు. ఇలాంటి వారు చిక్కుళ్ల తినడం వల్ల కాస్త ఉపశమనం దొరుకుతుందట. చిక్కుళ్లలో ఉండే ఎల్-డోపా అనే రసాయనమే ఇందుకు కారణమని పరిశోధనలు చెబుతున్నాయి. ❑

## చెలి చిట్కా

పావుకప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్‌బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది. ❑

# ముత్యాల ముగ్గు



15 చుక్కలు
8 వచ్చే వరకు



మౌనిక



కె. లక్ష్మీసరోజారెడ్డి
జంగారెడ్డి గూడెం

15 చుక్కలు
8 వరకు మధ్య






శశి గంగారామ్
బేగంపేట్

7 – 1
సరి చుక్కలు



పద్మపుల్లమరాజు
సీతారాంబాగ్
హైద్రాబాద్



15 చక్కల
5 వరసలు
ఇటు అటు
వదిలి 5 వరకు

చంద్రకళ ఆలూరు
జాంబాగ్
హైద్రాబాద్




17 చుక్కలు
3 వరుసలు
ఇటు ఇటు
వదిలి
3 వరకు

# బాలింతలకు మేలు చేసే నారింజ

ఈ కాలంలో నారింజ పండ్లకు లోటు లేదు. కానీ కమలాలను ఇష్టపడినట్లుగా వాటి పట్ల మక్కువ కలగదు. ఆ ఆకుపచ్చ రంగు చూడగానే పుల్లగా ఉంటాయనో, జలుబు చేస్తుందనో మనలో చాలామంది వెనకడుగు వేస్తుంటాం. కానీ సీజన్లలో దొరికే పండ్లను తప్పకుండా తినమంటున్నారు ఆహార నిపుణులు. నారింజలు ఎంత మేలు చేస్తాయో తెలుసుకుంటే వాటిని నిర్లక్ష్యం చేయరు.

- నారింజలో పొటాషియం, క్యాల్షియం, విటమిన్లు, ప్రొటీన్లు, పీచు ఉన్నందున ఇదెంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా మెండుగా ఉన్న సి-విటమిన్ రోగనిరోధకశక్తిని పెంచి జలుబూ జ్వరాల వంటి సాధారణ సమస్యలు మొదలు ఇతర అనారోగ్యాలనూ రానివ్వదు.
- గర్భిణీ, బాలింత, నవజాత శిశువులకు అవసరమైన బి-9 విటమిన్ నారింజలో సహజ సిద్ధంగా దొరుకుతుంది.
- నారింజ రసంతాగడం వల్ల కంటిచూపు మెరుగ్గా ఉంటుంది. చర్మం మృదువుగా, నిగారింపుతో ఉంటుంది.



- మధుమేహ రోగులు కూడా నారింజ పండ్లు భేషుగ్గా తినొచ్చు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తాయి.
- ఎనీమియాతో బాధపడుతున్న వారు ఈ రసం తీసుకోవడం వల్ల సత్వర ఫలితం ఉంటుంది.
- వీటిలోని పీచు జీర్ణప్రక్రియకు దోహదం చేస్తే, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు గాయాలను త్వరగా మాన్పుతాయి.
- శరీరం ఐరన్‌ను త్వరగా గ్రహించేలా చేస్తాయి పండ్లు. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తాయి. గుండెజబ్బులు, ఆర్థరైటిస్‌లను నియంత్రిస్తాయి. క్యాన్సర్, అల్జీమర్స్ లాంటి మహమ్మారులను నిరోధిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి.
- ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతాయి. కండరాలను బలోపేతం చేస్తాయి. రక్తపోటును అదుపులో ఉంచుతాయి.
- ఈ పండును వెంటనే తినాలి. ఆలస్యమైనకొద్దీ సి-విటమిన్ ఆవిరైపోతుంది. ❑

# మంకీపాక్స్- 2



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

ఇది ఎక్కువగా విదేశీ ప్రయాణీకుల్లో, పిల్లల్లో, పురుషుల్లో కన్పిస్తుంది

**వ్యాధి లక్షణాలు:..** ఇది మూడు రకాలుగా కన్పిస్తుంది.

1. రాష్ రావడానికి ముందే ఫ్లూ జ్వరం లక్షణాలు కన్పించడం. 2. కొందరిలో రాష్ వచ్చిన తర్వాతనే ఇతర లక్షణాలు కన్పించడం.
3. కొందరిలో రాష్ మాత్రమే కన్పించడం ఉంటుంది.

చలి, వణుకు,జ్వరం, తలనొప్పి, నీరసం, కండరాల నొప్పులు, వళ్ళునొప్పులు, నిస్సత్తువ, పొక్కులు మొదట మొటిమలు లాగా ఉండి నీటి పొక్కులు ఏర్పడి చీము పట్టి దురదలుంటాయి. మొదట జననేంద్రియాలు, ముఖం పై 95%, అరిచేతులు, అరికాళ్లపై 75% ఆసనం, కాళ్ళు, ఛాతీ, నోరు, కళ్ళు 20% పై పొక్కులు ఎక్కువగా కన్పిస్తాయి. తర్వాత జెనిటల్, నోటిలో అల్సర్స్ ఏర్పడతాయి. కండల్లకలక, తుమ్ములు, దగ్గు, కండ్లకలక, వికారం, వాంతులు, లింఫ్ గ్రంథుల వాపు హైడ్రేషన్, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలుంటాయి. ఇది ఎక్కువగా విదేశీ ప్రయాణీకుల్లో, పిల్లల్లో పురుషుల్లో కన్పిస్తుంది.

**కాంప్లికేషన్స్ :** బ్రాంకో న్యూమోనియా, ఎన్‌సెఫలైటిస్, ఛాతీలో నొప్పి, మెడ పట్టేయడం, చూపు తగ్గడం, కండ్ల కలక, సెప్సిస్

సురక్షిత శృంగారం పాటించాలి.

దీనికి వాక్సిన్ లేదు. సాల్మ్ పాక్స్ వాక్సిన్ వేసుకోవచ్చు.



**వ్యాధి నిర్ధారణ :** 1. వైరస్ న్యూట్రలైజేషన్ టెస్ట్ (విఎన్‌టి) ద్వారా 2-3 రోజులకి మంకీపాక్స్ వైరస్ ఆంటిబాడీస్‌ని గుర్తించవచ్చు. 2.పిసిఆర్ టెస్ట్ దీని ద్వారా వైరల్ డిఎన్ఎని గుర్తించవచ్చు
3. సీరాలాజీ – ఆర్థ్రోపాక్స్ వైరస్ ఎలీసా ద్వారా వ్యాధిని గుర్తించవచ్చు.

ఇది దానంతట అదే 2-4 వారాలకి తగ్గిపోతుంది. కొందరిలో ఎటువంటి చికిత్స అవసరం లేదు. దీని వల్ల ఎవ్వరూ మరణించలేదు. ఇండియాలో మొదటిసారి జూలై 31 2022లో 22 ఏళ్ళ యువకుడు మంకీపాక్స్ ద్వారా మరణించడం జరిగింది. ❑

ఆరోగ్య భాగ్యం

# వరల్డ్ హాకీ మెగాటోర్నీలో భారత్ బోణీ



**భువనేశ్వర్:** హాకీ ప్రపంచకప్‌లో భారత జట్టు బోణీచేసింది. స్వదేశంలో జరుగుతున్న మెగా టోర్నీలో బోణీకొట్టింది. గ్రూప్ డిలో భాగంగా శుక్రవారం జరిగిన పోరులో భారత్ 2:0గోల్స్ తేడాతో స్పెయిన్‌పై జయభేరిమోగించింది. 60 నిమిషాల ఆటలోభారత్‌పూర్తి ఆధిపత్యాన్ని

## స్పెయిన్‌పై 2:0 గోల్స్‌తో విక్టరీ

ప్రదర్శించింది. భారత్ తరపున అమిత్‌రోహిదాస్ 12వ నిమిషంలోను, హార్థిక్‌సింగ్ 26వ నిమిషంలోను చెరోగోల్‌చేసారు. భారత గోల్‌కీపర్ కృష్ణపాఠక్ మూడు సార్లుప్రత్యర్థిని గోల్‌చేయనీయకుండా అడ్డుకున్నాడు. ఈమ్యాచ్‌లో గెలిచిన భారత ఖాతాలో మూడు పాయింట్లుచేరాయి. భారత్ తర్వాతమ్యాచ్‌ను ఈనెల 15న ఇంగ్లండ్‌తో ఆడనుంది.

ఆట ఆరంభంనుంచే భారత్ అదరగొట్టింది. బంతిని ఎక్కువసేపు తన నియంత్రణలోనే ఉంచుకుంటూ ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచింది. తొలి క్వార్టర్‌లో లభించినపెనాల్టీకార్నర్‌ను గోల్‌గామిలిచిన రోహిదాస్ భారత గోల్స్ ఖాతా తెరిచాడు. రెండోక్వార్టర్‌లో హార్థిక్‌ఫీల్డ్‌గోల్‌తో భారత్ ఆధిక్యం మరింత పెరిగింది. చివరి రెండు క్వార్టర్స్‌లో గోల్స్‌కోసం స్పెయిన్‌చేసిన ప్రయత్నాలను భారత డిఫెన్స్ అడ్డుకుంది. ఇకగ్రూప్‌డిలోనే జరిగినమరోపోరులో ఇంగ్లండ్ 5:0గోల్స్‌తేడాతో వేల్స్‌పైనెగ్గింది. ఇంగ్లండ్ తరపున లియామ్ 27వ, 37వ నిమిషాల్లో రెండు గోల్స్‌చేసాడు. పార్క్ నికోలస్ ఒకటవ నిమిషం రూపర్‌ఫిల్ 41వ నిమిషంలోను, నికోలస్ 57వ నిమిషంలో చెరొకగోల్‌చేసారు. ఇకగ్రూప్‌ఎలో కూడా రెండు మ్యాచ్‌లు జరిగాయి. తొలిమ్యాచ్‌లో అర్జెంటీనా 1:0గోల్‌తేడాతో దక్షిణాఫ్రికాపై నెగ్గింది.

అర్జెంటీనా తరపున కసెల్లా 42వ నిమిషంలో గోల్‌చేసి తన జట్టును గెలిపించాడు. ఇదేగ్రూపులో జరిగినమరో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 8:0 గోల్స్ తేడాతో ఫ్రాన్స్‌పై జయభేరి మోగించింది. ఆస్ట్రేలియా తరపున జెరెమి 26వ, 28వ, 38వ నిమిషాల్లోక్రెయిగ్‌టామ్ 8వ, 31వ, 44వ నిమిషాల్లో మూడు గోల్స్‌చొప్పునచేసి హ్యాట్రిక్‌సాధించారు. ఫ్లైయిన్ 26వ నిమిషంలోను టామ్ 53వ నిమిషంలోనూ చెరొకగోల్‌చేసారు.



## టెన్నిస్‌కు సానియా మీర్జా గుడ్‌బై!

**హైదరాబాద్:** భారత స్టార్ టెన్నిస్‌క్రీడాకారిణి సానియా మీర్జా త్వరలో తాను టెన్నిస్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించింది. శుక్రవారం తన ట్విట్టర్‌ఖాతాలో రిటైర్మెంట్‌పై ఉద్వేగభరితంగా పోస్టు చేసింది. ఆస్ట్రేలియన్ ఓపెన్, దుబాయ్ ఓపెన్ తర్వాత ఆటకు వీడ్కోలు పలకనున్నట్లు వెల్లడించారు. ఈ టోర్నీలు తనకు చివరివని మూడుపేజీల నోట్‌ను ట్వీట్‌కు జతచేసింది. ఫిబ్రవరిలో దుబాయ్ వేదికగా జరిగే ప్రపంచ టెన్నిస్ అసోసియేషన్ 1000వ టోర్నీతో తాను కెరీర్‌ను ముగించనున్నట్లు సానియా ఇటీవలే ఒక ఇంటర్వ్యూలో వెల్లడించింది. 36 ఏళ్ల సానియా కొత్త ఏడాదిలోముందుగా ఆస్ట్రేలియా ఓపెన్ ఆడేందుకు సిద్ధం అవుతోంది. అందులో కజకిస్థాన్‌క్రీడాకారిణి అనా డనిలినాతోకలిసి ఆమె మహిళల డబుల్స్‌లో పోటీపడనుంది. ఇదే ఆమెకు చివరి గ్రాండ్‌స్లామ్ కానున్నది. టోర్నీ తర్వాత దుబాయ్‌లో ఆమె కెరీర్‌లో చిట్టచివరిటోర్నీ ఆడనుంది. గత ఏడాది యుఎస్ ఓపెన్ ఆడి ఆటకు గుడ్‌బై చెప్పాలనుకున్న సానియాకు గాయం అడ్డంకిగా మారింది. అందుకే రిటైర్మెంట్‌ను వాయిదావేసుకుంది. తన ఆటతీరుతో భారత టెన్నిస్ ముఖచిత్రాన్నే మార్చేసింది. ఎంతోమంది యువతులకు ఆదర్శంగా నిలిచింది. టెన్నిస్‌కోర్టులో అడుగుపెట్టేలా స్ఫూర్తినిచ్చింది. భారత్‌కు లెక్కలేనన్ని టైటిల్స్ అందించింది. అంతర్జాతీయ వేదికలపై భారత మూడురంగుల జెండా రెపరెపలాడేలా చేసింది.30 ఏళ్లుగ ఆసుదీర్ఘంగా సాగిన తన టెన్నిస్‌ప్రస్థానానికి ఇక సెలవు అంటూ ముగింపుపలికింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆడేందుకు అక్కడికి చేరుకున్న సానియా మీర్జా ఇక అదే చివరి టోర్నీ అని ప్రకటించింది. లైఫ్ అప్‌డేట్ అంటూ ట్విట్టర్‌లో ఎమోషనల్ పోస్టుచేసింది. 30 ఏళ్లకిందట ఆరేళ్ల ఓచిన్నారి తన తల్లితోకలిసి హైదరాబాద్ నిజామ్‌క్లబ్‌లో టెన్నిస్ కోర్టుకువెళ్లింది. చిన్నవయసు కావడంతో అక్కడ కోచ్ తనే నేర్చుకుంటుంది అన్నారు. నాటినుంచి ప్రారంభించినపోరాటం ఎన్నో ఒడిదొడుకులు కష్టాలను ఓర్చుకుంటూ గ్రాండ్ స్లామ్‌టోర్నీ ఆడేందుకు దేర్‌చేసామని భారత్‌తరపున ఎన్నో అత్యున్నత వేదికలపై ఆడే అవకాశం రావడం ఎంతో గర్వకారణమని సానియా తన ట్వీట్‌లోపేర్కొంది.

## హాకీ ట్రోఫీపైనా పాక్ కుట్రలు!

### భారత్ అల్టిమేటమ్‌తో చివరకు మార్పులు



**న్యూఢిల్లీ:** కాశ్మీర్‌కోసం పాకిస్థాన్ 1947నుంచి కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. యుద్ధంచేసినా ఓడిపోవడంతో భారత్‌ను నేరుగా ఎదుర్కొనలేదని గ్రహించినపాక్‌ఉగ్రవాదులకు చేయూతనిస్తోంది. ఈసారి హాకీ వరల్డ్‌కప్‌కు ఒడిశా ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. హాకీ ప్రపంచకప్ నిర్వహించాలనే ఐడియా పాకిస్థాన్ ఎయిర్‌చీఫ్ మార్షల్ పాకిస్థాన్ హాకీ ఫెడరేషన్ అధ్యక్షుడు నూర్‌ఖాన్‌ది. ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేసన్‌ముందు ఆయన ప్రతిపాదిస్తే సానుకూలంగా స్పందించింది. 1971లో తొలి హాకీ వరల్డ్‌కప్‌ను నిర్వహించగా బషీర్‌మోజిద్ అనే డిజైనర్‌తోపాటు పాకిస్థాన్ సైన్యంలోని ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ కార్ప్స్ సభ్యులు వరల్డ్‌కప్‌ట్రోఫీకి రూపకల్పనచేసారు. ట్రోఫీపైన గ్లోబ్, దానిపై బాల్, హాకీ స్టిక్ ఉండేలా డిజైన్‌చేసారు. ఈ ట్రోఫీపై ఉంచిన గ్లోబ్‌లో కాశ్మీర్‌ను పాకిస్థాన్‌లోభాగంగాచూపించారు. హాకీ ఫెడరేషన్ ప్రధాన కార్యాలయం బెల్జియంరాజధాని బ్రస్సెల్స్‌లో ఉండేది. 1971 మార్చి చ27న బెల్జియంలోని పాకిస్థాన్ అంబాసిడర్ మసూద్ ఈ ట్రోఫీని ఆవిష్కరించారు. అయితే 2016లో అధ్యక్షుడుగా వచ్చిన నరీందర్‌బాత్రా ట్రోఫీలో మార్పులుచేయాలనిసూచించారు. లేనిపక్షంలో భారత్‌లోనిర్వహించే హాకీ వరల్డ్‌కప్‌లో ఈ ట్రోఫీని ప్రదర్శించేదిలేదన్నారు. ఇక 2018లో ఒడిశాలోనిర్వహించిన హాకీ ప్రపంచకప్‌లో బెల్జియం విజేతగా వచ్చింది. ప్రపంచకప్‌ట్రోఫీపైఉద్దేశ్యపూర్వకంగానే మ్యాప్‌ను తప్పుగాచూపించి కశ్మీర్‌తమదేనని పాకిస్థాన్ కుట్రలుచేసింది. ఇపుడు ఇదే హాకీ టోర్నీకి భారత్‌లోని ఒడిశాప్రభుత్వం ఎంతోమద్దతిస్తోంది. మెగా టోర్నీకి ఆరాష్ట్రమే వరుసగా రెండోసారి ఆతిథ్యం ఇస్తోంది. ప్రపంచకప్ ప్రారంబానికిముందు దేశంలోని 13 రాష్ట్రాలు, ఒడిశాలోని 30 జిల్లాల్లో హాకీ వరల్డ్‌కప్‌ట్రోఫీ సగర్వంగాప్రయాణించి తిరిగిరూర్కెలాచేరుకుంది.

## ఉమన్ ఐపిఎల్ బిడ్లకు ఎనిమిది ఫ్రాంచైజీలు

### పదినగరాల్లో ఐపిఎల్ మ్యాచ్‌లు



**న్యూఢిల్లీ:** పురుషుల ఐపిఎల్‌ఫ్రాంచైజీలు పదింటిలో ఎనిమిది ఫ్రాంచైజీలు ఈసారి మహిళల ఐపిఎల్‌టోర్నీలో క్రికెటర్లను కొనుగోలుచేసుకునేందుకు ఆసక్తితో ఉన్నాయి. బిసిసిఐకూడా ఫ్రాంచైజీల జాబితాతోపాటు టోర్నీ నిర్వహించే నగరాలను కూడా ఈనెల 25వ తేదీ ప్రకటించనుంది. ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్, రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్‌కింగ్స్, ఢిల్లీకేపిటల్స్, డిఫెండింగ్ ఐపిఎల్ ఛాంపియన్స్ గుజరాత్ టైటాన్స్ ఇప్పటికే ఐపిఎల్ ఫ్రాంచూజీకోసం తమ బిడ్లను దాఖలుచేసాయి. మిగిలిన రెండు ఐపిఎల్ ఫ్రాంచైజీలు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నోసూపర్ జెయింట్స్ తాము బిడ్లు దాఖలుచేసేదీ లేనిదే ఖరారు చేయలేదు. అలాగే వారు టెండరు పత్రాలు కొన్నదీ లేనిదీ కూడా తెలియరాలేదు. ఐదు టీమ్‌లతో మహిళా ఐపిఎల్‌లో ఏఏ ఫ్రాంచైజీలు వస్తాయో అన్నది ఇపుడు ఉత్కంఠగా మారింది. బిసిసిఐ ఈనెల 3వ తేదీనుంచే బిడ్లను విక్రయించింది. ఆసక్తి ఉన్న బిడ్డర్లు 13వరకూ దరఖాస్తుచేసుకోవచ్చు. ఈనెల 23న తుదిగడువుగా బిసిసిఐప్రకటించింది. ముంబై కేంద్రంగా ఉన్న లా సంస్థ ఆర్గస్‌భాగస్వామిగా బిసిసిఐ వాటిని పరిశీలనచేసునంది. మొత్తం పది భారతీయ నగరాలను ఎంపికచేస్తోంది. ఇప్పటివరకూ ఎలాంటి బేస్‌ధరలనుప్రకటించలేదు. పదేళ్లకాలానికిగాను బిడ్లను ఆహ్వానించింది. తొలి విడతగా మొట్టమొదటిసారి జరిగే ఉమన్ ఐపిఎల్ మార్చి ఐదునుంచి ప్రారంభించి మార్చి 23వ తేదీనాటికి ముగుస్తుందని బిసిసిఐ వర్గాల భోగట్టా.

## భారత్ వర్సెస్ కివీస్ తొలివన్డేకు అందుబాటులోకి హెచ్‌సిఎ టిక్కెట్లు




**హైదరాబాద్:** నగరంలోని ఉప్పల్‌స్టేడియం వేదికగా ఈనెల 18వ తేదీ భారత న్యూజిలాండ్‌మధ్య తొలివన్డే జరగనున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో తొలి వన్డేకు సంబంధించిన టికెట్లనుహైదరాబాద్‌క్రికెట్ అసోసియేషన్ పేటిఎంలో అందుబాటులోకి తెచ్చింది. మొత్తం 29వేల టికెట్లను ఆన్‌లైన్‌లో విక్రయించనున్నట్లు హెచ్‌సిఎ ప్రకటనలో వెల్లడించింది. తొలిరోజు 13వ తేదీ కేవలం ఆరువేల టికెట్స్ మాత్రమే అందుబాటులో ఉంచిన హెచ్‌సిఎ ఈనెల 16వరకూ ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్‌చేసుకోవచ్చని చెప్పింది. ఇక ఆన్‌లైన్‌లో టికెట్ బుక్‌చేసుకున్నవారు క్యూఆర్‌కోడ్‌చూపించి ఎల్బీ, గచ్చిబౌలి స్టేడియాల్లో స్వయంగా వెళ్లి టికెట్లు తీసుకోవాలని హెచ్‌సిఎ అధికారులు తెలిపారు. కాగా ప్రత్యక్షంగా టికెట్లు ఈనెల 15నుంచి 18వ తేదీవరకూ అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. గత ఏడాది జింఖానా గ్రౌండ్‌లో టికెట్లకోసం జరిగిన తొక్కిసలాటను దృష్టిలోపెట్టుకున్న హెచ్‌సిఎ ఈసారి మొత్తం టికెట్లను ఆన్‌లైన్‌లోనే విక్రయిస్తోంది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాల్లో కొనసాగిన సూచీలు చివరికి లాభాల్లోకిమళ్లాయి. దీంతో సెన్సెక్స్ 60వేల మార్కుని తిరిగి అందుకుంది. నిఫ్టీ 18వేల కీలక మైలురాయికి చేరువైంది. డిసెంబరు నెలలో అమెరికా సహా భారత్‌లోనూ ద్రవ్యోల్బణం తగ్గడం సూచీల సెంటిమెంటును పెంచింది. ఇన్వెస్టర్లు కీలక షేర్లలో కనిష్టాల వద్ద కొనుగోళ్లకు దిగారు. ఈ పరిణామాలకు అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు దన్నుగా నిలిచాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ చివరికి 303 పాయింట్లు పెరిగి 60,261 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్ఎస్‌ఇ నిఫ్టీ 98 పాయింట్లు పెరిగి 17,956 పాయింట్ల వద్ద నిలిచింది.



టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, ఎన్‌టిపిసి, మారుతి సుజుకి, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఫిన్ సర్వ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కోటక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, సన్‌ఫార్మా, రిలయన్స్ ఇండ స్ట్రీస్, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంకు, ఎల్అండ్‌టి, నెస్లే ఇండియా, టైటాన్ కంపెనీ వంటి షేర్లు నష్టపోయాయి. మెటల్, పవర్, పిఎస్‌యు బ్యాంకు సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం చొప్పున పుంజుకోవడం తో అన్ని రంగాల సూచీలు గ్రీన్‌లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.33 వద్ద నిలిచింది. మూడో త్రైమాసికంలో ఇన్ఫోసిస్ లాభాలు కూడా అంచనాలను మించిన విషయం విదితమే. శుక్రవారం ఈ షేర్లు ఆరంభంలో కాస్త తడబడినప్పటికీ, తర్వాత కోలుకొని రూ.1,519 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరాయి. చివరికి 1.58 శాతం పెరిగి రూ.1,504 వద్ద స్థిరపడింది. రైల్‌వికాస్ నిగమ్ లిమిటెడ్‌కు ఇటీవల దక్షిణ రైల్వే, చెన్నై మెట్రో రైల్ నుంచి రూ.1,173 కోట్లు విలువ చేసే ఆర్డర్ వచ్చిన విషయం విదితమే. దీంతో కంపెనీ షేరు గత మూడు రోజుల్లో 13శాతానికిపైగా పెరిగింది.

## భారత్ రాకుండా లంచాలు ఎరవేస్తున్న చోక్సీ !

**ఛండీగఢ్, జనవరి 13:** పంజాబ్ నేషనల్ బ్యాంకుకు వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టి విడిచి పారిపోయిన మెహుల్ చోక్సీ భారత్‌కు రాకుండా ఉండేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని ఫైనాన్షియల్ క్రైమ్ ఇన్వెస్టిగేటర్, ప్రముఖ ఎడిటర్ కెన్నెత్ రిజోక్ తెలిపారు. చోక్సీ లంచాల భాగోతంపై కెన్నెత్ రిజోక్ తన బ్లాగ్‌లో ఓ ఆర్టికల్‌ను పోస్ట్ చేశారు. ఆ న్యూస్ ఆర్టికల్‌లో కరేబియన్ దేశమైన ఆంటిగ్వాలో ఉంటున్న చోక్సీ భారత్‌కు రాకుండా ఉండేలా ఉన్నతాధికారులకు లంచాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా ఇక్కడ అతనిని అదుపులోకి తీసుకొని భారత్‌కు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్న ఇంటర్‌పోల్ ప్రయత్నాలకు స్థానిక అధికారులు అడ్డుపడుతున్నారని చెప్పారు. అంతే కాకుండా న్యాయ విచారణ ఆలస్యంగా జరిగేలా ఆంటిగ్వా ప్రభుత్వ పెద్దలతో పాటు సీనియర్ పోలీస్ అధికారి అడోనిస్ హెన్రీ వంటి అధికారులకు లంచాలు ఇవ్వడం ద్వారా తన అప్పగింతను ఆలస్యం చేస్తున్నట్లు తేల్చారు. భారత్‌లో బ్యాంకుల్ని కొల్లగొట్టిన చోక్సీ ఆంటిగ్వాలో పెద్దఎత్తున రెస్టారెంట్ వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. చోక్సీకి సొంతమైన జోలీ హార్బర్ రెస్టారెంట్‌లో హెన్రీని పలుమార్లు కలిసినట్లు తన వద్ద ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. హెన్నీని కలవడం మాత్రమే కాదని, లంచం ఇచ్చి న్యాయవిచారణ ఆలస్యంగా జరిగేలా మేజిస్ట్రేట్ కాన్లిఫ్ క్లార్క్‌ని కూడా ప్రభావితం చేస్తున్నారని నివేదికలో హైలెట్ చేశారు. క్లార్క్, హెన్రీలు కుట్రపన్ని ఇంటర్ పోల్ అధికారులకు చిక్కకుండా జాగ్రత్త పడుతున్నారని, అందుకు తగిన సాక్ష్యాధారాలు తన వద్ద ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాబట్టే చోక్సీని ఇండియాకు తీసుకొని రావడం కష్టతరంగా మారిందన్నారు.



## క్షీణించిన హెచ్‌సిఎల్ షేర్లు

**ముంబై, జనవరి 13:** డిసెంబరు త్రైమాసికంలో బలమైన పనితీరు ఉన్నప్పటికీ శుక్రవారం ఇంట్రాడేలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు బిఎస్‌ఇలో 3శాతం క్షీణించాయి. బలహీనమైన మార్చి త్రైమాసికంని సూచిస్తూ మొత్తం ఆదాయ వృద్ధిని తగ్గించడంతో హెచ్‌సిఎల్ టెక్నాలజీలో అమ్మకాల ఒత్తిడి నెలకొంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సేవల సంస్థ 2023 కోసం ఆదాయాలను 50 బిపిఎస్ తగ్గించింది. దీంతో స్టాక్‌లో ఒత్తిడి నెలకొంది. అయితే మూడవ త్రైమాసిక ఫలితాలకు ముందు గత నాలుగు ట్రేడింగ్ రోజులలో, స్టాక్ 4శాతం ర్యాలీ చేసింది. మూడవ అతిపెద్ద ఐటి సేవల సంస్థ హెచ్‌సిఎల్ టెక్ బలహీనమైన ప్రపంచ స్థూల ఆర్థిక వాతావరణంతో పోలిస్తే గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 18.8 శాతం పెరుగుదలతో మూడవ త్రైమాసిక, 2023కి రూ.4,096 కోట్ల నికర లాభంతో బలమైన త్రైమాసికాన్ని నివేదించింది. కంపెనీ నికర కన్సాలిడేటెడ్ ఆదాయం 19.6 శాతం పెరిగి రూ.26,700 కోట్లకు చేరింది. ఇది యేడాది క్రితం రూ.22,331 కోట్లుగా ఉంది. మూడవ త్రైమాసికం 2023లో హెచ్‌సిఎల్ టెక్ 5శాతం త్రైమాసికానికి స్థిరమైన కరెన్సీ ఆదాయ వృద్ధిని అందించింది. వేతనాల పెంపుదల ఉన్నప్పటికీ రెండవ త్రైమాసికం 2023, 2023 మూడవ త్రైమాసికం కంటే హెచ్‌సిఎల్ టెక్ మార్జిన్ మెరుగుదల భరోసానిస్తుంది. ఐటి సేవలకు డిమాండ్ క్రమంగా బలహీనంగా ఉంటుందని భావిస్తున్న వాతావరణంలో బలమైన వృద్ధి, మార్జిన్ పనితీరు, హెచ్‌సిఎల్ టెక్ వ్యాపారంపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచుకుంది. త్రైమాసికంలో హెచ్‌సిఎల్ టెక్ బలమైన పనితీరు కాలానుగుణంగా బలమైన పిఅండ్‌పి వ్యాపారంలో పుంజుకోవడం సహాయపడింది. అయితే ఊహించిన దానికంటే ఎక్కువ ఫర్‌లాఫ్‌ల ప్రభావంతో ఐటి సేవల పనితీరు తగ్గింది. బలహీనమైన నాలుగవత్రైమాసికం కారణంగా కంపెనీ 2023కోసం ఆదాయ మార్గదర్శకాలను 50 బిపిఎస్ తగ్గించడానికి కారణం కావచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.




## ఉద్వాసనతో పాటు జీతాలు తగ్గిస్తున్న టెక్ దిగ్గజాలు

**న్యూఢిల్లీ, జనవరి 13:** ప్రపంచంలోని ప్రముఖ టెక్ కంపెనీలు ఉద్యోగులను తొలగించాయి. తాజాగా ఐటి మేనేజ్‌మెంట్‌లు ఇప్పుడు ఖర్చులను తగ్గించడానికి సిఇఒ జీతాలను తగ్గించడం ప్రారంభించాయి. అధిక ఆదాయాలు, లాభాలు ఉన్నప్పటికీ టెక్ కంపెనీలు ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. డిసెంబరులో గూగుల్ పేరెంట్ అల్ఫాబెట్ మేనేజ్‌మంట్ ఆమోదించిన కొత్త వేతన విధానంలో సుందర్ పిచాయ్ మొత్తం జీతంలో ఎక్కువ భాగాన్ని కలిగి ఉన్న పరితీరు షేర్ యూనిట్‌ల నిష్పత్తి 43శాతం నుంచి 60శాతానికి పెంచింది. ఆన్ టార్గెట్ పనితీరు స్టాక్ యూనిట్ల చెల్లింపు మొత్తంలో పనితీరులో 50శాతం నుంచి 55 శాతానికి పెంచారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం 2023లో తన జీతంలో 40శాతం తగ్గించుకున్నారు ఆపిల్ సిఇఒ అయిన టిమ్ కుక్. ప్రస్తుతం 49మిలియన్ డాలర్ల జీతం మాత్రమే తీసుకుంటున్నట్లు ప్రకటించారు. జీతం కోత కోసం టిమ్ కుక్‌ను యాజమాన్యం కోరనప్పటికీ ఆయన తన జీతాన్ని తగ్గించుకున్నాడు. టిమ్‌కుక్ జీతంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న పనితీరు ఆధారిత ప్లేను 2023లో 50శాతం నుంచి 75శాతానికి పెంచారు. ఈ ట్రెండ్ 2023లోనే కాకుండా రాబోయే సంవత్సరాల్లో కూడా కొనసాగుతుందని అంచనా. 2022లో, టిమ్ కుక్ 99.4



మిలియన్ డాలర్ల జీతం సంపాదించాడు. ఇందులో మూల వేతనంలో 3 మిలియన్ డాలర్లు, స్టాక్ లో 83 మిలియన్ డాలర్లు ఉన్నాయి. 2021 లో టిమ్ కుక్ సుమారు 98.7 మిలియన్ డాలర్ల విలువైన షేర్లను కలిగి ఉన్నారు. ప్రస్తుత నిర్ణయాల ప్రకారం, ఆపిల్ మేనేజ్‌మెంట్ నిర్దేశించిన లక్ష్యాన్ని బట్టి అతనికి వాటా ఇచ్చారు. గతంలో కంపెనీ లక్ష్యం 50శాతానికి చేరుకుంటే 83 మిలియన్ డాలర్ల షేర్లు ఇచ్చారు. 2023 నుంచి టార్గెట్ 75శాతానికి చేరుకుంటేనే షేర్లు ఇస్తారు. గూగుల్ సుందర్ పిచాయ్‌కి కూడా ఇదే లక్ష్యాన్ని నిర్దేశించారు.

## ఓలా మరోసారి ఉద్యోగుల తొలగింపు!

**ముంబై, జనవరి 13:** రైడ్ షేరింగ్ సంస్థ ఓలా కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థకు చెందిన అన్నీ విభాగాలకు చెందిన ఉద్యోగుల్లో సుమారు 200మందిని




ఫైర్ చేసింది. సంస్థ పునర్నిర్మాణం పేరు తో గతేడాది 1100 మంది ఉద్యోగుల్ని ఇంటికి పంపిన ఓలా, తాజాగా మరోసారి ఉద్యోగుల్ని ఇంటికి సాగనంపేందుకు శ్రీకారం చుట్టింది. ఐఎన్‌సి 42 నివేదికల ప్రకారం, ఓలా సంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపా ల్లోని ఓలా క్యాబ్స్, ఓలా ఎలక్ట్రిక్ 200 మంది ఉద్యోగు లకు పింక్ స్లిప్‌లు జారీచేసినట్లు తెలుస్తోంది. అయితే గతసెప్టెంబర్ నుంచి ఉద్యోగుల తొలగింపుపై సంస్థ సిఇఒ భవిష్ అగర్వాల్ చర్చిస్తున్నారని, తాజాగా నిర్ణయం మేరకు ఐటి ఉద్యోగులపై కంపెనీ వేటు వేసిందని వెలుగులోకి వచ్చినట్లు రిపోర్ట్‌లు హైలెట్ చేస్తున్నాయి. ఓలా కూడా ఉద్యోగుల తొలగింపుల్ని ధృవీకరించింది.

## రికార్డు స్థాయిలో రోల్స్ రాయిస్ సేల్స్

**ముంబై, జనవరి 13:** ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ రోల్స్ రాయిస్ అమ్మకాలు రికార్డు సృష్టించినట్లు కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ టోర్‌స్టన్ ప్రకటించారు. 118 యేళ్ల కంపెనీ చరిత్రలో తొలిసారి 6,021 కార్లను 2022లో సేల్ చేసినట్లు తెలిపారు. 2021తో పోలిస్తే 8శాతం వృద్ధిని కనబరచడంపై హర్షం వ్యక్తం చేశారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా పలు కస్టమైజేషన్‌లు చేస్తుండడంతో కమిషన్లు కూడా ఎక్కువ మొత్తంలో సంపాదించినట్లు చెప్పారు. దాదాపు అన్ని మోడళ్లు రాణించడంతో 2022 తమకు మంచి అనుభూతిని మిగిల్చిందన్నారు. ఇదే ఉత్సాహంతో ఈ యేడాది కూడా మంచి వృద్ధిని సాధించే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. 2023కిగాను ఇప్పటికే అడ్వాన్స్‌డ్ బుకింగ్‌లు నమోదు

కాగా, మున్ముందు ఆర్డర్లు మరింత పెరుగుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. మిడిల్ ఈస్ట్, ఆసియా పసిఫిక్ రీజియన్లలో అమ్మకాలు ముందంజలో ఉండగా, అమెరికా, ఐరోపాల నుంచి కూడా మంచి డిమాండ్ ఉందని రోల్స్ రాయిస్ తెలిపింది. చైనా, హాంకాంగ్‌లో కొవిడ్ పరిస్థితుల కారణంగా గతేడాది అమ్మకాలు మందగించినప్పటికీ, ఇతర దేశాల్లో మంచి వృద్ధి కనబరచడంతో ఆ నష్టాన్ని ఎదుర్కొన్నట్లు ఈ బిఎండబ్ల్యూ అనుబంధ సంస్థ వివరించింది. ఈ యేడాది 20 వసంతంలోకి అడుగు పెడుతుండగా, దీర్ఘకాల ప్రణాళికలతో స్థిరమైన వృద్ధి సాధించేందుకు సిద్ధపడుతున్నట్లు టోర్‌స్టెన్ తెలిపారు.




స్పెక్ట్రే పేరుతో ఎలక్ట్రిక్ కార్ల తయారీలోకి అడుగుపెడుతున్నట్లు కంపెనీ ఇప్పటికే ప్రకటించింది. ఈ విభాగంలో అనుకున్న దానికంటే ఎక్కువ ఆర్డర్లు సాధించినట్లు ఆయన చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.